సమావేశము - 1
వాల్యూము - 1
నెం. 4

వెల : రూ. 28-00
12 జూన్, 2014
గురువారము,
(శక సం. 1936,
జ్యేష్ఠం - 22)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1. సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు	...	01
2. ప్రకటన : ఉప సభాపతి ఎన్నిక గురించి	...	01
3. ఉప సభాపతిగా ఎన్నికైన శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారికి అభినందనలు తెలిపే కార్యక్రమం	...	02
4. ప్రకటనలు : 1. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం 2. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు అర్పించే తీర్మానానికి సవరణల స్వీకరణ గురించి	...	20
5. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానం గురించి	...	20

J. 96

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారాం
ఉప కార్యదర్శులు	:	శ్రీ వి. నరసింహాచార్యులు
		శ్రీమతి టి. సుశీల
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.బి. జయచందర్
		శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి ఎ. చంద్రభాగ
		శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసనసభ చర్చలు

అధికార నివేదిక (1వ శాసన సభ)

(మొదటి సమావేశము - నాల్గవ రోజు)

గురువారము, జూన్ 12, 2014

(సభ ఉ. గం. 10.00 ని.లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: The paper included in the agenda is deemed to have been placed.

సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 11th June, 2014."

ప్రకటన

ఉప సభాపతి ఎన్నిక గురించి

I am to announce to the House that up to 5.00 P.M., on 11th June,2014, i.e., the time and date fixed for receiving the nominations for Election to the Office of the Deputy Speaker, the following nominations have been received:

Sl.No.	Member nominated	Proposer
1.	Smt. M. Padma Devender Reddy	Sri K. Chandrashekar Rao
2.	Smt. M. Padma Devender Reddy	Sri E. Dayakar Rao
3.	Smt. M. Padma Devender Reddy	Sri P. Kista Reddy
4.	Smt. M. Padma Devender Reddy	Sri Ahmed Bin Abdullah Balala
5.	Smt. M. Padma Devender Reddy	Sri Donthi Madhava Reddy
6.	Smt. M. Padma Devender Reddy	Sri Syed Ahmed Pasha Quadri
7.	Smt. M. Padma Devender Reddy	Sri A.Indrakaran Reddy
8.	Smt. M. Padma Devender Reddy	Sri Sunnam Rajaiah
9.	Smt. M. Padma Devender Reddy	Sri R. Ravindra Kumar
10.	Smt. M. Padma Devender Reddy	Sri Solipeta Ramalinga Reddy
11.	Smt. M. Padma Devender Reddy	Sri Thati Venkateswarlu

I am further to announce to the House that Smt. M. Padma Devender Reddy has been elected unanimously to the Office of the Deputy Speaker, since Smt. M. Padma Devender Reddy is the only candidate duly nominated. I heartily congratulate Smt. M. Padma Devender Reddy and request her to occupy the Chair. I also request the Leader of the House and the other Floor Leaders to conduct her to the Chair.

(ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి గారిని కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి, ఇతర పార్టీల నాయకులు సగౌరవముగా తోడ్కొని వెళ్లి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు)

ఉప సభాపతిగా ఎన్నికైన శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారికి అభినందనలు తెలిపే కార్యక్రమం

SRI K. CHANDRASEKHAR RAO (Chief Minister): Hon'ble Deputy Speaker garu ఈరోజు తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభకు ఉప సభాపతిగా తమరు ఎన్నికైన ఈ సందర్భంలో నా పక్షాన మీకు హృదయ పూర్వకమైన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. 1969వ సంవత్సరంలో కరీంనగర్ జిల్లా, ముస్తాబాద్ మండలం, నామాపూర్ గ్రామంలో జన్మించినటువంటి మీరు విద్యాభ్యాసం, న్యాయవాదుల పట్టా పొందిన తర్వాత మన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో, అట్లాగే రంగారెడ్డి జిల్లా కోర్టులో దాదాపు మూడున్నర సంవత్సరాల పాటు న్యాయవాదిగా తమరు పనిచేయడం జరిగింది. ఆ సందర్భంలోనే ఒక యువ న్యాయవాదిగా గుర్తింపు పొంది ఉన్నారు. ఆ తదనంతరం 2001వ సంవత్సరంలో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం తొలిదశలోనే తమరు నాతోపాటు ఉద్యమంలోకి వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తర్వాత 45 రోజుల్లో జరిగిన పంచాయితీరాజ్ ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచిన అతి కొద్దిమందిలో దాదాపు 12,000 పైచిలుకు ఓట్ల మెజార్టీతో తమరు గెలుపొందారు. ఆ విషయం నాకు ఇప్పటికీ కూడా గుర్తుంది. ఆ పరిధిలో తమరిలాంటి మెజార్టీ సాధించినవారు రాష్ట్రంలో ఇద్దరో, ముగ్గురో ఉన్నారు. అలాగే Z.P.TC ఎన్నికలలో కూడా రికార్డ్ మెజార్టీతో తమరు గెలుపొందారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఫ్లోర్ లీడర్‌గా, మెదక్ జిల్లా పరిషత్‌లో తమరు నిర్వహించిన పాత్ర కూడా చాలా ఉత్తమమైనది. ఆ

తర్వాత కూడా ఎగుడుదిగుడులు ఎన్నో ఉన్నా 14 సంవత్సరాల పాటు కంటిన్యువస్‌గా పనిచేస్తూ వచ్చారు. అదేవిధంగా 2004వ సంవత్సరంలో రామాయం పేట నియోజక వర్గ శాసనసభ్యురాలిగా తమరు ఎన్నికయ్యారు. తరువాత అనేక పార్టీ పదవులు, అనేక శాసనసభ కమిటీలలో పదవులు పొంది మొక్కవోని ధైర్యంతో దీక్షతో పని చేశారు. ఆ చరిత్ర అందరికీ తెలిసిందే. చివరికి తెలంగాణ రాష్ట్ర సాధన జరిగేవరకు కూడా ఉద్యమంలో తమరు పోరాడారు అది అందరికి తెలిసిన విషయమే. తమరికి పుట్టినిల్లు కరీంనగర్ జిల్లా అయినా, మెట్టినిల్లు మెదక్ జిల్లా కాబట్టి, మీ జిల్లాకు చెందినవానిగా ఈరోజు తమరు ఉప సభాపతిగా ఎన్నికైనందుకు నేను చాలా సంతోషిస్తున్నాను, గర్వపడుతున్నాను కూడా.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

చిన్న వయసులోనే మీరు మంచి ఉన్నతస్థాయికి చేరుకోగలిగారు అంటే అది మీ నిబద్ధత, కార్యదీక్ష, ఒక పట్టుదల, ఒక అంశాన్ని మీరు చేపడితే ఎంత ఏకాగ్రతతో పని చేస్తారో వ్యక్తిగతంగా నాకు తెలుసు. వ్యక్తిగత జీవితంలో చాలామందితో సంభాషించేటప్పుడు ఈమె నా బిడ్డ అని చెబుతూ ఉంటాను. మరి ఈరోజు బిడ్డగా చెప్పుకునే నా బిడ్డ ఇంత ఉన్నత స్థానంలో ఉన్నందుకు కూడా చాలా గర్వ పడుతున్నాను, చాలా సంతోషిస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

తమరు తమ యొక్క రాజకీయ ప్రస్థానంలో నిన్న సభాపతిని ఎన్నుకున్నాం, ఈరోజు ఉప సభాపతిని కూడా ఎన్నుకున్నాం. ఈ సందర్భంగా సభానాయకునిగా ఈరోజు ఒక మాటను చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. శాసనసభలో ఉన్నటువంటి ఇతర రాజకీయపక్ష నాయకులు, ఒక మంచి సంప్రదాయంతో ఉప సభాపతి పదవిని ఇతర పార్టీలకి ఇవ్వండి అని కోరారు. అందులో అన్ని పార్టీల వారు ఉన్నారు. సభ్యులు డాక్టర్ జె. గీతారెడ్డిగారు, లక్ష్మణ్‌గారు, ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు, ఇంకా చాలామంది మిత్రులు అడిగారు. దయచేసి మనసులో ఏం ఉంచుకోకండి. మేం అభ్యర్థిని ఆల్‌రెడీ ఖరారు చేశాం, సంతకాలు పెట్టించాం, లేటయ్యిపోయింది. మీరు రెండు, మూడు రోజులు ముందు చెప్పినా బాగుండేదేమో అని చెప్పడం జరిగింది. దాంతో వాళ్లు కూడా నా అభ్యంతరాన్ని మన్నించారు. మన్నించి తమరి ఏకగ్రీవ ఎన్నికకు వాళ్లు కూడా దోహదం

చేశారు. ఈ సందర్భంలో వాళ్లు ప్రతిపక్షనేత అయితే బాగుంటుంది అనే మాటను తీసు కొచ్చినా, తమరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కాబట్టి మీ పక్షాన, మా పక్షాన వాళ్లందరికి కూడా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కొత్త తెలంగాణ శాసనసభ నిర్వహణ గురించి నిన్న సాయంత్రం చాలామంది మిత్రులు ఢిల్లీ నుంచి మరియు ఇతర రాష్ట్రాల నుంచి నాకు ఫోన్ చేసి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినా కూడా గత 25, 30 సంవత్సరాలనుంచి ఉన్న రాష్ట్రంలాగ అద్భుతంగా సభను ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. క్యాబినెట్ నియామకం చాలా బాగుందని, వారి శాఖల కేటాయింపు కూడా చాలా బాగుందని, శాసనసభ కొలు వుదీరటం, సభాపతిని ఎన్నుకోవడం చాలా గొప్పగా ఉంది మాకు, కొత్త రాష్ట్రం అయినా ఇంత స్వతంత్రంగా, ఇంత హుందాగా, క్రమం తప్పకుండా, తు.చ. తప్పకుండా అందరూ రాజ్యాంగం పరంగా మర్యాదలు పాటిస్తూ, పద్దతులు, నియమాలు పాటిస్తూ, ఏమాత్రం తడబాటు పడకుండా స్పష్టంగా ముందుకు పోతున్నారని, ఇదే విధంగా మీ రాష్ట్రం ముందు కుపోవాలని కోరుకుంటున్నామని చాలామంది నాకు చెప్పారు. అదే విధంగా ఈ సమ యంలో తమరు ఉప సభాపతిగా ఎన్నిక కావడం, ఈ సందర్భంలో తెలంగాణా శాసన సభ దేశంలోనే ఒక గొప్ప శాసనసభగా వెలుగొందాలని, అందుకు అవసరమైన కర్తవ్య నిర్వ హణ, సంపూర్ణమైన మనో ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని, తమకు, తమ కుటుంబ సభ్యులకు భగవంతుడు సంపూర్ణమైన ఆయుష్షునివ్వాలని, ఈ శాసనసభను ఉన్నత ఆదర్శాలు, విలువలుకు కొత్త విలువలను నెలుకొల్పుతూ, ముందుకు తీసుకువెళ్తూ ఉండడంలో తమరు సంపూర్ణ విజయం సాధించాలని, అందుకు మా సహకారం సంపూ ర్ణంగా ఉంటుందని నేను హృదయపూర్వకంగా కోరుకుంటూ ఆ విధమైన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకొంటున్నాను అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

డా. (శ్రీమతి) జె.గీత (జహీరాబాద్): భారతదేశంలో 29వ రాష్ట్రంగా నూత నంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోఒక మంచి సంప్రదాయం సృష్టిస్తూ, సభాపతి పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు ఉప సభాపతి పదవికి కూడా వారు చెప్పా ల్సింది చెప్పక, ముఖ్యమంత్రిగారు స్పందించిన తీరు, అన్ని ప్రతిపక్షాలు కూడా మిమ్మల్ని

ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, నేను నా తరపు నుంచి, మా పార్టీ సభ్యుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షల్ని తెలియ జేస్తున్నాను. సంతోషం ఏమిటంటే మీరు ఒక మహిళ. ఒక మహిళగా మెదక్ జిల్లాకి చెందిన నేను కూడా, కాంగ్రెస్ పార్టీలో ఉన్నా, మీ అందర్నీ కూడా ప్రోత్సహిస్తూ, అభినందించాల్సిన అవసరం ఉంది. మహిళా సమస్యలపైనా, మహిళా సభ్యులు ప్రస్తావించేందుకు అధిక సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నాను. ఉన్నది కొద్దిమంది సభ్యులే అయినా, మీరు ఎక్కువ అవకాశం ఇస్తే సభ్యులందరూ కూడా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇంకో విషయం ఏమంటే మీరు మా జిల్లాకు చెందినవారు. మెదక్ జిల్లా నుంచి వచ్చిన వారని చాలా సంతోషిస్తున్నాం. అందుకే మీపై మాకు అనురాగం, ఆప్యాయత కూడా ఉంది. మెదక్ జిల్లా మెట్టినిల్లే అయినా, పుట్టినిల్లు కరీంనగర్ జిల్లా అని ఈ రోజు వరకు తెలియదు. ఈరోజు మీ గురించి పేపర్‌లో చదువుతూ ఎం.ఎ. లిటరేచర్ చేశారని, ఒక ప్రాక్టీసింగ్ అడ్వొకేటుగా రంగారెడ్డి జిల్లాలో ఉన్నారని విని సంతోషించాను. ఎందుకంటే మహిళలు చాలా ప్రోయాక్టివ్‌గా ఉన్నప్పుడే ఈ సమాజంలో సమస్యలకు న్యాయం జరుగుతుంది. ఈ రోజు ఏ పార్టీ కూడా మహిళల్ని వారి స్థానాలకి చేర్చలేక పోతున్నాయి. ఈసారైనా ఈ పార్టీ మహిళల్ని వారి స్థానాలకి చేర్చగలుగుతుందని నేను భావిస్తున్నాను. మెదక్ జిల్లాలో ఒక చురుకైన పాత్రను పోషించారు. మెదక్ జిల్లాలో MPTC గా, 2004 సంవత్సరంలో MLA గా మీరు గెలుపొందడం నిర్మాణాత్మకంగా ఈ రోజుకి కూడా మాకు గుర్తుంది. అందరితో కలుపుకొని ఉండడం మీయొక్క తత్వం. ఈరోజు మీరు ఉపసభాపతిగా ఎంత సీరియస్‌గా సభను నడిపిస్తారో కానీ, మీ ఫ్రెండ్లీ పర్సనాలిటీ మాకు చాలా బాగా నచ్చింది. పార్టీలకు అతీతంగా మనమందరం ముఖ్యంగా మహిళా సభ్యులందరం కలిసుందాం. అదేవిధంగా నాకు చాలా బాగా గుర్తుంది. 2004, 2009వ సంవత్సరాలలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల సభ్యుల మధ్య ఫ్రెండ్లీ అట్మాస్ఫియర్ ఉండాలని, మన మధ్య ఒక సఖ్యత ఉండాలని, కాంగ్రెస్ పార్టీ కల్చరల్ ఈవెంట్స్, స్పోర్ట్స్ ఈవెంట్స్‌ని చేపట్టింది. అందులో స్పోర్ట్స్ యాక్టివిటీస్‌లో 2004లో మాగ్జిమమ్ గిఫ్టులు గెలిచింది మీరే అనుకుంటాను. అలాగే కల్చరల్ యాక్టివిటీస్‌లో తెలుగు తల్లిగా

నేను కూడా పాల్గొన్నాను. తెలుగు తల్లి వేషంలో ఉన్నప్పుడు నా చుట్టూ చాలామంది దుర్గామణులు నాట్యం చేసిన తర్వాత మీరు రాణీ రుద్రమదేవి పాత్ర వేశారు. అది నాకు చాలా నచ్చింది. ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసో లేదోగానీ, తాను రుద్రమదేవి పాత్రలో చాలా చక్కగా అభినయం చేయడం ఈరోజుకి కూడా నాకు బాగా గుర్తుంది. అది మీ యొక్క వ్యక్తిత్వానికి కూడా దర్పణం పట్టిందని నేను భావిస్తున్నాను. ఇప్పుడు మీరు అధిష్టించిన ఛైర్ చాలాచాలా ప్రాముఖ్యత కలిగినది. ఇప్పుడు సభాపతితో పాటు మీకు కూడా అంతే బాధ్యత ఉంటుంది. సభను ఎలా నడిపించాలి, అందరికీ ఎలా అవకాశాలు ఇవ్వాలి, సమస్యలపై ఎంత సమయం ఇవ్వాలి అని చెప్పి, I am sure, definite గా దీనిగురించి ఆలోచించి సభను చక్కగా నిర్వహిస్తారనే గట్టి నమ్మకం నాకు ఉంది. ఈ తొలి శాసనసభకు తొలి ఉపసభాపతిగా మీరు రావడం చరిత్రపుటల్లో ఎప్పుడూ నిలిచిపోతుందని మీకందరుకూ తెలియ జేస్తున్నాను. తొలి శాసనసభ అంటేనే అది ఒక చరిత్రాత్మకమైన ఘట్టం. 60 సంవత్సరాలుగా తెలంగాణ సాయుధపోరాటం అనేది ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎక్కడా జరగలేదు. ఈ పోరాటంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. మనందరం కూడా మీ తీరులో మీరు, మా తీరులో మేము, కాంగ్రెస్ వాళ్లం, అన్ని పార్టీల వాళ్లం కలిసి ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం. ఇది తొలి సమావేశం, తొలి శాసనసభలో మన తెలంగాణ గురించి ఏ పార్టీకి చెందిన సభ్యులు ఎంత చెప్పినా, మాట్లాడటానికి మీరు అవకాశం ఇవ్వాలి. ప్రతి ప్రజా ప్రతినిధి వాళ్ల నియోజక వర్గంలో ఉన్న సమస్యలు చెప్పుకునేందుకు ఇక్కడ అవకాశమివ్వాలి, ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి ఆ ప్రాంత ప్రజలు వాళ్ల ఎం.ఎల్.ఎ. ఎప్పుడు మాట్లాడతారు, ఏవిధంగా మాట్లాడతారా అని ఎదురు చూస్తూ ఉంటారు. ఎం.ఎల్.ఎ. గా మాట్లాడటానికి అవకాశం రాలేదని ఆ ప్రాంత ప్రజలకు తెలియదు, కాబట్టి వెనక బెంచ్‌లో ఉన్న వాళ్లకి కూడా అవకాశమిచ్చే విధంగా ఒక కొత్త ఒరవడి సృష్టిస్తూ, ప్రతి ఒక్కరికి అవకాశం మీరు ఇవ్వాలని, చిన్న సమస్య, పెద్ద సమస్య అని కాకుండా అన్ని సమస్యలను ప్రస్తావించే విధంగా మాకు అవకాశం ఇవ్వాలని మిమ్మల్ని కోరుకుంటున్నాను. గౌరవ సభ్యులందరూ ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇక్కడకు రావడం జరిగింది. ఇక్కడున్న టి.ఆర్.ఎస్, టి.డి.పి., బి.జె.పి.,

బి.ఎస్.పి, వై.సి.పి. సభ్యులందర్నీ నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా నన్ను గెలిపించిన మా జహీరాబాద్ నియోజకవర్గ ప్రజానీకానికి నాయొక్క కృతజ్ఞతలు సభాపరంగా తెలియజేస్తున్నాను. మీ గురించి నేను చదువుతూ ఉంటే ఒక విషయం నా మనసుకు తట్టింది. మహిళలు ఏ ఒక్క ప్రొఫెషనల్‌లో రాణించాలన్నా వారి ఫ్యామిలీ మాత్రం కష్టపడుతుంది. ఫ్యామ్లీ లైఫ్ అనేది దూరమైపోతూ ఉంటుంది. ఆ నిజాన్ని ధైర్యంగా మీలో చూశాను. ఎంత ఎదిగానో, ఎంత కష్టపడ్డానో ప్రజలకి అంకితమయ్యానో అంత ఫ్యామ్లీకి నేను దూరమయ్యాను అనేది ప్రతీ ఒక మహిళకు అనిపిస్తుంది. ఇది ఒక ప్రత్యేకమైన అంశం. కాబట్టి ఇవన్నీ శాక్రిఫైస్ చేస్తేనే మనం ఈ సభకు వచ్చాం. కె.సి.ఆర్.గారి ఆశీస్సులు, సపోర్టు ఉన్న అదృష్ట వంతురాలు మీరు. ప్రతి ఒక్క లీడర్ నుంచి మీకు సపోర్ట్ ఉండాలని కోరుకుంటూ, మీకు, మీ కుటుంబానికి దేవుడు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మీయొక్క పదవిలో మీరు రాణించాలని కోరుకుంటున్నాను. మీరు మొదటిసారి మహిళా ఉపసభాపతి కావడం కాదు. **2004-09**వ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా ఒక దళిత మహిళ డా. (శ్రీమతి) కుతూహలమ్మగారికి డిప్యూటీ స్పీకర్‌గా పదవి ఇవ్వడం జరిగింది. ఆమె కూడా సభను బాగా నిర్వహించారు. ఆ తర్వాత **2009**వ సంవత్సరంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కూడా ఉప సభాపతి పదవి ఇవ్వడం జరిగింది. మీకు ఉన్నటువంటి అధికారాలతో మహిళగా మంచి పేరు తెచ్చిపెడతారని, మీ పోస్ట్‌కే మంచి వన్నె తెస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను, జైహింద్.

10.20 ఉ. | శ్రీ కె. పి. వివేకానంద (కుత్బుల్లాపూర్) : అందరికీ నమస్కారం. భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రానికి మొట్టమొదటి డిప్యూటి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందున ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మీ గురించి నాకు బాగా తెలుసు. మీ నియోజకవర్గ ప్రజలు చాలా మంది మా నియోజకవర్గంలో ఉంటారు. మీ యొక్క అగ్రెసివ్‌నెస్‌తో చేపట్టిన పనిని పూర్తి అయ్యేంతవరకూ వదలరు. మీకు డిప్యూటి స్పీకర్ పదవి లభించడం వల్ల మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతారనడానికి ఉదాహరణ. ఎన్నికలు అయిన తరువాత చాలా సందర్భాలలో

అనుకున్నాను. మీరు వీరోచితమైన పోరాటం చేశారు. ఎన్నో ఉద్యమాలు చేశారు. 15 మంది తెలుగుదేశం పార్టీ సభ్యులున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి దాడి చేసే సభ్యులున్న ఈ సభలో ఏ విధంగా అధికార పక్షాన్ని ఎదుర్కోగలము అనుకున్నాము. వారిలో మీరొకరు. మీరు ఆ స్థానానికి వెళ్లడంతో మాకు కొంచెం భయం తగ్గింది. మీరు ఆ పదవికి వన్నె తేవాలని కోరుకుంటున్నాను. చాలా మంది యువకులు, కొత్తవారు ఉన్నారు. మీరు అందరికీ అవకాశం కల్పించాలి. మీరు అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ చేసి ఈ సభకు రావడం అన్నది మామూలు విషయం కాదు. తెలంగాణా ప్రజలు గత అరవై సంవత్సరాల నుండి ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి. తెలంగాణ శాసన సభ భారతదేశంలోనే ఆదర్శవంతంగా ఉండాలి. ఈ మొదటి శాసన సభ రాబోయే అన్ని శాసన సభలకు ఆదర్శంగా ఉండాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, మొదటిసారి శాసనసభకు ఎన్నికై ఇక్కడ నాకు మాట్లాడే అదృష్టం కలిగినందుకు ఆ భగవంతునికి ధన్యవాదాలు. డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికైనందుకు మీకు అభినందనలు. అన్ని రాజకీయ పార్టీలు మీకు మద్దతు పలికి మీరు సరైన వ్యక్తి అని నిర్ణయించి మిమ్మల్ని ఆ స్థానానికి పంపించినందుకు అభినందిస్తున్నాను. మీరు తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఉద్యమాలలో పాల్గొనడం అభినందనీయం. మీ కుటుంబం, మీ శ్రీవారితో మాకు పరిచయం ఉంది. మీ నియోజకవర్గం నుండి మా పార్టీ అభ్యర్థి కూడా గతంలో ప్రాతినిధ్యం వహించారు. అది మా అదృష్టంగా భావిస్తున్నాను. మంచి ఆలోచనలు, భావాలు మీకున్నాయి. భగవంతుడు మీకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. మీరు ఆ సీట్‌లో కూర్చున్నందుకు మా పార్టీ తరపున మేము ఎంతో గర్విస్తున్నాము. నిన్న గవర్నర్ ప్రసంగంలో మహిళలకు పెద్ద పీట వేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు రాబోయే రోజులలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఎక్కువ మంది మహిళలకు ప్రభుత్వంలో అవకాశం కల్పించి మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా పైకి వచ్చే విధంగా చేయూతనివ్వాలని కోరుకుంటూ, ఆ దిశగా అన్ని రకాలుగా అవకాశాలు కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది. నూతన తెలంగాణా రాష్ట్రంలో నూతన శాసనసభలో డిప్యూటి స్పీకర్‌గా తొలి మహిళగా మీకు అవకాం రావడం శాసనసభకే గర్వకారణం. మీకు అపారమైన అనుభవం ఉంది. 200409 లో నేను ఎంఎల్ఏగా ఉన్నప్పుడు మీరు కూడా ఉన్నారు. మీరు కూడా అందరినీ నవ్విస్తూ కలుపుగోలుగా ఉండేవారు. హౌస్‌కి సంబంధించి కూడా మీకు మంచి ఎక్స్‌పీరియన్స్ ఉంది. ఇప్పుడే చాలా మంది సభ్యులు మాట్లాడారు. తెలంగాణాను అభివృద్ధి చేయాలనే తపనతో ఉన్నారు. వారందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. సుదీర్ఘమైన చర్చ జరిగితే క్లారిటీ వస్తుంది. బంగారు తెలంగాణా చేయాలని అనుకుంటున్నాము. అందుకు చర్చ అవసరం. అందరికీ అవకాశం ఇవ్వాలి. మీరు సాంప్రదాయాలను, గౌరవాలను పాటించే వ్యక్తి. పెద్దలు చాలా మంది ఆ ఛైర్‌లో కూర్చొని ఉద్యమాన్ని చాటి చెప్పిన చరిత్ర ఉంది. ఈ శాసనసభలో అన్ని పార్టీల వారు డిప్యూటి స్పీకర్‌గా మిమ్మల్ని ఎన్నుకోవడం వలన తెలంగాణాలో మహిళలకు గౌరవం దక్కిందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వైఎస్ఆర్‌సిపి పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, తెలంగాణా తొలి శాసన సభలో డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకు సిపిఐ(ఎం) పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 2004-2009 లో మీరు ఈ శాసనసభలో అడుగుపెట్టారు. అప్పుడు నేను కూడా ఎంఎల్ఏగా ఉన్నాను.

—

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): میڈیم ڈپٹی اسپیکر صاحبہ! آج ہاؤز میں آپ کے انتخاب پر جو اتفاق رائے سے ہوا ہے، میں مجلس اتحاد المسلمین کی طرف سے آپ کو مبارکباد پیش کرتا ہوں۔ اس سے پہلے کئی اسپیکرس، ڈپٹی اسپیکرس، چیف منسٹرس، منسٹرس اور سکریٹریز اس ہاؤز میں آچکے ہیں۔ ساٹھ سال کی تاریخ میں پہلے سے اس ہاؤز کو جو اعزاز اور خصوصیت حاصل ہے، وہ اس بات سے ہے کہ آج نئی ریاست کی نئی اسمبلی ہے، اس لئے مبارکباد کے مستحق چیف منسٹر صاحب بھی ہیں، اسپیکر صاحب بھی ہیں، میڈیم ڈپٹی اسپیکر صاحبہ بھی ہیں، اور تمام منسٹرس اور تمام ایم ایل ایز بھی ہیں، اور ہر ایک کی خواہش ہے کہ ایوان کو پہلے سے زیادہ اچھے طریقہ سے چلایا جائے۔ میں بھی چاہتا ہوں کہ نئی ریاست کی نئی اسمبلی، نئی ریاست کے مسائل اور ان کی یکسوئی اور نئی ریاست کی ترقی کے لئے آپ بہتر سے بہتر انداز میں ہاؤز کو چلائیں۔ روایتی انداز میں ہاؤز کو اچھے طریقہ سے چلایا ہی جاتا ہے، لیکن ہم چاہتے ہیں کہ تلنگانہ کی چار کروڑ عوام کو یہ احساس ہو کہ نئی ریاست میں یہ نئی اسمبلی ترقی پسند ہے، اور ہاؤز کو اس انداز سے چلایا جائے کہ ہاؤز کا وقار بلند ہو تو بہتر ہوگا۔ میں مجلس اتحاد المسلمین کی طرف سے تیقن دیتا ہوں کہ ہم ہر طرح سے آپ کا تعاون کریں گے۔ شکریہ۔

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది. నూతన తెలంగాణా రాష్ట్రంలో నూతన శాసనసభలో డిప్యూటి స్పీకర్‌గా తొలి మహిళగా మీకు అవకాం రావడం శాసనసభకే గర్వకారణం. మీకు అపారమైన అనుభవం ఉంది. 200409 లో నేను ఎంఎల్ఏగా ఉన్నప్పుడు మీరు కూడా ఉన్నారు. మీరు కూడా అందరినీ నవ్విస్తూ కలుపుగోలుగా ఉండేవారు. హౌస్‌కి సంబంధించి కూడా మీకు మంచి ఎక్స్‌పీరియన్స్ ఉంది. ఇప్పుడే చాలా మంది సభ్యులు మాట్లాడారు. తెలంగాణాను అభివృద్ధి చేయాలనే తపనతో ఉన్నారు. వారందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. సుదీర్ఘమైన చర్చ జరిగితే క్లారిటీ వస్తుంది. బంగారు తెలంగాణా చేయాలని అనుకుంటున్నాము. అందుకు చర్చ అవసరం. అందరికీ అవకాశం ఇవ్వాలి. మీరు సాంప్రదాయాలను, గౌరవాలను పాటించే వ్యక్తి. పెద్దలు చాలా మంది ఆ ఛైర్‌లో కూర్చొని ఉద్యమాన్ని చాటి చెప్పిన చరిత్ర ఉంది. ఈ శాసనసభలో అన్ని పార్టీల వారు డిప్యూటి స్పీకర్‌గా మిమ్మల్ని ఎన్నుకోవడం వలన తెలంగాణాలో మహిళలకు గౌరవం దక్కిందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వైఎస్ఆర్‌సిపి పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, తెలంగాణా తొలి శాసన సభలో డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకు సిపిఐ(ఎం) పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 20042009 లో మీరు ఈ శాసనసభలో అడుగుపెట్టారు. అప్పుడు నేను కూడా ఎంఎల్ఏగా ఉన్నాను. మీరు న్యాయవాద వృత్తి నుండి వచ్చి జడ్‌పిటిసి పదవిని చేపట్టి తరువాత అసెంబ్లీకి వచ్చారు. మీరు డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికవడం మంచి పరిణామం. తెలంగాణా శాసనసభలో ఉన్నటువంటి 119 మంది శాసనసభ్యులు తెలంగాణా ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా చర్చలో పాల్గొనదలచినప్పుడు ఆ స్థానంలో ఉండి మీరు అందరికీ అవకాశం ఇవ్వాలి. రానున్న కాలంలో డిప్యూటి స్పీకర్‌గా ఈ శాసనసభకు మీరు వన్నె తెస్తారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర తొలి డిప్యూటి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు అభినందనలు తెలియజేస్తున్నాను.

ఉద్యమాలతో పెనవేసుకున్న చరిత్ర మన చరిత్ర. 1969లో కరీంనగర్ జిల్లా నామాపూర్ గ్రామం, ముస్తాపూర్ మండలంలో జన్మించి విద్యాభ్యాసం ఆ జిల్లాలోనే పూర్తి చేశారు. తెలంగాణా ఉద్యమంలో మొదటి నుండి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణా కోసం పోరాటం చేశారు. జడ్‌పిటిసిగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2004 ఎన్నికలలో రామాయంపేట నియోజకవర్గం నుండి ఎంఎల్ఏగా గెలిచారు. సమైక్య రాష్ట్రంలో కేసీఆర్‌తో పాటు ఎన్నో పాదయాత్రలు చేశారు. కేసీఆర్‌తోబాటు సిద్ధిపేట నుండి వరంగల్ వరకూ సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ విప్‌గా పనిచేశారు. కెసిఆర్‌కి బిడ్డగా, మాకు ఆడబిడ్డగా ఉన్నారు. ఉద్యమాలలో పాల్గొన్న అనుభవం, గొప్ప చదువు కలిగివున్న మీరు సమయస్ఫూర్తితో ఈ సభను నడిపిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, తొలి తెలంగాణా రాష్ట్రంలో తొలి డిప్యూటి స్పీకర్‌గా ఒక మహిళను ఎన్నుకోవడం చరిత్రలో సువర్ణావకాశం అని అనుకుంటున్నాను. మీరు 200409 లో ఎంఎల్ఏగా ఉన్నారు. నేను కూడా అప్పుడు సభ్యునిగా ఉన్నాను. మీరు న్యాయవాది. అంటే మా కులం. నేను కూడా న్యాయవాదినే. ఆ వృత్తి నుండి రాజకీయాలలోకి వచ్చారు. ఇప్పుడు డిప్యూటి స్పీకర్ అయ్యారు.

10.40 ఉ. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే సమస్యల మీద అవగాహన కలిగి జడ్.పి.టి.సి. సభ్యురాలుగా, ఆ తరువాత శాసనసభ్యురాలిగా గెలుపొందడం, ఆ తరువాత శాసనసభ ఉప సభాపతిగా మీరు రావడానికి కారణం మీకు సమస్యల మీద బాగా అవగాహన ఉన్నది. అందులోనూ మహిళగా ఉపసభాపతి స్థానంలో రానున్న రోజులలో తప్పనిసరిగా మీరు రాణిస్తారని ఆశిస్తున్నాను. 2004 నుంచి 2009 వరకు మీరు శాసనసభ్యురాలిగా ఉన్నప్పుడు మీ నియోజకవర్గ సమస్యల గురించి ఈ సభలో మాట్లాడటానికి మీరు అనేక మార్లు సభలో లేచి మైకు కోసం మీరు సభాపతి గారి దృష్టిని ఆకర్షించడానికి ఏ విధంగా ఇబ్బందులు పడ్డారో, అటువంటి ఇబ్బందులను మీరు మరచిపోయి ప్రస్తుతం మమ్మల్ని ఆ విధమైన ఇబ్బంది పెట్టకూడదని కోరుతున్నాను. సభలో సంఖ్యాబలం ఎక్కువ, తక్కువ అని కాకుండా వామపక్ష పార్టీలుగా ప్రజల సమస్యల మీద అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ సభ్యులమైన మమ్మల్ని

ప్రధానంగా గుర్తు పెట్టుకొని వివిధ సమస్యల మీద చర్చించే సందర్భంలో మాకు ప్రధానంగా అవకాశం కల్పిస్తూ, మా హక్కులను మీరు కాపాడతారని నేను ఆశిస్తున్నాను. తప్పనిసరిగా రాబోయే అయిదు సంవత్సరాలలో మీరు ఉప సభాపతిగా మంచి పేరు ప్రఖ్యాతులు గడించి ఇంకా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ, సి.పి.ఐ పార్టీ తరఫున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. సునీత (ఆలేరు): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మొదటి శాసనవసభకు మొదటి ఉపసభాపతిగా మీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు ఈరోజు ఈ సభలోని అన్ని పార్టీల సభ్యులు సహకరించినందుకు ముందుగా వారందరికీ ధన్యవాదాలు. 2001 నుంచి మనకున్న స్నేహం మూలంగా అధ్యక్షా అని పిలవడానికి బదులు ఎక్కడ మీ పేరు పెట్టి పిలుస్తానోనని భయంగా ఉన్నది. ఒకవేళ ఎప్పుడైనా అటువంటి పొరపాటు జరిగితే నన్ను క్షమించాలి. 2001 సంవత్సరంలో కె.సి.ఆర్. గారు తెలంగాణ రాష్ట్రసాధన కోసం టి.ఆర్.ఎస్. పార్టీని ప్రారంభించిన తరవాత మీరు న్యాయవాద వృత్తిని పక్కకుబెట్టి పార్టీలో చేరారు. అప్పటినుంచి మీకూ, నాకూ పరిచయం లేకపోయినా 2001లో వెంటనే 40 రోజులకే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో రామాయంపేట జడ్.పి.టి.సి మెంబర్‌గా మీరు గెలవడం, నేను యారుంకలో ఎం.పి.పి. మెంబర్‌గా గెలవడం, ఆ తరువాత ఫిబ్రవరి మాసంలో నిజాంసాగర్ దగ్గర కె.సి.ఆర్ గారు టి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి.పి.లకు, జడ్.పి.టి.సి.లకు ట్రైనింగ్ ప్రోగ్రాం పెట్టినప్పుడు అక్కడ మీరు మొట్టమొదటు నాకు పరిచయమయ్యారు. ట్రైనింగ్ దగ్గర మనం రాత్రంతా నిద్ర పోకుండా ముచ్చట్లు పెట్టాం. మీరు గలగలా మాట్లాడతారని ఆరోజే నాకు అర్థమయింది కాబట్టి మీరు ఉప సభాపతిగా అధ్యక్షస్థానంలో ఉండి మాట్లాడకుండా ఎలా ఉండగల్గుతారా అని నేను ఆలోచిస్తున్నాను. ఇంచుమించుగా నా వయసు ఉన్న మీరు ఈరోజు ఉప సభాపతి స్థానంలో కూర్చుంటే నాకు చాలా ఆనందంగా ఉన్నది. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం మనం ఎన్ని పాట్లు పడ్డామో ఈ సందర్భంగా గుర్తు చేసుకుందాం.

2001లో తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఏర్పాటు చేసిన టి.ఆర్.ఎస్. పార్టీలో చేరి కె.సి.ఆర్. గారి వెన్నంటి నడచిన మనం ఆర్.డి.ఎస్. తూముల గురించి ఆలంపూర్

నుంచి గద్వాల్ వరకు పాదయాత్ర చేసిన తరుణంలో ఆ మార్గంలో ముందుగా సరైన సర్వే చేయనందున ముండ్ల బాటలో నడిచి చాలా ఇబ్బందులు పడ్డాము. ఆ తరువాత నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు నీరు రానందుకు హాలియా నుంచి కోదాడ వరకు జరిగిన పాదయాత్రలో కూడా ఇంకా సఖ్యతగా మనం మెలిగాం. మెదక్ జిల్లా నుంచి ఒక మహిళగా టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున మీరు బాధ్యత వహించి పనిచేశారు. శాసనసభ్యురాలిగా ఉన్నప్పుడు మీరు మహిళా శిశు సంక్షేమ సమితికి ఛైర్మన్‌గా వ్యవహరించడం, ఆ తరువాత మీకున్న కలుపుగోలుతనం, మీరు ప్రజలలోకి దూసుకెళుతున్న పద్ధతిని గ్రహించి కె.సి.ఆర్. గారు మిమ్మల్ని ప్రోత్సహించి 2004లో శాసనసభ టికెట్‌నిచ్చి మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించారు.

ఇంతకు ముందు పెద్దలు గీతారెడ్డి గారు మాట్లాడుతూ, మహిళా క్రీడల పోటీలలో అన్ని ప్రైజులు మీరే గెలుచుకున్నారని చెప్పారు. అదే విధంగా కల్చరల్ యాక్టివిటీస్‌లో కూడా అప్పుడే రాణి రుద్రమదేవి వేషధారణను వేసి అందరినీ ఆకర్షించారని చెప్పారు. మీరు ఉప సభాపతిగా నూటికి నూరు శాతం న్యాయం చేస్తారనే దృఢ నమ్మకం మాకున్నది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. సభలో మొత్తం తొమ్మిది మంది మహిళలమే ఉన్నామని అనుకున్నాం. కానీ ఇప్పుడు మీరు ఉపసభాపతిగా ఎన్నికైనందుకు మహిళల సంఖ్య ఎనిమిది మందికే పరిమితమైనందుకు బాధ పడుతున్నాం. మీరు ఉప సభాపతిగా ఉన్నారు కాబట్టి ఈ సభలోని మహిళలు అందరికీ తప్పనిసరిగా మాట్లాడే అవకాశం ఇస్తారన్న నమ్మకం మాకున్నది. మీ రాజకీయ ప్రస్థానంలో ఎక్కడా కూడా మేడం అనిపించుకోకుండా పద్మక్క అనే పేరుతోనే పిలవబడుతున్నారు.

ఈరోజు మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికై సభ్యుల మన్ననలను అందుకొన్నందున సభ్యులందరికీ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని, ఒక మహిళగా ఉప సభాపతి స్థానానికి తప్పనిసరిగా వన్నె తెస్తారని, భగవంతుడు మీకు ఆ శక్తినివ్వాలని కోరుకుంటూ, భారతదేశంలోనే తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలనే ఆకాంక్ష మనందరిలో ఉన్నది కాబట్టి దానికి అనుగుణంగా మీరు శాసనసభను నడిపించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12 జూన్, 2014

ఉప సభాపతిగా ఎన్నికైన శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారికి అభినందనలు తెలిపే కార్యక్రమం

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, మాకంటే రెండు, మూడు సంవత్సరాలు చిన్నవారైనప్పటికీ తెలంగాణ వాదులందరూ పద్మక్క అని పిలవబడే మీరు తెలంగాణ రాష్ట్రం తొలి శాసనసభకు తొలి ఉప సభాపతిగా ఎన్నికైనందున మేం చాలా గర్వపడుతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు మీకు ఉప సభాపతిగా అవకాశమివ్వగా ప్రతిపక్ష నాయకులు కూడా సహకరించి మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యావత్ తెలంగాణ ఆడపడుచులకే గర్వంగా ఉన్నది. వాస్తవంగా తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు, కట్టుబాట్లకు మీరొక ప్రతిబింబం. తెలంగాణ ఉద్యమంలో మెదక్ జిల్లా నుంచి ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారు. గౌరవ మంత్రివర్యులు హరీశ్‌రావు గారితో కలిసి ఎన్నో ఉద్యమాలలో కలిసి పాల్గొని ఎన్నో విజయాలను సాధించుకున్నాం. నిజానికి ఎంత జటిలమైన సమస్య వచ్చినప్పటికీ హరీశ్‌రావు గారొచ్చి కోఆర్డినేట్ చేయడం, మీరు కూడా సలహాలివ్వడం వంటివి వాస్తవానికి మన కాంబినేషన్ బాగా కుదిరింది. అదే విధంగా తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటంలో మీ పాత్ర ఉన్నది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా భద్రాచలంలో జరిగిన సభకు కో ఆర్డినేషన్ కోసం మిమ్మల్ని ఇన్‌చార్జ్‌గా మారుమూల గ్రామానికి వేస్తే మీరు ఒక మహిళగా అక్కడికి వెళ్లడం, మీరు వెళ్లిన ప్రదేశాలలో పోలవరం ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాటం విజయం సాధించడం జరిగింది. ముఖ్యంగా ఉద్యమంలో భాగంగా సైకిల్ యాత్ర చేస్తే మీరు మాకంటే 70, 80 కిలో మీటర్లు ఎక్కువగా సైకిల్ యాత్ర చేయడాన్ని అప్పుడు నేనొక జర్నలిస్టుగా చిత్రీకరించిన సంగతి చాలా మంది పెద్దలకు తెలుసు. కేవలం సమయస్ఫూర్తిగా వ్యవహరించడం మాత్రమే కాకుండా అవసరమైతే చిరుతపులిలా విరుచుకుపడే తత్వం ఉన్నది. మీరు జడ్.పి.టి.సి సభ్యులుగా ఎన్నికైనప్పుడు అక్కడ విఠల్‌రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒక ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర కేబినెట్ మంత్రి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడైన కె.సి.ఆర్. గారి గురించి కించపరుస్తూ మాట్లాడుతున్న క్రమంలో మీరు వెంటనే మైకు లాక్కొని తెలంగాణ గురించి, తెలంగాణ ఉద్యమకారుల గురించి మీరు కించపరచి మాట్లాడొద్దని ఎదురించిన తీరు చరిత్రలో గుర్తుండిపోయింది. గతంలో ఉప ఎన్నికల సమయంలో నేను మెదక్ జిల్లాకు రిపోర్టర్‌గా వచ్చినప్పుడు టి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మీరు ఇన్‌చార్జిగా ఉన్న క్రమంలో

రాత్రి ఒకటిన్నర గంటల సమయంలో అప్పటి ప్రభుత్వం దొంగచాటున ట్రాన్స్‌ఫార్మర్‌ను సరఫరా చేసి ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నం చేస్తే మీరొచ్చి దానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని సమాజం ఇప్పటికీ మర్చిపోలేదు. ఏది ఏమైనప్పటికీ మనం త్యాగాల పునాదుల మీద సాధించుకున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో మీకు ఉప సభాపతిగా అవకాశమిచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉన్నది. మీరు ఉప సభాపతిగా మంచి పేరు తెచ్చుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి దోహదపడతారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్): అధ్యక్షా, మెదక్ జిల్లా కోడలిగా, మా సోదరిగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత మొదటి శాసనసభ ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు నా హృదయపూర్వకమైన అభినందనలు. గతంలో ఉప సభాపతులు మహిళలు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఈ అరుదైన అవకాశాన్ని మీకు కల్పిస్తూ అన్ని రాజకీయపక్షాలు మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఉపసభాపతి స్థానంలో కూర్చోబెట్టడం మాకెంతో గర్వకారణం. మీరు న్యాయవాద వృత్తిని వదులుకొని మేం శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో తమరు 2001లో రామాయంపేట జడ్పీటీసీగా ఎన్నికై, జిల్లా పరిషత్‌లోనే ఫ్లోర్ లీడర్‌గా, శిశు సంక్షేమ సమితి అధ్యక్షులుగా ఉండి తెలంగాణ ప్రాంత సమస్యలపై ఎనలేని పోరాటం చేశారు.

అదే విధంగా 2004లో శాసనసభ్యురాలిగా ఎన్నికైనా తెలంగాణ పోరాటంలో పాల్గొనని రోజే లేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో తమరు జిల్లాలోనే అగ్రగణ్యులు అనే మాట చెప్పక తప్పదు. మీరు తొలి ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషం. మీరు ఉప సభాపతి స్థానంలో ఉండి ప్రతిపక్షాలను కూడా చూడాల్సిన బాధ్యత మీపై ఉన్నది. 2001లో మీరు ఇదే శాసనసభలో శాసనసభాపక్ష నేతగా ఉన్నప్పుడు మీకు మాట్లాడే అవకాశం రాకపోతే మేం ఛైర్మన్ గారితో మాట్లాడి అవకాశం కల్పించాం. తమరు చాలా అనుభవజ్ఞులు. మీకు న్యాయవాది కాబట్టి చట్టాల గురించి కూడా బాగా అవగాహన ఉన్నది. రాజకీయ అనుభవం కూడా ఉన్నది కాబట్టి మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగాం. బంగారు తెలంగాణను పునర్నిర్మాణం చేసే అవకాశం వచ్చినప్పుడు ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి మేం

ప్రయత్నం చేసినప్పుడు వాటిని ఓపికగా విని తమరు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలిచ్చే ప్రయత్నం చేయాలని కోరుతూ మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

11.00 ఉ. శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): డిప్యూటీ స్పీకర్‌గారికి తెలంగాణా తొలి శాసనసభలో మొట్టమొదటి ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు ముందుగా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా మీరు 2001 నుండి టిఆర్ఎస్ పార్టీలో చాలా చురుకైన కార్యకర్తగా, ప్రజాప్రతినిధిగా మొదటి నుండి ఒకే జిల్లాలో పని చేయడం వల్ల అనేక సందర్భాలలో జిల్లాపరిషత్‌లో, శాసనసభలో మీతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. 2004లో శాసనసభకు ఎన్నికైన తరువాత టిఆర్ఎస్ పార్టీలో విప్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. 26 మంది శాసనసభ్యులను సమన్వయపరచుకుంటూ, శాసనసభ వ్యవహారాలను ఎంతో సమర్థవంతంగా పని చేశారు. గత ప్రభుత్వం నిజాం షుగర్సును ఏకపక్షంగా ప్రయివేటుపరం చేసిన సమయంలో, మీ నియోజక వర్గంలో మెదక్‌లో ఉండే షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేటుపరం అయితే పార్టీపరంగా పోరాడడమే కాకుండా, దాని మీద హౌస్ కమిటీ వేస్తే , ఆ కమిటీలో చాలా క్రియాశీలక పాత్ర పోషించారు. ఆ హౌస్ కమిటీ చిన్నారెడ్డిగారి నేతృత్వంలో పని చేసింది. ఆ సమయంలో నిజాం షుగర్సును టేకోవర్ చేయాలనే సందర్భంలో, ప్రతి సమావేశానికి వెలుతూ బయట ఉన్న సమాచారాన్ని సేకరించి హౌస్ కమిటీలో ఆమె చాలా క్రియాశీలకంగా పనిచేసి తెలంగాణా ప్రజలు, రైతాంగం పక్షాన ఉండి పని చేయడం జరిగింది. జిల్లాపరిషత్‌లో 2001వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో కూడా టిఆర్ఎస్ పక్షాన ఆనాటి ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తూ తెలంగాణా తీర్మానం చేయాలని, తీర్మానం చేయించడంలో ముఖ్య పాత్ర పోషించడం అభినందనీయం . మీరు రామాయంపేట సభ్యురాలిగా ఎన్నికైన తదనంతరం పొత్తులలో భాగంగా టిడిపికి కేటాయించినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పోరాటాన్ని బలోపేతం చేసుకుంటూ, 2014లో మీకు అవకాశం ఇస్తే, పెద్ద మెజారిటీతో ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే. మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. జిల్లాపరిషత్‌లో, శాసనసభలో విప్‌గా, కమిటీలో సభ్యురాలిగా చాలా సమర్థవంతంగా మీ బాధ్యతలు నిర్వహించడం జరిగింది.

ఉపసభాపతిగా ఈ సభను హుందాగా నడిపిస్తారని మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. మీరు చిన్నతనంలో వాణీ నికేతన్ స్కూలులో చదివారు, నేను కూడా ఆ స్కూలులోనే చదువుకున్నాను. ప్రస్తుతం నేను శాసనసభ వ్యవహారాల మంత్రిగా , తమరు డిప్యూటీ స్పీకర్‌గా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తాము. సభా మర్యాదలు పెరిగే విధంగా, సభా గౌరవం పెరిగే విధంగా మా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్: ఈ రోజు శాసన సభ ఉపసభాపతిగా నియమితులైనందుకు మనస్ఫూర్తిగా అభినందలు తెలియ చేస్తున్నాను. భారత పార్లమెంటరీ వ్యవస్థలో చట్టసభలో, ఈ శాసనసభలో ఒక మహిళగా మీకు అవకాశం రావడం చాలా సంతోషకరమైనది. ఈ రోజు భారతదేశ చరిత్రలో అదే విధంగా తెలంగాణా రాష్ట్రంలో సగభాగం ఉన్న మహిళలకు అవకాశాలు చాలా తక్కువగా వస్తుంటాయి. అటువంటి సందర్భంలో ఒక మహిళగా మీకు అవకాశం రావడం నిజంగా అభినందనీయం . రాబోవు కాలంలో ఈ శాసనసభలో తెలంగాణా రాష్ట్రానికి చెందిన అనేక గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమస్యల పట్ల, హైదరాబాద్ నగరం విషయంలో వారి వారి ప్రాంతాలకు అనుగుణంగా ఉన్న సమస్యల పట్ల ఉన్న సీరియస్‌నెస్‌ను మీ దృష్టికి తీసుకురావడానికి చాలా వరకు అవకాశాలుంటాయి. మీరు కూడా పెద్ద మనసుతో అందరికీ అవకాశాలు ఇచ్చి, అందరినీ సమానంగా చూసే బాధ్యత తీసుకుంటారని అనుకుంటున్నాను. మీరు గతంలో అనేక పోరాటాలు చేశారు. గత శాసన సభలో పని చచేయడమే కాకుండా, మీకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంతకు ముందు సోదరీమణి మట్లాడినప్పుడు తప్పకుండా మీరు అధ్యక్షస్థానంలో ఉన్నందుకు మహిళలకు ఎక్కువ సమయం ఇచ్చి, మీ దృష్టి అందరి శాసనసభ్యులపై ఉంచాలని కోరుతున్నాను. పాలక పక్షం వైపే కాకుండా, ప్రతిపక్షంలో ఉన్న వారిని కూడా దృష్టిలో పెట్టుకొని మీరు తప్పకుండా ఈ శాసన సభకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. మీకు మరొక్కసారి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): అధ్యక్షా, తెలంగాణ తొలి శాసనసభలో తొలి మహిళా ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మీకు మా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. మొట్టమొదటి సారి శాసనసభకు 2004లో ప్రవేశించినప్పుడు నేను కూడా అదే సమయంలో ఈ శాసనసభలో తొలిసారిగా అడుగుపెట్టాను. మీరు, నేను కూడా జిల్లాపరిషత్ ఫ్లోర్ లీడర్‌గా ఉంటూ ఆ రోజు శాసనసభకు ఎన్నికై రావడం జరిగింది. మనమిద్దరం అసెంబ్లీలో అడుగు పెట్టినప్పుడు ఆ స్థానంలో అక్కడే (ప్రతిపక్షం వైపు) కూర్చునే వారము. అసెంబ్లీలో మహిళలందరం కలిసి స్పోర్ట్స్‌లో చాలా యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేసే వారం . వరుసగా మూడు సంవత్సరాలు ప్రతి బడ్జెట్ సెషన్‌లో స్పోర్ట్స్ కండక్ట్ చేసిన సమయంలో మనందరం కలిసి ఆడిన ఆటలు ఈ రోజు గుర్తు చేసుకుంటున్నాను. మధ్యలో జరిగిన ఉప ఎన్నికలలో మీరు అసెంబ్లీకి రాకపోయినా మరల మనం ఎన్నోసార్లు కలుసుకోవడం జరిగింది.

ఈ తెలంగాణా తొలి శాసనసభలో మీతో కలిసి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉంది. తొలి శాసనసభలో తొలి మహిళా ఉపసభాపతిగా ఆ స్థానంలో ఏకగ్రీవంగా మీరు ఎన్నుకోబడి, ఆ స్థానంలో కూర్చోవడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణా ప్రజల ఆకాంక్ష మేరకు జరిగేటటువంటి ప్రతి చర్చలో మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. మనం ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో కూర్చుని మనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని ఎన్నిసార్లు అడిగామో మీకు తెలుసు. కాబట్టి ప్రతిపక్షంలో ఉన్న సభ్యులకు, మహిళలకు ఎక్కువగా అవకాశం ఇచ్చి ప్రజా సమస్యలను చర్చించి ఈ శాసనసభలో ప్రజలకు సంబంధించిన సమస్యలపై చర్చ జరిగేలా చూడాలి. అసెంబ్లీలో చక్కటి చర్చ జరిగింది, ప్రజలకు మేలు జరిగిందనే విధంగా ఈ సభను మీరు నిర్వహించాలని కోరుతున్నాను. మీకు మరొకసారి శుభాకాంక్షలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర తొలి శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా మీరు ఎన్నిక అయినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మీకు హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాను. 2004లో తమరు ఎమ్ఎల్ఏగా ఉన్నప్పుడు ఒకసారి చూశాను. మీరు ఎమ్ఎల్ఏగా చాలా చురుకైన పాత్ర పోషించారు.

మీరు చురుకైన మహిళ, మంచి విద్యావంతురాలు, రాజకీయ అనుభవ నేపథ్యం ఉంది, ఈ సభను చాలా హుందాగా నడుపుతారని విశ్వసిస్తున్నాను. డిప్యూటీ స్పీకర్‌గా మీరు మంచి పేరు తెచ్చుకుంటారనే నమ్మకం నాకుంది. మీ కార్య నిర్వహణలో మా ప్రతిపక్ష సభ్యులను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని మిమ్ములను అభ్యర్థిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: సభకు నమస్కారము. తెలంగాణా రాష్ట్ర తొలి ఉపసభాపతిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, వారితోపాటు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల శాసనసభా పక్ష నేతలకు, గౌరవ సభ్యులకూ అందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుతో 60 సవంత్సరాల కల నెరవేరింది. 60 సంవత్సరాలు ఇబ్బంది పడ్డా, ప్రజలకు ఒకవైపు స్వేచ్ఛా వాయువులు అందిస్తున్నా మరోవైపు పునర్నిర్మాణం జరగాలని నాలుగు కోట్ల మంది ప్రజలు ఆశిస్తూ, సభ వైపు దృష్టి పెట్టారు. ఆ పునర్నిర్మాణ ప్రక్రియకు మన సభ ద్వారా శ్రీకారం చుట్టవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. ప్రభుత్వం చేసే నిర్ణయాలన్నీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలని, వాటికి ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలతో ఆరోగ్యవంతమైన చర్చలు సఫలంగా జరగాలని, వాటికి సద్విమర్శలు మాత్రమే చేస్తూ, ఆ చర్చల రూపంలో ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ సమర్థవంతమైన ఫలాలను ప్రజలకు అందించే విధంగా ఈ సభ పరస్పరం సహకరించుకోవాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

మన దేశంలోని 29 రాష్ట్రాలలో, 29వ రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం, తొలి శాసనసభను, భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకోవాలనీ, మార్గ నిర్దేశకంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సభలో ఉన్న సభ్యులందరూ పరస్పరం సహకరించుకోవాలని, ఎక్కడా కూడా సభా మర్యాదలకు భంగం కలుగకుండా గౌరవ సభ్యులందరూ సహకరించే విధంగా ఉండాలని, ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని మీ అందరికీ తెలియ చేసుకుంటూ, నన్ను ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి , వారితోపాటు సహకరించిన

అన్ని రాజకీయ పార్టీల శాసనసభా పక్ష నేతలకు, గౌరవ సభ్యులందరికీ నేను మరోసారి ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

ప్రకటనలు

1. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

MADAM DEPUTY SPEAKER: I have to acquaint the House that on 11th June, 2014, H.E. the Governor was pleased to Address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

2. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు అర్పించే తీర్మానానికి సవరణల స్వీకరణ గురించి

I am to announce to the House that amendment to Motion of Thanks to the Governor's Address will be received by the Secretary to State Legislature upto 4.00 p.m., on 12th June, 2014.

I am to announce to the House that the House will continue till evening today and Working Lunch has been arranged for the Members in the Members Lounge at 1.30 p.m. Media is also requested to participate in the Lunch.

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానం గురించి

SMT. KONDA SUREKHA: Madam Deputy Speaker, I beg to move:

That an Address be presented to the Governor as follows:

"That the Members of Telangana Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address, which he has been pleased to deliver to the Telangana Legislative Assembly on 11-06-2014."

SRI SOMARAPU SATYANARAYANA: Madam Deputy Speaker, I will second the Motion.

MADAM DEPUTY SPEAKER: Motion moved. Now, discussion on Motion of Thanks to the Governor's Address.

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్): అధ్యక్షా, 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, ఎంతోమంది ప్రాణ త్యాగాల తరువాత 14 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్‌గారి నాయకత్వంలో చేసిన పోరాటం తరువాత సాధించినటువంటి ఈ తెలంగాణా రాష్ట్రంలో తొలి సమావేశంలో ఏర్పాటైనటువంటి ఈ సందర్భంలో గవర్నర్‌గారు ప్రసంగించిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం కల్పించిన ఛైర్‌కు ఈ సభలో మొదటి ముఖ్యమంత్రిగా కూర్చున్నటువంటి కెసిఆర్‌గారికి, నా పేరు ప్రతిపాదించి మాట్లాడే అవకాశం కల్పించిన శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు హరీష్‌రావుగారికి, ఇంతమందిని విశ్వాసంతో గెలిపించి ఇక్కడకు పంపించిన తెలంగాణా ప్రజలందరికీ స్పీకర్‌గా ఎన్నికైన మధుసూదనా చారిగారికి, ప్రతి ఒక్కరికి పేరు పేరున నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. నిజంగా నాకు చాలా ఉద్వేగంగా ఉంది. 60 సంవత్సరాల తరువాత ఏర్పడ్డ తొలి తెలంగాణా అసెంబ్లీ సమావేశంలో మొట్టమొదటిసారిగా ఒక అంశం మీద నాకు మాట్లాడడానికి అవకాశం రావడం, మొదటి రోజు శాసనసభలో ప్రమాణ స్వీకారం , రెండవ రోజు స్పీకర్ ఎన్నిక , మూడవ రోజు గవర్నర్ ప్రసంగం జరిగింది. ఈ రోజు మొదటిసారిగా మాట్లాడే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను. ముందుగా నేను తెలంగాణా పోరాటం గురించి తెలంగాణా రాష్ట్రఏర్పాటు గురించి తెలంగాణా సభలో చెప్పాలనుకుంటున్నాను.

60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు జరిగినా, ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణా వస్తుందని కలలు కన్న ప్రజలు తెలంగాణా రాదన్న సమయంలో కేసీఆర్‌గారి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ ఏర్పడ్డ తరువాత సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో తెలంగాణా శాసనసభను ఏర్పాటు చేసుకున్న సమయంలో, ఆ పోరాటంలో జరిగినటువంటి కష్టనష్టాల గురించి ఒకసారి సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

11.20 ఉ. తెలంగాణ.. తెలంగాణ .. ఈ పదం దాదాపు 60 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల్లో ప్రతి ఒక్కరి నోట్లో నానుతున్న పదం. ఈ పదం కేవలం తెలంగాణ వరకు మాత్రమే కాకుండా, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలతోపాటు ముఖ్యంగా దేశరాజధాని అయిన ఢిల్లీలో కూడా మారుమ్రోగింది. కానీ ఈ పదం గత ఆరు దశాబ్దాలుగా ప్రతి తెలంగాణ పౌరుడి గుండె చప్పుడిగా ఉందనేది తెలంగాణలో పుట్టిన ప్రతి వ్యక్తి కూడా ఒప్పుకోవాల్సిన

అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆరు దశాబ్దాల కాలంలో తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి, ఎన్నో ప్రాణాలు పోయాయి, ఎన్నోసార్లు ఉద్యమాలను అణచివేయడం కూడా జరిగింది. ఇక తెలంగాణ ఒక కలగానే మిగిలిపోతుంది, ఇక తెలంగాణా మాకు రాదు, నీళ్లు – నిధులు – నియామకాల విషయంలో ఇక తెలంగాణ భవిష్యత్తు అంతా అన్యాయమైపోయి బ్రతకాల్సిందే అని తెలంగాణ ప్రజలందరూ ఆశ కొట్టేసుకోవడం జరిగింది. అటువంటి సమయంలో మెదక్ జిల్లాలోని ఒక మారుమూల పల్లెలో పుట్టి, తను చిన్నతనం నుండి తెలంగాణ ప్రజల, రైతుల, విద్యార్థుల కష్టాలను చూసిన వ్యక్తి కేసిఆర్ గారు. ఆయన ఒక ఆశాకిరణంలా ప్రజల ముందుకు వచ్చి, టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, జెండా ఎగురవేయడం జరిగింది. జెండాను ఎగురవేసినప్పుడు కెసిఆర్ గారు ఒక్కటే మాటను చెప్పడం జరిగింది. ఎత్తిన జెండాను దించేది లేదు తెలంగాణ రావడమో కెసిఆర్ చావడమో అని మళ్లా తెలంగాణ ప్రజల్లో ఆశలను చిగురింపజేయడం జరిగింది.

ఇక్కడ మనం బిఆర్ అంబేద్కర్‌గారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయన చిన్నతనంలో అంటరానివాళ్లని దళితుల పైన వివక్షను చూపినప్పుడు ఆయన ఎన్నో అవమానాలను ఛీత్కారాలను ఎదుర్కొన్నా కూడా భావితరాలు, భవిష్యత్తులో ఏ దళితుడు కూడా అవమానపడొద్దు అనే ఒక పట్టుదలతో రాజ్యాంగకర్తగా చరిత్రలో నిలిచిపోయి, దళితులకు తలమానికంగా నిలిచిన వ్యక్తి. చిన్నతనంలో అవమానాలను తట్టుకొని వెనకడుగు వేసుంటే ఈ రోజు భారత రాజ్యాంగ నిర్మాణం జరిగి ఉండేది కాదు. అదే పద్ధతిలో కేసిఆర్ గారు కూడా 2001వ సంవత్సరం ఏప్రిల్ మాసంలో టిఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు చాలా మంది ఎగతాళి చేయడం జరిగింది. దశాబ్దాలుగా ఇన్ని పోరాటాలు జరిగినా తెలంగాణ రాష్ట్రం రాలేదు. ఈ రోజు కేసిఆర్ గారి టిఆర్ఎస్ పార్టీ ద్వారా తెలంగాణ వస్తుందా అనే అనుమానాలు అపోహలు చాలా మంది తెలంగాణ ప్రజల్లో వచ్చాయి. ఆ సమయంలో ఆయన వెనుకడుగు వేసుంటే ఈ తెలంగాణా రాష్ట్ర సాధన జరిగుండేది కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మరి మొన్ననే ఈ సభలో సిఎం గారు చెప్పారు. స్పీకర్ మధుసూదనాచారి గారు, పెద్దలు జయశంకర్ గారి ఆధ్వర్యంలో దాదాపు 14 నెలల ఎక్స్‌ర్‌సైజ్ చేసిన తర్వాత పార్టీని స్థాపించడం జరిగిందని. ఆ తర్వాత ఒక్క నిమిషం కూడా ఊపిరి తీసుకోకుండా నిరాటంకంగా 14 సంవత్సరాలపాటు ఉద్యమాన్ని నడిపించిన ఘనచరిత్ర కేవలం కేసిఆర్ గారికి మాత్రమే

దక్కుతుందనే విషయాన్ని యావత్ ప్రపంచం అంగీకరించాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్యమ ఫలితమే 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని అవిర్భవింపజేసుకొని ఈ సమావేశాలను నిర్వహించుకొంటున్నాము. కానీ ఈ 14 సంవత్సరాల సుధీర్ఘ పోరాటంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎంతో మంది మేథావులు, విద్యార్థులు, ఉద్యోగులు, డాక్టర్లు, లాయర్లు, కార్మికులు, కర్షకులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాల వారు, అన్ని కులాలు, అన్ని మతాల ప్రజలు, చిన్న పెద్ద ముసలి ముతక, ఆడ మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా కేసీఆర్ గారి అడుగుల్లో అడుగులేసి ఆయన ఏర్పాటు చేసిన టిజేఏసీ ద్వారా ఏ పిలుపునిచ్చినా తూచా తప్పకుండా ఉద్యమానికి ఊపిరి పోయడం జరిగింది. ఈ 14 సంవత్సరాల ఉద్యమ సమయంలో శ్రీకాంతాచారి మొదలు వందలాది మంది విద్యార్థులు ఉద్యమకారులు తెలంగాణ కోసం అమరులు కావడం జరిగింది. మామూలుగా మన కాలికి ఒక చిన్న దెబ్బ తగిలితే 'అమ్మా ' అని అరుస్తాం. కానీ ఆ రోజు శ్రీకాంతాచారి లాంటి వాళ్లు తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకునేటప్పుడు ఒంటి మీద కిరోసిన్ పోసుకొని మంటల్లో కాలుతున్నప్పుడు అమ్మా అనే మాట అనకుండా 'జై తెలంగాణా' అని అరిచిన అరుపులు ఈ రోజుకు కూడా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు.

ఈ క్రమంలో ఎన్నో రాస్తారోకోలు, ధర్నాలు, నిరాహార దీక్షలు చేయడం జరిగింది. సకల జనుల సమ్మె, వంటావార్పు ఈ విధంగా ఏ కష్టమైనా నష్టమైన ఎదురీది కేసిఆర్ గారి నాయకత్వంలో ఉద్యమాన్ని నిలబెట్టిన ఘనత తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజలదని గర్వంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా నిరసనలు తెలుపుతున్న సమయంలో అప్పుడున్న ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేసే ప్రక్రియలో విద్యార్థుల పైన ఇటు ఉస్మానియా యూనివర్శిటీలోగానీ కాకతీయ యూనివర్శిటీలో గానీ ఎన్నో లాఠీలు విరగడం, ఎన్నో తూటాలు పేలడం, బాష్పవాయువు ప్రయోగం, ఎన్నో హాస్టళ్లను మూసివేయడం క్యాంపస్ నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేసినా అదరక బెదరక గుండె నిబ్బరంతో ఆ రోజు అందరూ పోరాటం చేశారు. కాబట్టే ఈ రోజు మనం రాష్ట్రాన్ని సాధించుకోగలిగాము.

ఇదే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారు అమరణ నిరాహార దీక్ష చేసి చావు అంచు వరకు వెళ్లి రావడం జరిగింది. ఈ శాసన సభలోనే శ్రీ ప్రణయ భాస్కర్ గారు తెలంగాణ గురించి మాట్లాడబోతే ఆ పదాన్ని మాట్లాడొద్దని అడ్డు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా

గుర్తు చేస్తున్నాను. మరి ఏ సభలోనైతే తెలంగాణ పదం నిషేధించబడిందో అదే సభలో ఈరోజు శాసనసభ సమావేశాలను జరుపుకోవడం మనందరం గర్వించాల్సిన విషయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇదే సభలో కేసీఆర్ గారు కూర్చున్న స్థానంలో ఆనాడు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు కూర్చొని అటు ప్రక్కనున్న హరీష్‌రావు గారిని ఉద్దేశిస్తూ, "హరీష్‌రావు గారు ఇదిగో చెబుతున్నా రాసుకో ఇక నుండి తెలంగాణ అభివృద్ధికి ఒక్క నయాపైసా కూడా ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకో" అన్న ఈ సభ నుండి సీమాంధ్ర ప్రజాప్రతినిధులను బయటకు పంపించి, ఇది మా తెలంగాణ ప్రజల ఆస్థి, ఇందులో సమావేశాలను జరుపుకుంటున్నామంటే దీనికి ఖచ్చితంగా ఈ సభా నాయకుడు కేసీఆర్ గారే అని గర్వంగా చెప్పుకోవాలి. అలాంటి నాయకుడు నిలబడ్డాడు కాబట్టే 14 సంవత్సరాల ఉద్యమంలో తెలంగాణ ప్రజలందరూ అడుగులో అడుగేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఈరోజున సాధించుకోవడం జరిగింది. ఎన్ని కష్టాలైనా బాధలైనా భరించాలని తూటాలకు ఎదురొడ్డి పోరాడిన ఘనత ఈరోజు కాకతీయ యూనివర్శిటీ మరియు ఉస్మానియ యూనివర్శిటీ విద్యార్థులది. అదే విధంగా ఎప్పుడు పిలుపునిచ్చినా కూడా స్వచ్ఛందంగా ప్రజలందరూ రోడ్ల మీదకు వచ్చి కేసీఆర్ గారిచ్చిన పిలుపుకు కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది.

ముఖ్యంగా మహిళలు బతుకమ్మలు, బోనాలను పట్టుకొని ఎండనకా వాననకా, పగలు రాత్రి తేడా లేకుండా ప్రతి ఒక్క కార్యక్రమానికీ కూడా కేసీఆర్ గారికి అండగా నిలవటం జరిగింది. కేసీఆర్ గారి నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ద్వారా జరిగిన వరుస ఉద్యమాలు అయితేనేమి, వందలాది మంది ఆత్మబలిదానాలైతేనేమి, యుపిఏ ప్రభుత్వాన్ని విధిలేని పరిస్థితుల్లో మరి తెలంగాణ ఇచ్చేటువంటి దిశగా నడిపించడం జరిగింది. వీటన్నింటి ఫలితమే ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని చెప్పకతప్పదు. తెలంగాణ రాష్ట్రంలో తొలి అసెంబ్లీ సమావేశాలు జరగడమైతేనేమి ఈ సభలో గవర్నర్ గారు ప్రసగించడమైతేనేమి వీటన్నింటికీ పై విషయాలే కారణమని గుర్తు చేస్తున్నాను. నాకు చాలా గర్వంగా ఉంది. గతంలో గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణ అన్న పదం లేదని మనం ఇదే సభలో గవర్నర్ గారి ప్రసంగాన్ని అడ్డుకున్న విషయం మనందరికీ తెలుసు. మరి ఈసారి అదే గవర్నర్ గారితో 'నా తెలంగాణ – నా ప్రభుత్వం' అని చెప్పించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

ప్రభుత్వం అని ప్రసంగింపజేయడం ఇది యావత్ తెలంగాణ ప్రజల అమర వీరుల విజయమని కూడా చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఉద్యమానికి సారథి అయిన కేసీఆర్ గారి విజయమని కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ సభలో తెలంగాణ మొదటి సమావేశాన్ని జరుపుకోవడం టిఆర్ఎస్ పార్టీలో పని చేసిన ప్రతి నాయకుడి కార్యకర్త విజయమని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా మొన్న సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ప్రకటించి ఎన్నికలను సొమ్ము చేసుకుందామని చూసినా, మేము సపోర్ట్ చేశాము కాబట్టే పార్లమెంటు ఉభయసభల్లో బిల్లు పాస్ అయ్యిందని బీజేపీ ముందుకు పోయినా, మేము లేఖ ఇచ్చాము అందువల్లనే తెలంగాణా వచ్చిందని టీడీపీ ఎన్నికల్లో ముందుకు వెళ్లినా కూడా ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మాత్రం టిఆర్ఎస్ పార్టీ పోరాటం వల్లనే తెలంగాణ వచ్చిందని విశ్వసించి టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధికార పగ్గాలను ఇవ్వడం జరిగింది. ఎలక్షన్స్‌లో కేసీఆర్ గారిని తెలంగాణ జాతిపితగానే కొలిచారు కాబట్టే ఈరోజు ఆయనను రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠం పైన కూర్చోపెట్టడం జరిగింది.

ఇది ఇచ్చిన తెలంగాణా కాదు ఇది కెసిఆర్ గారి నాయకత్వంలో నాలుగున్నర కోట్ల మంది ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అనీ, బంగారు తెలంగాణ నిర్మాణం చేయడమే కేసిఆర్ గారి లక్ష్యమని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ లక్ష్య సాధనలో నాకు కూడా భాగస్వామ్యాన్ని కల్పించేందుకు నన్ను టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి వరంగల్ ఇస్ట్ నుంచి పోటీ చేయించి భారీ మెజారిటీతో గెలిపించిన కెసిఆర్ గారికి, నన్ను ఇందులో భాగస్వామినిగా చేస్తూ ఈ సభకు పంపించిన నా నియోజక వర్గ ప్రజలందరికీ ముందుగా ఈ వేదిక నుండి హృదయపూర్వకమైన కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

మరి ఆ రోజు కెసిఆర్ గారు ఎన్నికలకు పోయేటప్పుడు ఒక మేనిఫెస్టోతో ముందుకు పోవడం జరిగింది. ఆయన మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించారు. ఆయన పోరాటం చేయడం ద్వారానే తెలంగాణా వచ్చిందని వారు విశ్వసించారు కాబట్టి ఒంటరిగా తెలంగాణా రాష్ట్రసమితి ఎన్నికలకు వెళ్లినా కూడా ఈరోజున తెలంగాణా రాష్ట్ర సమితికి అధికారమిచ్చి ఈ సభకు పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏవైతే హామీలను అమలు చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరచారో అదే అంశాలను గవర్నర్ గారు ప్రసంగం ద్వారా సభ దృష్టికి తీసుకురావడం అభినందించదగిన విషయం.

గవర్నర్ గారి ప్రసంగంలో.. గత తెలంగాణ ఎందుకు నిర్లక్ష్యం చేయబడింది, శ్రీ కె.చంద్రశేఖర రావు గారి నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో తెలంగాణాను ఏ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతుంది అనే అంశాల పైన చాలా వివరంగా గవర్నర్ గారు ప్రసంగించడం జరిగింది. గవర్నర్ ప్రసంగంలో మొదటి అంశంగా తెలంగాణ పోరాటంలో ఆత్మ బలిదానాల గురించి వారు మెన్షన్ చేయడం అది నిజంగా హర్షించదగిన విషయం. దాదాపు 1400 పైచిలుకు విద్యార్థులు, ఉద్యమ కారులు తెలంగాణ రాష్ట్రసాధన పోరాటంలో అసువులుబాసిన విషయం మనందరికీ తెలుసు. మరి ఆ రోజు ఎన్నికలకు వెళ్లేటప్పుడు కేసిఆర్ గారు ఒక్కటే మాట చెప్పారు. ఎప్పుడైతే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందో, తప్పకుండా ఆత్మబలిదానం చేసుకున్న కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ ఆదుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొనే ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగంలో ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామనడం అయితేనేమి, ఆ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పడమైతేనేమి, వారి పిల్లల చదువుల విషయంలోగానీ, వైద్య సహాయం విషయంలో గానీ పూర్తిగా ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పడం జరిగింది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం జరుగుతుందని, అది తెలంగాణా కోసం ఆత్మబలిదానం చేసుకున్న వాళ్లకు మరొక చిహ్నంగా మిగిలిపోయే అవకాశం ఉంది.

అంతేకాకుండా ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులను భరించి, ఎంతో మంది అనేక కేసుల్లో జైళ్లకు వెళ్లారు, ఎంతోమంది లాఠీ దెబ్బలు తిన్నారు, ఆ సమయంలో అప్పుడున్న ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ, ఉద్యమం చేసిన వారి మీద పెట్టిన కేసులను ఎత్తివేయమని ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా, ఆ రోజున కేసులు ఎత్తివేయని పరిస్థితిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మరి కేసిఆర్ గారు ఒకటే మాట చెప్పారు, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ఉద్యమ సమయంలో పెట్టిన కేసులన్నింటినీ ఎత్తివేయడం జరుగుతుందని చెప్పారు. మరి ఆ దిశగా ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా గవర్నర్ గారి ప్రసంగం సందర్భంలో.. దారిద్ర్యానికి దిగువన ఉన్న లక్షలాది మంది పిల్లలు విద్యా వైద్యం పొందలేని పరిస్థితి మనందరికీ తెలుసు. దీనిని దృష్టిలో

పెట్టుకొని కేసీఆర్ గారి నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు సమాజంలోని ఇతర వర్గాల కోసం అయిదు సంవత్సరాల్లో దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని కూడా గవర్నర్ గారి ప్రసంగంలో చూడటం జరిగింది. మరీ ముఖ్యంగా, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమం మీద ఎక్కువగా దృష్టిసారిస్తామని చెప్పి ఆ రోజున మనం మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అదే ఈ రోజు గవర్నర్ గారిచ్చిన ప్రసంగంలో కూడా సంక్షేమం మీద ప్రత్యేక దృష్టిసారించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అయిదు సంవత్సరాల్లో దాదాపు రూ.50 వేల కోట్లను షెడ్యూల్డు కులాల సంక్షేమానికి కేటాయించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఇంత పెద్ద మొత్తాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా కేవలం ఈ తెలంగాణా శాసనసభలోనే ప్రవేశపెడుతున్న విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 58 సంవత్సరాల సమైక్యాంధ్ర పాలనలో తెలుగుదేశం పార్టీ గానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు గానీ ఎస్సీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకొని, వారి సంక్షేమాన్ని అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఎస్సీలకు సంబంధించిన విద్యా-ఉద్యోగం-ఉపాధి అనే విషయాలను పట్టించుకోకపోవడమైతేనేమి వారిని సామాజిక అభివృద్ధికి దూరంగా పెట్టడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను. ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద ఎప్పుడు నిధులు వచ్చినా వివిధ శాఖలకు కేటాయించడం ఆ నిధులన్నీ దుర్వినియోగం కావడం ఇప్పటివరకు జరుగుతోంది. కానీ కేసిఆర్ గారి నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్‌ప్లాన్ ఫండ్స్ అన్నింటినీ కూడా సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించి ఎస్సీలకు న్యాయం చేసే విధంగా ముందుకు పోబోతుందనే విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగం ద్వారా తెలుసుకోవడం జరిగింది. దీని ద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడే అవకాశం ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

భూమిలేని పేదలు ముఖ్యంగా ఎస్సీ కుటుంబాల వారు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ మూడు ఎకరాల వరకు సాగుకు యోగ్యమైన భూమిని ఇవ్వడమే కాకుండా కావలసిన నీరు, కరెంటు మరియు మొదటి ఏడాదికి సరిపడా విత్తనాలను కూడా ప్రభుత్వమే అందిస్తుందనే విషయాన్ని గవర్నర్ గారు చెప్పడం జరిగింది. అదే విధంగా పంటల బీమాను అమలు చేయడం, ఆ ఇచ్చేటువంటి పట్టా భూమిని కూడా ఆ కుటుంబంలోని మహిళ పేరు మీదనే ఇవ్వడం జరుగుతుందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

కేసిఆర్ గారు ప్రతిసారి ఎక్కడా మీటింగ్ జరిగినా ఒక విషయాన్ని చెప్పే వారు హౌసింగ్ విషయానికి వచ్చినప్పుడు గ్రామాల్లో ఒక గదితో ఇంటిని నిర్మించుకోవడం వల్ల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కుటుంబాలు ఈరోజున జీవిస్తున్నాయి, వాళ్లకు ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలంటే కనీసం ఒకనాలుగు గదుల ఇంటినైనా నిర్మించాలని పదే పదే చెప్పారు. మరి ఆయన చెప్పిన ఆ మాటనే ఈరోజు గవర్నర్ గారి ప్రసంగం ద్వారా సభ దృష్టికి తీసుకురాడం చాలా సంతోషంగా ఉంది. కనీస ప్రజా అవసరాలతో ఒక్కొక్క ఇంటికీ రూ.3 లక్షలను వెచ్చించి నాలుగు గదుల ఇంటిని బాత్‌రూమ్ లెట్రిన్‌ని కూడా విడివిడిగా నిర్మించి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని వారు చెప్పడం ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ఒక ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా ఇచ్చినట్లుగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారు వారి ప్రసంగంలో ఎస్టీల సంక్షేమం విషయంలో కూడా ప్రత్యేకమైన దృష్టిని సారించడం జరిగింది. ఎస్టీలకు పాపులేషన్‌ను బేస్ చేసుకొని దాదాపు 12 శాతం వరకు రిజర్వేషన్‌ను అమలు చేయడం జరుగుతుందని వారు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఖైదీ లంబాడీలకు, వాల్మీకి బోయిలకు ఎస్టీ హోదాను కల్పిస్తామని, లంబాడి తండాలను ఆదివాసి గూడేలను పంచాయితీలుగా తిరిగి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా మనం చూస్తున్నాము ఎక్కడ అభివృద్ధి జరిగినా జరగకపోయినా ఎస్సీ, ఎస్టీ కాలనీలు మాత్రం ఎట్లా ఉన్నాయో అట్లాగే ఉన్న విషయం మనందరికీ తెలుసు. తండాలను గ్రామ పంచాయితీలుగా చేయకపోతే ఆ తండాలు అభివృద్ధి చెందవనే ఉద్దేశంతో ఈరోజున నిర్ణయం తీసుకోవడం నిజంగా వారికి మంచి రోజులు రాబోతున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

11.40 ఉ. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్రంలో ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలనుకోవడం హర్షించదగ్గ విషయం. బీసీ సంక్షేమానికి 5 సంవత్సరాలలో రూ.25 కోట్ల నిధులను కేటాయించబోతున్నారని చెప్పడంలో వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చినట్లుగా ఉంది.

నేతకారుల పరిస్థితి మెరుగుపరచడం, గీతకారులు, ఇతర చేతివృత్తుల వారి స్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధి కోసం ఒక కమిటీని వేయడం, చట్ట సభలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్, బీసీ కార్పోరేషన్ ఏటా రూ.100 కోట్లు కేటాయించడం, తెలంగాణలో

ప్రత్యేక టెక్స్‌టైల్ జోన్‌ను ఏర్పాటు చేయడం, కులవృత్తులపై ఆధారపడ్డ వృద్ధులకు, 60 సంవత్సరాల దాటిన వారికి గౌరవ ఆర్థిక సహాయం చేయడం హర్షించదగ్గ విషయం.

మైనారిటీ ప్రజలు ఎన్నో రకాల నిర్లక్ష్యానికి గురికాబడ్డారు. వీరి అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కేసీఆర్ గారు 12 శాతం రిజర్వేషన్‌ను అమలుచేస్తామన్నారు. ఇది మైనారిటీకు కొండంత ధైర్యాన్నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి పదవిని మైనారిటీలకు కేసీఆర్ కేటాయించడం మైనారిటీ ప్రజలకు గర్వకారణం. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన చాలా భూములు అన్యాక్రాంతమైనవని మనందరకు తెలుసు. ఆ భూములు కాపాడడానికి వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు ఇవ్వడం, ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా చేస్తామని, రూ.1000 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ఇవన్నీ చేస్తుందని ఆశిస్తున్నాం.

పెన్షన్ల విషయంలో గత ప్రభుత్వంలో రూ.70 ఉండేది, కొత్త ప్రభుత్వం వచ్చినపుడు దానిని రూ.200కు పెంచింది. ఈ మొత్తం వారికి సరిపోవడం లేదు, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని టీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో వితంతువులకు రూ.1000, వృద్ధులకు రూ.1000, వికలాంగులకు రూ.1,500 ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు. గవర్నరు గారి ప్రసంగం ద్వారా ప్రజలకు ఒక మెసేజ్ పోవడం జరిగింది. టీఆర్ఎస్ ప్రభుత్వం తరపున అర్హులైన వారందరీ ఈ పెన్షన్లు అందచేయబడుతుంది. వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్నది టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం.

మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్నది చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. ఇప్పటివరకు అది సాధింపబడలేదు. కాని టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఖచ్చితంగా అమలు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. మహిళకు మహిళా బ్యాంకులు ఏర్పాటుచేయడం, జిల్లా కేంద్రాల్లో మహిళా పారిశ్రామిక వాడలు నెలకొల్పడం, ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేయడం ద్వారా వారికి జరుగుతున్న అన్యాయాలకు అడ్డుకట్టవేయడం, ఉమెన్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడం, తెలంగాణ మహిళా కమిషన్‌ను ఏర్పాటుచేయడం, మహిళా విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటుచేయాలనే ఆలోచన ఉన్నట్లు మేము మా పార్టీ మ్యానిఫెస్టో ద్వారా తెలియజేసాం. అలాగే డ్వాక్రా బజారుల

ఏర్పాటు, స్వయంసహాయక సంఘాల ఉత్పత్తులకు కావలసిన మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం. ప్రజలు మా పార్టీ ప్రభుత్వం మీద ఎంతో నమ్మకం, భరోసా పెట్టుకున్నారని కేసీఆర్ గారు చెప్పారు. మనమంతా నోరు, కడుపు కట్టుకొని తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని అమలు చేసే దిశగా కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకుపోతుందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఉద్యమంలో అడ్వకేట్ల పాత్ర చెప్పుకోదగ్గది. తెలంగాణ రాష్ట్రసాధనలో వారు కేసీఆర్‌కు అండగా నిలిచారు. వారి శ్రమకు గుర్తింపుగా రూ.100 కోట్ల కార్పస్ ఫండును కేటాయించడం, తక్షణం తెలంగాణకు హైకోర్టు ఏర్పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర కూడా ఎంతో గొప్పది. సకలజనుల సమ్మె ద్వారా తెలంగాణా అవశ్యకతను, వలసవాదుల పాలనలో ఉద్యోగస్తులకు జరుగుతున్న అన్యాయాలను ఎత్తి చూపే విధంగా 42 రోజులు సమ్మె చేయడం జరిగింది. ఎస్మా ప్రయోగిస్తామన్నా బెదరలేదు. వీరి ప్రయత్నం తెలంగాణా ఉద్యమానికి ఎంతో ఊపిరినిచ్చింది. తెలంగాణ వస్తే ఉద్యోగస్తులకు స్పెషల్ ఇంక్రిమెంట్ ఇస్తామని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది. రిటైర్ అయిన ఆంధ్ర ఉద్యోగులను వెనక్కు పంపించి, పెన్షన్లు వారి ప్రభుత్వం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని, 3 సంవత్సరాల వరకు ఉద్యోగస్తులకు బదిలీలేని విధానం అమలు చేస్తామని కేసీఆర్ చెప్పడం జరిగింది.

రైతులందరికీ లక్షరూపాయల లోపు రుణమాఫీ ఇస్తామని, 8 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తామని, పంపుసెట్లపై సర్ చార్జీ రద్దు చేస్తామని, ఎరువులలో బ్లాక్ మార్కెటింగ్ నివారణకు చర్యలు తీసుకొంటామని, ప్రతి నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలను సాగులోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నామని గవర్నర్ ప్రసంగం ద్వారా మనం తెలుసుకొన్నాం.

గ్రామాల్లో సరైన వైద్యసదుపాయాలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో జిల్లా కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. 40 శాతం మంది ప్రజలు పట్టణాలలో నివసిస్తున్నారు, ఇక్కడ సరైన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వాటి అభివృద్ధి

కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని గవర్నర్ గారి ప్రసంగం ద్వారా చెప్పడం వారికి సంతోషాన్నిచ్చింది.

వరంగల్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణం, వరంగల్‌నుంచి హైదరాబాదుకు ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్మాణం, ఖాజీపేట్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అమలుచేస్తామని తెలుపడం అందరికీ చాలా సంతోషాన్నిచ్చింది.

400 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదును విలక్షణమైన బ్రాండ్ ఇమేజ్‌తో ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పడం ఎంతో గర్వించదగ్గ విషయం. హైదరాబాదులో ప్రతిష్టాత్మక ఐటీఐఆర్ రంగాన్ని, తెలంగాణ ఐటీ రంగాన్ని మార్పు చేయడం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని చెప్పిన గవర్నర్ గారి ప్రసంగం ఎంతో సంతోషాన్నిచ్చింది.

నూతనంగా ఆవిర్భవించిన ఈ తెలంగాణ రాష్ట్రంలో స్వపరిపాలన, సుపరిపాలన ఉండాలని ఒక కొత్త ఒరవడిని రూపుదిద్దాలని, కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తపన పడుతున్నది. ఇప్పటి వరకు వివక్ష, విద్రోహాలతో అణగారిన తెలంగాణను సస్యశ్యామలమైన, సంక్షేమప్రదమయిన, శ్రేయో దాయకమైన, రాజకీయ అవినీతి లేని తెలంగాణగా మార్చడమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. తెలంగాణ 'బంగారు తెలంగాణ' గా మారాలంటే కేవలం ఒక అధికారపక్షమే కాదు, ప్రతిపక్షాల సహకారం, తోడ్పాటు కూడా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అధ్యక్షా. సభలో ఉన్నటువంటి అన్ని పక్షాల నాయకులు అందరూ సహకరిస్తే కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా ఈ తెలంగాణ రాష్ట్రాన్ని 'బంగారు తెలంగాణ' రాష్ట్ర దిశగా ముందుకు తీసుకుపోతుందని తెలియజేసుకుంటూ 'జై తెలంగాణ ...... 'జోహార్ తెలంగాణ అమర వీరులకు.... కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం) : అధ్యక్షా, నన్ను రెండవసారి ఎన్నుకొని ఈ శాసనసభకు పంపిన మా రామగుండం నియోజక ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నూతనంగా ఎన్నికైన తెలంగాణ శాసనసభలో ప్రవేశించిన సహచర శాసనసభ్యులందరకీ హృదయపూర్వకంగా స్వాగతం చెపుతున్నాను. ఈ మొదటి శాసనసభకు

మొదటిసారిగా సభాపతిగా ఎన్నికైన మీకు మరియు ఉపసభాపతిగా ఎన్నికైన శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. మీ ఇద్దరి నేతృత్వంలో ఈ సభ దేశంలోనే ఆదర్శవంతంగా నిలవాలని ఆశిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర మొదటి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన మన రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ ఇఎస్ఎల్ నరసింహన్ గారికి ధన్యవాదాలు తెలిపే ఈ తీర్మానాన్ని బలపరిచే అవకాశాన్ని కల్పించిన గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. శాసనసభ సభ్యులు కూడా ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

వలసవాదుల అధికారంలో తెలంగాణ ప్రాంతం నిధులు, నీరు, నియమకాలకు దూరమై మొత్తం అతలాకుతలమై అభివృద్ధికి నోచుకోలేదు. 60 సంవత్సరాల పోరాట ఫలితంగా ముఖ్యంగా గత 14 సంవత్సరాల కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి జరిగిన అపూర్వ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అశువులు బాసిన అమరవీరుల త్యాగఫలం 'తెలంగాణ'. భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఈ తెలంగాణను 'బంగారు తెలంగాణ' గా అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనందరి మీద ఉన్నది. నూతనంగా ఆవిర్భవించిన మన తెలంగాణ ప్రజలకు భవిష్యత్తుపై కోటి ఆశలు ఉన్నాయి. అపార అనుభవం, కార్యదక్షత, దూరదృష్టి కలిగిన మహానాయకుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో ఆశించిన అభివృద్ధి సాధ్యమే కనుక తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ పార్టీకే అధికారం కట్టబెట్టారు. కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణకు పలు సమస్యలున్నాయి. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ రాష్ట్రం ఇరువైపుల ప్రవహిస్తున్న ఎన్నో ఉపనదులు, కాలువలు, వాగులు, ఎన్ని జలవనరులు ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతం బీడుభూములతో, బోరుబావులతో నడుస్తున్న విషయం మీకందరికీ తెలుసు. దీనంతటికీ కారణం వలసవాదుల పాలన. వారి ఆధిపత్యంలో ఎటువంటి ప్రాజెక్టులు కట్టకుండా ఉండడమే. దీనికి పరిష్కారంగా ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరు అందే విధంగా కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

స్వాతంత్ర్యం రాక మునుపు కాకతీయులు, కుతుబ్‌షాహీలు చెరువులను ప్రామాణికంగా తీసుకొని గొలుసుకట్టు చెరువులు త్రవ్వించారు. ఆంధ్ర నాయకుల పాలనలో ఆ చెరువులు నిర్లక్ష్యమై, పనికి రాకుండా పోయి వాటి క్రిందనున్న భూములు సాగుకు

నోచుకోలేని పరిస్థితులలో ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతాయి. తగినంత నిధులు సమకూర్చలేక చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. వాటికి వెంటనే నిధులు సమకూర్చి ఆ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి, పాలమూరు రైతులు పనులు లేక వలసలు వెళుతున్నారు. వీటిని కూడా నివారిస్తామని, ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడానికి టీఆర్ ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసుకుంటున్నాను.

జూరాల, పాకాల ఎత్తిపోతల పథకం, నల్గొండ నక్కలగండి, దిండి ఎత్తిపోతల పథకానికి టీఆర్ ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పోలవరం ప్రాజెక్టులో డిజైన్ ఎత్తులు తగ్గించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలియజేసుకుంటున్నాను. 10 వేల ఎకరాల భూమి అక్విజీషన్‌తో, రూ.25,000 కోట్లతో నిర్మించే **దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టేల్ పాండ్ ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.**

ఈ రోజులలో ప్రజల అవసరాలకు విద్యుత్తు చాలా అవసరం, విద్యుత్తు లేనిదే ఏ పని చేయలేం. తెలంగాణలో బొగ్గుగనులున్నా వలసవాదుల ప్రభుత్వంలో విద్యుత్ రంగం కూడా చాలా నిర్లక్ష్యానికి గురైంది. కనీసం 15000 మెగావాట్ల పవర్ జనరేషన్ చేయాలని టీఆర్సెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఎన్టీపీసీ ద్వారా 4000 మెగావాట్ల పవర్‌ను తెలంగాణ ప్రాంతానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తాము. 2200 మెగావాట్ల ధర్మల్ పవర్, తెలంగాణకు ఉంది. 2500 మెగావాట్ల పవర్ షార్టేజ్ ఉంది. వచ్చే 2, 3 సంవత్సరాలలో ఇదే పరిస్థితి ఉంటుంది.

12.00 మ.

అపుడు మనం ఆశించినట్లుగా కరెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఎంత ఖర్చు అయినా, ఎంత ఇబ్బంది అయినా తెలంగాణలోని రైతాంగానికి 8 గంటలపాటు కరెంటు ఇవ్వడానికి కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. చాలా దేశాలలో విద్యుత్ అవసరాలను బట్టి జనరేషన్ ప్లాంట్లను నడుపుతుంటారు. కానీ విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నందున విద్యుదుత్పత్తిని బట్టి వాడకం చేయాల్సిన పరిస్థితులు మనకున్నాయి. కొత్తగా ఐటిఐఆర్ ప్రాజెక్ట్ మనకు వచ్చింది. ఈ ప్రాజెక్టుకు నిరంతరాయంగా విద్యుత్ అందించాల్సిన అవసరముంది. పరిశ్రమలు నడవాలంటే విద్యుత్ ఉండాలి. పవర్ హాలిడేస్ వలన పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డున పడుతున్న సంగతి అందరికీ

తెలిసిందే. పరిశ్రమలు నిరంతరాయంగా నడవాలన్నా, బోర్లు నడిచి రైతులు పంటలు పండించాలన్నా మనకు విద్యుత్ చాలా అవసరం. అందుకు అవసరమైన 400 మె.వా. రామగుండం నుంచి, 6000 మె.వా. జెన్‌కో ద్వారా ఉత్పత్తి చేసుకొన్నచో మిగులు విద్యుత్ ఉంటుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగానికొస్తే, జలవనరులు ఎన్ని ఉన్నా నీటిపారుదల ప్రాజెక్టులు లేక వ్యవసాయం పూర్తిగా బోరుబావుల మీద ఆధారపడాల్సి వస్తుంది. బోరు బావులలో భూగర్భజల మట్టం పడిపోవడం, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వాలు 9 గంటలు వ్యవసాయానికి విద్యుత్ అందిస్తామని చెప్పినా ఇవ్వకపోవడంతో పంటలు దెబ్బతిని రైతులు చాలా నష్టపోయారు. గత అరవై సంవత్సరాలుగా తెలంగాణలోని రైతులు నష్టపోతున్నందున కెసిఆర్ గారు లక్ష రూపాయలవరకు రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. రైతు రుణాల మాఫీ జరిగినచో రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుంది. పంపుసెట్లపై విద్యుత్ సర్‌ఛార్జీని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు సంతోషిస్తున్నాను.

తెలంగాణలోని నల్లరేగడి నేలలు, ఎర్రనేలలు, ఇసుకనేలలు రకరకాల విత్తనాలను ఉత్పత్తి చేయడానికి చాలా అనువైనవి. తెలంగాణలో నాణ్యమైన విత్తనోత్పత్తి ఎక్కువగా జరుగుతున్నందున ప్రపంచవ్యాప్తంగా తెలంగాణలో ఉత్పత్తి అయిన విత్తనాలకు మంచి పేరు వచ్చింది. తెలంగాణ ప్రాంతాన్ని Seed Bowl of Indiaగా తీర్చిదిద్ది, పండించిన విత్తనాలను దేశవ్యాప్తంగా సరఫరా చేయడానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని తెలియజేయడం జరిగింది. రైతులు పంట వేసిన దగ్గర నుంచి అవసరమైన ఎరువులు, పురుగుమందులు అందించడం, పంట పండిన తరవాత మార్కెటింగ్ వరకు జాగ్రత్తలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పింది. వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లు, ట్రాలీలను పన్ను నుంచి మినహాయిస్తున్నామని కేసీఆర్ గారు చెప్పారు. వ్యవసాయదారులకు వ్యవసాయ పనుల సమయంలోనే ట్రాక్టర్లుకు, ట్రాలీలకు పని ఉంటుంది కానీ సంవత్సరానికి పూర్తిగా పన్ను వేయడంవలన భారం ఎక్కువవుతున్నందున ట్రాక్టర్లను, ట్రాలీలను పన్ను నుంచి మినహాయించడం జరిగింది.

రైతులు తాము పండించే పంటల గురించి శాస్త్రీయ అవగాహన లేక చాలావరకు నష్టపోతున్నారు. కావున వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా రైతులకు శాస్త్రీయ అవగాహన పెంపొందించి, భూసార పరీక్షలు నిర్వహించి ఏయే నేలల్లో ఏయే పంటలు పండించాలో

రైతులకు సూచిస్తారు. ఆ విధంగా పంట కాలనీలుగా రూపొందించాలని కేసీఆర్‌గారు ఆశిస్తున్నారు. పంట మార్పిడి విధానం ద్వారా మంచి పంటలు సాగుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గ్రీన్‌హౌస్ అగ్రికల్చర్‌కు తెలంగాణలో చాలా మంచి అవకాశముంది. గ్రీన్‌హౌస్ అగ్రికల్చర్ పట్ల చాలా మంది రైతులకు అవగాహన లేకపోవడంతో ఆ దిశగా ముందుకెళ్లడం లేదు. గ్రీన్‌హౌస్ అగ్రికల్చర్‌కు ప్రోత్సాహకాలు కల్పించి, సబ్సిడీలు అందించడం జరుగుతుంది.

నిజామాబాద్ జిల్లాలో చెరకు విస్తారంగా సాగు చేస్తున్నందున ఆ జిల్లాలో చెరకు పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పి, చెరకు సాగులో అధికోత్పత్తి సాధించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. నిజామాబాద్ జిల్లాలో పసుపు కూడా విస్తారంగా సాగవుతున్నందున మోతెలో పసుపు పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉద్యాన విశ్వవిద్యాలయం, పశువైద్య విద్యాలయం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలలో రైతులు, పేదలు, బడుగు బలహీనవర్గాలు పాడిపశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లపెంపకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. అటువంటి వారినందరినీ దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

ఇక విద్య విషయానికొస్తే సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. ధనవంతులు తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకు పంపుతున్నారు కానీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం లేదు. ప్రొ.జయశంకర్ గారి సూచన మేరకు కె.జి. నుంచి పి.జి. వరకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. పేద కుటుంబంలోని విద్యార్థి బాగా చదివి విద్యావంతుడై, ఉద్యోగం పొందితే ఆ కుటుంబం బాగుపడుతుంది. దారిద్ర్యం నుంచి సులువుగా బయటకు రావడానికి విద్య ద్వారానే సాధ్యమవుతుంది. నాలుగైదు గ్రామాలకు ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటుచేసి, అన్ని వసతులు కల్పించి సిబిఎస్‌ఈ సిలబస్‌ను ఆంగ్లమాధ్యమంలో బోధించేందుకు, అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడం చాలా అవసరం. కొత్తగా నెలకొల్పిన విశ్వవిద్యాలయాలకు నిధులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆయా విశ్వవిద్యాలయాలకు నిధులను ప్రభుత్వం సమకూరుస్తుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా పాఠ్యాంశాలలో ఎక్కడా తెలంగాణ గురించి పొందుపరచలేదు. తెలంగాణ భౌగోళిక సంస్కృతి, చరిత్రలను పాఠ్యాంశాలలో పొందుపరచాలి. చదివిన చదువుకు సార్థకత

ఉండాలి. పదవతరగతి పాసైన విద్యార్థులకు వృత్తివిద్యా కళాశాలలను స్థాపించి వారిని ఆసక్తి ఉన్న రంగాలలో వారికి శిక్షణ ఇచ్చినచో ప్రయోజనం ఉంటుంది కావున ప్రభుత్వం ఆ దిశగా ప్రయతిస్తుంది. ప్రతి నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించాలి. విద్యాప్రమాణాలను పెంచి విద్యారంగాన్ని పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఆ విధంగా చేసినచో విద్యాభ్యాసం పూర్తయిన తరవాత ఆయా రంగాలలో విద్యార్థులకు ఉద్యోగాలు విరివిగా దొరకుతాయి. ఆ విధంగా ప్రభుత్వం చొరవ తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

వైద్య ఆరోగ్య రంగానికొస్తే వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేదనే విషయం అందరికి తెలుసు. సరైన వైద్యం అందక రోగులు చనిపోతున్నారు. గత ప్రభుత్వాల నిర్వాకం వలన తెలంగాణ ప్రాంతంలో సరైన వైద్య సౌకర్యాలు అందని పరిస్థితి ఉంది. ఆ పరిస్థితిని మార్చేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి యాభై కిలోమీటర్ల పరిధికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సెకండరీ ఆసుపత్రులను 30 పడకలతో, నలుగురు డాక్టర్లతో 24 గంటలు వైద్యం అందించేందుకు ప్రయత్నం చేస్తుంది. అదే విధంగా 104, 108 సేవలను పటిష్టపరచి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రులను చూస్తే వైద్యరంగం ఎంతగా నిర్లక్ష్యానికి గురైందో స్పష్టంగా తెలుస్తుంది. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందే హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి, నిమ్స్ ఆసుపత్రి, టి.బి.ఆసుపత్రి, జచ్చాఖానా ఉన్నాయి. అయినా కూడా తెలంగాణ ప్రాంతానికి సరైన వైద్య సేవలు అందకపోవడానికి గత ప్రభుత్వాలే కారణం. ప్రతి జిల్లాలో నిమ్స్ స్థాయి ఆసుపత్రిని స్థాపించినచో జిల్లా వాసులకు అరవై కిలోమీటర్లలోపే సరైన వైద్యం అందుబాటులోకి వస్తుంది. పాము, తేలుకాటుకు అవసరమైన మందులను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచినచో ప్రజలకు మేలు కలుగుతుంది. ఆర్ఎంపీ, పిఎంపీలకు అవసరమైన శిక్షణ ఇచ్చి గ్రామాలలోని రోగులను సేవలు అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.

ఇంజనీరింగ్ విద్యకు దిగువన పాలిటెక్నిక్ విద్య ఉన్నట్లుగా వైద్య వృత్తికి దిగువన పారామెడికల్ కోర్సులను పటిష్టపరచి గ్రామాలలో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం

కృషి చేస్తుంది. రోగాలు వచ్చిన తర్వాత చికిత్స అందించడం కన్నా, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏ రాష్ట్రానికైనా అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. సంక్షేమం లేనపుడు అభివృద్ధికి అర్థం లేదని మా నాయకుడు చెప్పారు. వచ్చే అయిదేళ్లలో లక్ష కోట్ల రూపాయలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఖర్చు చేసి వారిని దారిద్ర్యరేఖకు ఎగువకు తెచ్చేందుకు మా నాయకుడు కేసీఆర్ నిర్ణయించార్లు.

ఇప్పటివరకు బడుగు బలహీనవర్గాలకు పిట్ట గూళ్ల లాంటి ఇళ్లు నిర్మిస్తున్నారు. వాటి నిర్మాణంలో కూడా చాలా అవినీతి జరుగుతోంది. చాలా గృహాల నిర్మాణం సగంలోనే ఆగిపోయింది. ప్రభుత్వమే బాధ్యత తీసుకొని పేదలకు రెండు బెడ్‌రూంలు, డ్రాయింగ్ రూం, కిచెన్, టాయిలెట్లతో మూడు లక్షల రూపాయలతో 125 గజాలలో ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గ్రామాలలోని పేదలు తెల్ల రేషన్ కార్డు లేకపోవడంతో పింఛన్లు పొందలేక, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వృద్ధాప్య పింఛనుగా గతంలో రూ.70 మాత్రమే ఉండగా దానిని తరవాత రూ.200లకు పెంచారు. ఆ మొత్తం తీసుకోవడానికి గంటల కొలదీ క్యూలలో నిరీక్షించాల్సి వస్తుంది. కొత్త ప్రభుత్వం వృద్ధులకు, బీడీ కార్మికులకు నెలకు రూ.1000ల చొప్పున, వికలాంగులకు రూ.1500 చొప్పున పింఛను అందించాలని నిర్ణయం తీసుకొన్నది.

తెలంగాణ రాష్ట్రసాధన పోరాటంలో తొలి దశలో 1969లో జరిగిన ఉద్యమంలో, 2001 నుంచి మలిదశలో జరిగిన పోరాటంలో ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించినందున వారిని ఆదరించాల్సిన, గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తెలంగాణ ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను మంజూరు చేయడంతోబాటు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వం అందించే సేవలన్నీ ఉద్యోగుల ద్వారా ప్రజలకు అందుతాయి కాబట్టి వారితో సుహృద్భావ, స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుతుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, సేవలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది. ఉద్యోగసంఘాల నాయకులతో సంప్రదించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

తెలంగాణ వారికి ఉద్యోగ నియామకాలలో చాలా అన్యాయం జరిగింది. ఆంధ్ర ఉద్యోగులు ఆ ప్రాంతానికి వెళ్లేలా, తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగులు తెలంగాణకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జీవో నంబరు 36కు విరుద్ధంగా 24,000 మంది ఉద్యోగులు, 610 జీవోకు విరుద్ధంగా 58,972 మంది ఉద్యోగులు అంటే దాదాపుగా 84,000 మంది ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులు తెలంగాణ ప్రాంతంలో పనిచేస్తున్నారని ప్రభుత్వాలే గుర్తించాయి. వారిలో ఇంకా సర్వీసులో ఉన్నవారిని ఆ ప్రాంతానికి పంపడమే గాకుండా, పదవీవిరమణ చేసిన ఉద్యోగుల పింఛను కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే చెల్లించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా ఉద్యోగుల హెల్త్‌కార్డులకు సంబంధించి కూడా ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇంకా ఏర్పడనందున, ప్రభుత్వం వెంటనే దానిని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఆర్టీసీ కార్మికులు కూడా చాలా కష్టాలు ఎదుర్కొని తెలంగాణ ఉద్యమానికి సహకరించారు. వారికి మంచి జీతాలు చెల్లించేందుకు, ఆర్టీసీని నష్టాలనుంచి గట్టెక్కించేందుకు, ప్రభుత్వం నుంచి గ్రాంటు ఇచ్చి కొత్త బస్సులు కొనేందుకు, ప్రభుత్వోద్యోగులకు ఇచ్చినట్లుగా వారికి కూడా ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఈ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంతోబాటు, ఇతర రంగాలలో అసంఘటిత రంగంలో చాలా మంది కార్మికులున్నారు. వారికి కనీస వేతనాలు చెల్లించేందుకు, వైద్య సేవలు, ఇన్సూరెన్స్ సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. షోలాపూర్, భివాండీ, సూరత్, ముంబైలలో కార్మికులుగా పనిచేస్తున్న వారి సంక్షేమం చూసేందుకు, వారి కష్టాలు, సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక సెల్ ఏర్పాటుచేస్తుంది.

ఆటోరిక్షా కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకు వెళ్లదీస్తున్నారు. వారిపై అదనపు పన్ను భారం పడకుండా ఆటోలపై పన్ను మినహాయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి జిల్లాలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుచేసి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొంటుందని తెలియజేస్తున్నాను.

బొగ్గు ఉత్పత్తి చేస్తేనే విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. సింగరేణి కార్మికులు 40 రోజులపాటు ఉత్పత్తి నిలిపివేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

12.20 ప. సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారు. పవర్ ఉత్పత్తికి బొగ్గు చాలా అవసరం. గతంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఎన్ని ఉద్యమాలు జరిగినా అంతో, ఇంతో బొగ్గు ఉత్పత్తి జరిగేది. కానీ తెలంగాణ ఉద్యమంలో ఒక్క పెళ్ళ కూడా బొగ్గు ఉత్పత్తి కాకుండా, అందరు కార్మికులు తెలంగాణ ఉద్యమంలో

పాల్గొన్నారు. ఈ ఉద్యమం కారణంగా పవర్ ఉత్పత్తి నిలిచిపోయి, మొత్తం సౌత్ ఇండియా అంతా కూడా పవర్ షార్టేజ్ వచ్చింది. ఆ కారణంగా సౌత్ ఇండియా అంతా కూడా తెలంగాణ ఉద్యమం గురించి తెలిసింది. కాబట్టి సింగరేణి కార్మికులందరికీ కూడా తెలంగాణ ఇంక్రిమెంటును ఇవ్వాలని శ్రీ కె.సి.ఆర్.గారు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా డిపెండెంట్ ఉద్యోగాల పునరుద్ధరణ చేయుటకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఈ సందర్భంగా నేను మీకు తెలియ జేసుకుంటున్నాను. సింగరేణి కాలనీల్లో మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యశాలలను ఏర్పాటు చేయడం, మరింత పవర్ ఉత్పత్తి కొరకు కొత్తగా భూగర్భ గనులను తవ్వడం వంటి వాటికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలియజేసుకుంటున్నాను.

చిన్న తరహా పరిశ్రమలు, ఇండస్ట్రీస్ రావాల్సిన అవసరం ఉంది కాబట్టి పాలెం నగర్ నుండి మణుగూరు వరకూ గల మొత్తం ఏరియాని ఒక కోల్ బెల్ట్ కారిడార్‌గా, ఇండస్ట్రియల్ కారిడార్‌గా చేయడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం కట్టుబడి ఉందని నేను తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు లేక చాలా మంది ప్రజలు ఇతర దేశాలకు వెళ్ళడం జరిగింది. అందుకని ఇతర దేశాల్లో ముఖ్యంగా గల్ఫ్, ఆఫ్రికా దేశాలకు వెళ్ళిన చాలా మంది యువకులకు, చాలా రకాల సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకని ప్రవాస భారతీయులకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికై ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని నేను తెలియజేస్తున్నాను. విద్య, వైద్య రంగాలలో ఎన్.ఆర్.ఐ. పెట్టుబడులకు అవకాశం కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకాలు కూడా కల్పిస్తారు. గల్ఫ్ ఉద్యోగుల కొరకు ప్రత్యేక విభాగాన్ని నిర్మిస్తారు.

అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో గత మూడువేల సంవత్సరాల నుంచి నిర్మితమై ఉన్న చారిత్రక కట్టడాలు ఎన్నో ఉన్నాయి. వాటి గురించి సీమాంధ్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అటువంటి చారిత్రక కట్టడాల పరిరక్షణకు కట్టుబడి వుందని తెలియ జేసుకుంటున్నాను. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహి వంశస్థుల కట్టడాలు చాలా వున్నాయి. వాటన్నింటిని అధ్యయనం చేసి వాటన్నింటినీ పర్యాటక ప్రాంతాలుగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి ప్రోత్సహించడం జరుగుతుంది. గోల్కొండ కోట గాని, చార్మినార్ గానీ, వేయిస్తంభాల గుడి గానీ, రామప్ప దేవాలయం గానీ, వరంగల్ కోట వంటి వాటికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా చేయుటకు ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేస్తున్నాను. వచ్చే ఐదేళ్ళలో వెయ్యి కోట్ల రూపాయలు ఈ పర్యాటక రంగంలో మౌలిక వసతులు కల్పించుటకై ఖర్చు

చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని మీకందరకు తెలియ జేసుకుంటున్నాను. ప్రతి జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి కొరకు ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగం ద్వారా చాలా మందికి ఉపాధి కల్పించే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజు వ్యవసాయం తరువాత ప్రధానంగా ముఖ్యమైనది పరిశ్రమల రంగం. తెలంగాణ ప్రాంతంలోని పరిశ్రమల రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కరెంట్ సరిపడా లేకపోవడం ఒక నిర్లక్ష్యం. పరిశ్రమలకు ఏదైనా సిక్‌నెస్ వస్తే వాటిని నిర్లక్ష్యం చేసి పట్టించుకోకపోవడం వలన చాలా మంది పరిశ్రమలను మూసివేయడం, కొత్త వారు కూడా పరిశ్రమల రంగానికి రాకపోవడం జరుగుతోంది. అందుకే ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం పరిశ్రమలకు నిరంతరాయంగా కరెంట్‌ను ఇవ్వడానికి శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ఈనాడు పరిశ్రమల అనుమతులను కూడా సింగిల్ విండో ద్వారా అందుబాటులోనికి తెచ్చి, ఎటువంటి కరప్షన్ లేకుండా చూడడం, అదేవిధంగా మూత పడ్డ పరిశ్రమలను మనం ఎన్నో చూస్తూనే వున్నాం. ఈ సీమాంధ్ర పాలకులు రాకముందు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం రాకముందు కూడా చాలా పరిశ్రమలు ఉన్నాయి. అజంజాహి మిల్స్, ఆల్విన్, ప్రాగాటూల్స్, ఆస్‌బెస్టాస్, డెక్కన్ కాటన్ ఫ్యాక్టరీ, గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ, ఐడిపిఎల్ వంటి చాలా పరిశ్రమలు గత అరవై సంవత్సరాల సీమాంధ్ర పాలనలో మూతపడ్డాయి. చాలా మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఈ తెలంగాణ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వాటినన్నింటిని పునరుద్ధరించడం గానీ, ప్రత్యామ్నాయం చూపడానికి గానీ కృతనిశ్చయంతో ఉంది. ముఖ్యంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ సౌత్ ఏసియాలోనే అత్యంత పేరు గాంచినది. అటువంటి దానికి కూడా ఆంధ్ర ప్రాంతం వారిని అధికారులుగా పెట్టి దానిని మూసివేసి, నామమాత్రంగా వారికి కావలసిన అక్నాలెడ్జ్‌మెంట్‌లు తీసుకున్న సంగతులు కూడా మీకందరకు తెలుసు. ఇటువంటి అన్ని విషయాలలో కూడా ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

అదే విధంగా కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి సహకారం, తెలంగాణ నిరుద్యోగ యువతీ, యువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణనివ్వడం ద్వారా, వారు పరిశ్రమలను నెలకొల్పేందుకు లేదా వారు పరిశ్రమలలో పనిచేసేందుకు వీలుగా ఉపాధి

మార్గాలకు సహకారం అందించడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం కట్టుబడివుందన్న విషయాన్ని తెలియజేసుకుంటున్నాను. అంతర్జాతీయ పెట్టుబడులు తేవడానికి ప్రోత్సహించడం, ఐ.టి. ఉద్యోగుల సంక్షేమం, ఐ.టి.రంగం అభివృద్ధి కొరకు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి పెద్దయెత్తున ఇండస్ట్రియల్ గ్రోత్ కొరకు ప్రయత్నాలు జరుగుతున్న విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను.

గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ వ్యవస్థ మనకు చాలా ముఖ్యం. ఈరోజు పంచాయితీరాజ్ వ్యవస్థకు పూర్తి హక్కులు ఇవ్వడం లేదు. మన భారత రాజ్యాంగం 73వ సవరణ ప్రకారం వారికి ఇవ్వవలసిన హక్కులను వారికి బదలాయించేందుకు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం బాధ్యతను తీసుకుంటుంది. అదేవిధంగా ప్రతీ గ్రామంలో ఒక డంపింగ్ యార్డ్, సత్వర మౌలిక సదుపాయాలు, రోడ్లు, రహదారులు లేక దుర్భరమైన పరిస్థితుల్లో గ్రామాలున్నాయి. అటువంటి ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని తెలియజేసుకుంటున్నాం. అదేవిధంగా ప్రతి గ్రామం నుండి మండల హెడ్‌క్వార్టర్ దాకా తారురోడ్డు ద్వారా కనెక్టివిటీ, ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైట్‌లు వంటి మౌలిక వసతులు కల్పించడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం పనిచేస్తుందని తెలియ జేసుకుంటున్నాం. అలాగే ప్రతి ఇంటికి ఒక చెట్టు, ప్రతి ఇంటికి ఒక టాయ్‌లెట్ వంటి సౌకర్యాలు పల్లెల్లో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఈ పనులన్నీ చేయించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియు జేసుకుంటుంన్నాం.

దాదాపు 40శాతం మంది ప్రజలు పట్టణాలల్లో నివశిస్తున్నారు, వారు క్రమేపి 50శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. పూర్వం గ్రామాల నుంచి పట్టణాలకు పనికోసం వచ్చేవారు. కానీ ఈరోజు పట్టణాల నుంచి గ్రామాలకు పనికోసం ఆటోలలో వెళ్ళడం మనం చూడవచ్చు. అటువంటి పరిస్థితుల్లో పట్టణాల్లో ఉపాధి కల్పించే అవకాశాలను స్టడీ చేసి, పట్టణాల్లో ఉన్న యువతకు ట్రైనింగ్ ఇచ్చి, వారికి కూడా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియ జేసుకుంటున్నాను. రాజ్యాంగంలోని 74వ సవరణ ప్రకారం కార్పొరేషన్ నుండి మునిసిపాలిటీలకు అధికారాల బదలాయింపు, జిల్లా కేంద్రాలకు రింగు రోడ్లు, హైదరాబాద్ – జిల్లాకేంద్రాల మధ్య నాలుగు లైన్ల రోడ్లు వేసి కనెక్టివిటీ పెంచడం, అన్ని పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అదేవిధంగా కొత్త లే అవుట్స్‌కు

కంపల్సరీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం పెడితేనే అప్రూవల్ ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియ జేసుకుంటున్నాను.

అదే విధంగా నీటి వనరులున్నప్పటికీ, నీటి ప్రాజెక్టులు లేనందువల్ల నీరు భూమిలోనికి చాలా క్రిందకు పోయి, ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా గల నీరు లభించండం వల్ల వ్యాధులు వస్తున్నాయి. కాబట్టి, ఫ్లోరైడ్ ప్రాంతాలన్నింటికీ కూడా మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియ జేసుకుంటున్నాను.

అదేవిధంగా ఆలయాల్లో చూసినట్లైతే ఆంధ్ర జులుం కొనసాగుతోంది. ఆలయాల్లో ఆంధ్ర జులుం తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియ జేసుకుంటున్నాను.

హైదరాబాద్‌ను ఒక విశ్వ నగరంగా మార్చడం అనే ఒక ప్రిస్టేజియస్ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం చేపడుతుంది. లండన్‌కు థేమ్స్ నది ఉన్నట్లుగా, ఢిల్లీకి యమునా నది ఉన్నట్లుగా హైదరాబాద్‌కు మూసీ నది ఉంది. కానీ ఈ రోజు మూసీనదికి వచ్చే డ్రైనేజ్ మరియు ఇతర వ్యర్థాల వల్ల దుర్గంధంతో నిండి, దోమలతో నిండి ఉంది. మూసీనది వల్ల ప్రక్కనున్నటువంటి ప్రజలు ఇబ్బందులు పడుతూ, అసహ్యంగా తయారై ఉంది. ఈ మూసీనదికి పునరుజ్జీవనం తీసుకువచ్చే దిశగా ప్రణాళికలను ఈ ప్రభుత్వం చేపడుతున్నది. హైదరాబాద్ నగరాన్ని సుందరీకరించడం గానీ, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌ని ఏర్పాటు చేయడం గానీ, ఓపెన్ డ్రైనేజ్ సిస్టంలో దుర్గంధం రాకుండా ఉండేందుకు నూతన పద్ధతిలో డ్రెయిన్స్ పెట్టివాటిని పరిశుభ్రంగా ఉంచడం, 100 కి.మీ. లోపల శాటిలైట్ టౌన్‌షిప్ తయారు చేయాలని చూస్తున్నాము. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఔటర్ రింగ్‌రోడ్‌ను త్వరగా పూర్తిచేసి, దీనికి 60కి.మీ. ఆవల మరొక ఔటర్ రింగ్‌రోడ్‌ను నిర్మించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలకు 24 గంటల పాటు కరెంటు, నీళ్ళు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియ జేసుకుంటున్నాను.

నగరంలో పూడిపోయిన చెరువులను పునరుద్ధరించడం, నగరంలో కాలుష్యాన్ని నియంత్రించడం, మురికివాడల్లో మౌలిక సదుపాయాలు, నగరంలో మరో విమానాశ్రయం వంటివి చేపడుతూ ఈ నగరాన్ని ఒక క్లాస్ సిటీగా చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియ జేసుకుంటున్నాను.

నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ హైదరాబాద్ రాజధాని గురించి మహాత్మా గాంధీ గారు గంగ, యమునల తహజీబ్‌గా వర్ణించారు. ఎందుకంటే ఇక్కడ కులాలకు,

మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా మార్వాడీలు, గుజరాతీలు, సిక్కులు మొదలైనవారు అన్ని ప్రాంతాల నుండి కొన్ని వందల సంవత్సరాల క్రితం ఇక్కడకు వచ్చి సెటిల్ అయినారు. ఇప్పటికి కూడా వారంతా మనతో ఒక కుటుంబంలా కలిసి మెలిసి ఉండటాన్ని మహాత్మాగాంధీ గారు గంగా-యమునల తహజీబ్‌గా వర్ణించడం జరిగింది. అటువంటి కాస్మోపాలిటన్ సిటీగా పేరొందిన ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందాల్సి వుంది. గత ప్రభుత్వాలన్నీ కూడా ఇక్కడున్నటువంటి భూములను ఆక్రమించడం, వారి అనునూయులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టడం, రియల్ ఎస్టేట్ దందాగా మార్చడం వంటి ఎన్నో రకాలుగా కష్టనష్టాలకు గురిచేసినప్పటికీ, రానున్న రోజుల్లో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి, వరల్డ్ సిటీగా, విశ్వనగరంగా అభివృద్ధి చేయడానికి కృషిచేస్తాం.

ఐటిఐఆర్ రంగం వస్తోంది. ఈ రంగంలో దాదాపు రెండు వేల పందొమ్మిది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి వచ్చే అవకాశాం ఉంది. 50 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా అభివృద్ధి చెందే ఈ పట్టణాన్ని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తూ, ఈ తీర్మానానికి అందరు శాసనసభ్యులు సహకరించాల్సిందిగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. జై తెలంగాణ.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల కలను నిజం చేస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినటువంటి మా నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారికి మొట్టమొదటగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజు మనం ఈ తెలంగాణ తొలి శాసనసభలో కొలువు తీరినామంటే కారణం, మా నాయకురాలు సోనియాగాంధీ గారు. ఆమె స్థానంలో మరెవరున్నా, ఈ తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని నేను భావిస్తున్నాను అధ్యక్షా. ఒక తల్లిగా, పిల్లలను పోగొట్టుకున్న తల్లుల కడుపుకోతను, యువత బలిదానాలకు చలించినటువంటి మా నాయకురాలు సోనియాగాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారు. ఈరోజు యువత త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షా. సోనియా గాంధీ గారూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా, టి.ఆర్.ఎస్.పార్టీ ఇచ్చినటువంటి హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు టి.ఆర్.ఎస్. పార్టీని గెలిపించారు. మరి ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగం, టి.ఆర్.ఎస్.పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోనో లేదా టి.ఆర్.ఎస్.పార్టీ పాంఫ్లెట్‌నో చదివినట్లుంది. ఎన్నికల సందర్భంగా అనేక హామీలిచ్చినప్పటికీ, గవర్నర్ గారి

ప్రసంగంలో ఎక్కడ కూడా క్లారిటీ కనిపించలేదు. తెలంగాణ రాష్ట్రసాధనలో తెలంగాణ అమర వీరుల త్యాగం చాలా గొప్పది. ఆ అమర వీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం, ఇళ్ళు, ఉచిత విద్య వంటివి ఇవ్వడంతోపాటు, వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి, వారికి పెన్షన్లు ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ ఆ ప్రస్థావన ఈ ప్రసంగంలో లేదు అధ్యక్షా. తెలంగాణ అమర వీరులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు పెన్షన్లు ఇవ్వాల్సిన అవసరమున్నదని మేము కోరుతున్నాము. అంతేకాకుండా సంక్షేమానికి రు.1లక్షకోట్లు కేటాయిస్తామనీ, ఎస్.సి.లకు రు.50వేల కోట్లు కేటాయిస్తామని, ఎస్సిలకు, ఎస్టిలకు, బిసిలకు, సామాజికంగా వెనుకబడిన ఇతర పేద వర్గాలకు సంబంధించి కూడా ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు. ప్రసంగంలో ఆ ప్రస్థావనా లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు పరిచాము అధ్యక్షా. మరి ఈ సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తారా, లేదా వాటికి ఏమైనా మార్పులు చేసి అమలు చేస్తారా అనేటటువంటి విషయంలో ఈ ప్రసంగంలో ఎలాంటి స్పష్టత లేదు. ఎస్సి, ఎస్టిలకు సంబంధించి, కాంగ్రెస్ ప్రభుత్వం సబ్‌ప్లాన్ ద్వారా చట్టాన్ని తీసుకువచ్చింది. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి వారి జనాభా ప్రాతిపదికన, వారికి నిధులను కేటాయిస్తూ, ఆ నిధులను వారి సంక్షేమానికే, వారి అభివృద్ధికే ఉపయోగించే విధంగా ఇదే అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చింది. మరి ఆ సబ్‌ప్లాన్ చట్టంలో సూచించిన మేరకే నిధులను వినియోగిస్తారా? లేదా మరేవిధమైన ఆలోచన ఏమైనా ఉందా అనే విషయం కూడా స్పష్టం చేయాల్సి ఉంది అధ్యక్షా. అదే విధంగా ఎస్టిలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్థామని చెప్పడం జరిగింది. అదేవిధంగా చెంచులను, వాల్మీకి బోయలను కూడా ఎస్టిలుగా గుర్తిస్తామని చెప్పడం జరిగింది. అంటే వారి కేటగిరిని ఎస్టిలుగా మారుస్తారని చెప్పడం జరిగింది. మరి వారిని ఎప్పటిలోగా గుర్తిస్తారు? వారికి ఎప్పటి నుండి రిజర్వేషన్లు వర్తిస్తాయి? విద్యలో గానీ, ఉద్యోగాల్లో గానీ వారి ఎప్పటినుంచి ఈ రిజర్వేషన్లు వర్తిస్తాయనేటువంటి విషయం కూడా స్పష్టంగా చెప్పాల్సినటువంటి అవసరం ఉంది అధ్యక్షా. అదే విధంగా లంబాడి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా గుర్తిస్తామని చెప్పడం జరిగింది అధ్యక్షా. ఎప్పటిలోగా చేస్తారు? వెంటనే చేస్తారా లేక మళ్ళీ గ్రామ పంచాయితీ ఎలక్షన్‌లు వచ్చేనాటికి చేస్తారా? అదికుడా స్పష్టం చేయాల్సి ఉంది. అదేవిధంగా మైనారిటీలకు

కూడా 12శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. మరి ఎప్పటిలోగా వారికి ఆ రిజర్వేషన్లు కల్పిస్తారు? మరి వాళ్ళకి ఎప్పటిలోగా విద్యలో, ఉద్యోగాల్లో 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు? అనేటువంటి విషయాన్ని తెలపాల్సి ఉంది. సంక్షేమం విషయంలో అధ్యక్షా, ఈరోజు పెన్షన్లు గానీ, రేషన్ కార్డులు గానీ, ఇండ్లు గానీ, పిల్లలకు ఉచితంగా విద్య గానీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ గానీ కొనసాగుతున్నాయి అధ్యక్షా. రేషన్ కార్డ్స్ రాని వారు ఇంకా ఉన్నారని కొంతమంది సభ్యులు చెప్పడం జరిగింది. అటువంటి వారికి ఏ విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తారు? పెన్షన్స్, ఇల్లు కావాలన్నా, ఫీజు రీఇంబర్స్‌మెంట్ పొందాలన్నా, సంక్షేమ పథకాలు పొందాలన్నా రేషన్ కార్డ్ ప్రమాణంగా ఉంది.

12.40 మ. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్లను రూ.70ల నుండి రూ.200లకు పెంచడం జరిగింది. అంతకు ముందు ఊరికి పదో, ఇరవయ్యో గా ఉన్నటువంటి పెన్షన్లు కూడా ఆరు నెలలకోమారు ఇచ్చే పరిస్థితి ఉండేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, పెన్షన్లను రూ.200లకు పెంచడమే కాకుండా, అర్హులైన వారందరికీ పెన్షన్లు వచ్చే విధంగా చేసింది. పెన్షన్ల కోసం ఎప్పటికప్పుడు దరఖాస్తు చేసుకునే విధంగా కార్యక్రమం చేపట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మరి ఇప్పుడు వృద్ధులకు పెన్షన్ వెయ్యి రుపాయలు, వికలాంగులకు రూ.1500లుగా చేస్తామని చెప్పారు. అదేవిధంగా అనాధలకు పెన్షన్స్ ఇస్తామన్నారు. అనాధలు అంటే వితంతువులతోపాటు, ఏ దిక్కూ లేనటువంటి వారు అని నేను భావిస్తున్నాను అధ్యక్షా. భర్తలు వదిలేసిన మహిళలు కూడా గ్రామాల్లో చాలా మంది ఉన్నారు. మరి వారు వితంతువుల క్రిందకు రారు. వారిని కూడా నేను అనాధలుగా భావిస్తున్నాను. చేనేత కార్మికుల గురించి గానీ, గీత కార్మికుల గురించి గానీ దీనిలో మెన్షన్ చేయలేదు. బీడీ కార్మికులకు పెన్షన్ గురించి మాత్రం దీనిలో మెన్షన్ చేయడం జరిగింది. పెన్షన్‌ల విషయంలో ఉన్న గైడ్‌లైన్స్ ఏమిటి? ఏవిధంగా ఎంపిక చేస్తారు? ఇప్పుడు పెన్షన్లు తీసుకుంటున్న వారికందరికీ దీనిని వర్తింపచేస్తారా? లేదా. దీనిలో ఏమైనా కండిషన్స్ పెడతారా? అనేటువంటి విషయాలు కూడా తెలియజేయాల్సిన అవసరం ఉంది.

హౌసింగ్ విషయానికొస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం చాలా పెద్దయెత్తున హౌసింగ్ ప్రోగ్రాంను చేపట్టింది. ఇప్పటికే చాలామంది ఇళ్ళు కూడా కట్టుకున్నారు. ఇంకా చాలా మందికి ఇళ్ళు శాంక్షన్ అయ్యి, డబ్బులు రిలీజ్‌కాని పరిస్థితిలో ఉన్నారు. ఈ మూడులక్షల రూపాయల

ఇల్లు అనేది, ఇప్పటికే కట్టుకుంటూ, మధ్యలో నిర్మాణం ఆగిపోయిన వారికి కూడా వర్తిస్తుందా? అనే విషయం కూడా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఈ మూడులక్షల రూపాయల ఇల్లు అనే దానికి ఉన్న గైడ్‌లైన్స్ ఏమిటి? వారి వారి రేషన్ కార్డులో నమోదు కాబడిన విధంగా, ఇప్పటి వరకు ఇల్లు లేని వారికి ఈ పథకం వర్తింస్తుందా? మరేమైనా పద్ధతిలో అర్హులను ఎంపిక చేస్తారా? అనే విషయంలో కూడా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా విద్య విషయంలో, కేజి నుండి పీజి వరకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పడం జరిగింది. అంటే ఏ స్కూల్లో అయినా కూడా దాని ఫీజును ప్రభుత్వమే భరించి విద్యను అందిస్తుందా? లేదా. దీనికేమైనా కండిషన్స్ ఉన్నాయా? అనే విషయం కూడా తెలపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్‌సి సిలబస్ లేదు. కేవలం ప్రైవేట్ స్కూల్స్‌లో మాత్రమే సిబిఎస్‌సి సిలబస్ ఉంది. మరి పేద పిల్లలందరికీ ఈ విద్యను ఆయా పాఠశాలల్లో చేర్చి అందిస్తారా? అన్న విషయం కూడా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి. కాబట్టి, బీద పిల్లలకు అందరికీ, ఈ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, తెలంగాణ ప్రాంతంలో విద్య విషయంగా బాగా వెనుకబడినటువంటి జిల్లాలు ఎన్నో ఉన్నాయి. అనేక గ్రామాల్లో చదువుకు దూరంగా ఉన్న బిడ్డలు ఎందరో ఉన్నారు. అలా చదువుకు దూరంగా ఉన్న పిల్లలందర్నీ గుర్తించి, వెంటనే పాఠశాలల్లో చేర్పించి, బోర్డింగ్ స్కూళ్ళలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎనలేని పాత్ర పోషించిన జర్నలిస్టులకు పది కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. వీరికి కూడా 2–బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వడం జరుగుతుందని టి.ఆర్.ఎస్.పార్టీ చెప్పడం జరిగింది. కానీ ఆ విషయాన్ని దీనిలో పొందుపరచలేదు.

ఈరోజు దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మరి వారి రక్షణ కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా ఎంతో మంది మహిళలు ఐటి రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు చేస్తున్నారు. వారు అర్ధరాత్రుల్లో, తెల్లవారు ఝామున ఉద్యోగాల నుండి ఇళ్ళకు వెళ్ళాల్సివుంటోంది. కాబట్టి వారికి రక్షణ కొరకు ప్రత్యేకంగా చట్టాలను రూపొందించడమే కాకుండా, వారు ఇంటినుండి ఉద్యోగానికి పోయినప్పుడు గానీ, ఉద్యోగం నుండి ఇంటికి పోయేప్పుడు గానీ ఏవిధమైనటువంటి రక్షణ కల్పించాలి అన్న విషయమై ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా మహిళా

సాధికారత అని మాట్లాడుకుంటున్న ఈ పరిస్థితుల్లో, మహిళల స్వయం సహాయక సంఘాల గురించి ఎటువంటి ప్రస్తావన లేదు. ఈరోజు ప్రతి గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున సంఘాలు ఏర్పాటు చేసుకొని, పెద్ద ఎత్తున పొదుపు కార్యక్రమాలు చేసుకొని, బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా రుణాలు పొంది, చక్కగా పొదుపు చేసుకుంటున్న సంఘాలకు తెలంగాణ ప్రభుత్వంలో ఏవిధమైన సహాయ, సహకారాలు అందిస్తుందోననే విషయంలో స్పష్టత లేదు. ఒక్కో సంఘానికి ఐదు లక్షల రూపాయలకు మించి రుణాలు ఇవ్వడంలేదు. కాబట్టి ఒక్కో సంఘంలోని ప్రతీ మహిళకు ఒక లక్ష రూపాయలు చొప్పున రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

అదేవిధంగా రైతు రుణ మాఫీ విషయం ఈరోజు పెద్ద చర్చ అయిపోయింది. ఎన్నికల సందర్భంలో లక్ష రూపాయల వరకు ఉన్న రైతు రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని టి.ఆర్.ఎస్. పార్టీ చెప్పింది. కానీ ఈనాడు 2013-14 సంవత్సరంలో తీసుకున్న రుణాలకు మాత్రమే మాఫీ వర్తిస్తుందని చెప్పినందున రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ రైతులందరూ ఆత్మాభిమానం ఉన్నవారే. గడచిన నాలుగు సంవత్సరాలుగా వర్షాలు పడక కొన్ని ప్రాంతాల్లో, మరి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అతిగా పడి చేతికి వచ్చిన పంట పాడైపోగా వారు రుణాలు కట్టలేనటువంటి సందర్భంలోనే వారికి రుణాలు మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు వారికి పావలా వడ్డీకే రుణాలు ఇప్పించింది. వడ్డీలేని రుణాలు ఇప్పించింది. అయినప్పటికీ వారు కట్టలేకపోయారంటే వారి యొక్క దీన పరిస్థితే దీనికి కారణమని గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆ పరిస్థితుల్లో వారుండబట్టే, లక్షరూపాయల రుణ మాఫీ అని టి.ఆర్.ఎస్. పార్టీ ఇచ్చిన హామీ వల్ల తమ రుణాలు మాఫీ అవుతాయని భావించే వారు టి.ఆర్.ఎస్.పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు. అందువల్ల రుణాలన్నింటినీ మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎలాంటి కండిషన్ లేకుండా... వ్యవసాయం కోసం గోల్డ్‌లోన్ తీసుకొని ఉంటే, లోన్ ఇచ్చేప్పుడు దేనికోసం లోన్ ఇస్తున్నారో స్పష్టంగా నోట్ చేయబడి ఉంటుంది. కాబట్టి వ్యవసాయం కోసం దేన్ని తాకట్టు పెట్టి తీసుకున్నా ఆ రుణాలన్నింటినీ కూడా మాఫీ చేయాలని నేను కోరుతున్నాను. ఈరోజు ముప్పైమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు మనం పత్రికల్లో చూడడం జరిగింది. ఇది చాలా చింతించాల్సిన విషయం అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం జూన్ రెండవ తేదీన ఆవిర్భవించింది. మనమందరం ఒక ప్రక్క పండగ చేసుకుంటున్నాం. ఈ సంబరాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం ఊహించనటువంటి పరిణామం. కాబట్టి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ,

రైతులందరికీ ఒక నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉంది. అన్ని రుణాలను మాఫీ చేయాలని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ఎరువులు సక్రమంగా రైతులందరికీ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సాధారణంగా సీజన్లో ఎరువులు, విత్తనాలు సరిగ్గా దొరకని పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితులు రాకుండా వెంటనే దానిపైన కూడా దృష్టిసారించాలని నేను కోరుతున్నాను.

కోళ్ళ పరిశ్రమలు మూడింట ఒకవంతు మన తెలంగాణాలోనే ఉన్నాయని చెప్పడానికి గర్వపడుతున్నామని దీనిలో మెన్షన్ చేశారు. ఈ పరిశ్రమలను ప్రోత్సహిస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషించదగ్గ విషయం. కానీ ఈ కోళ్ళపరిశ్రమలను స్థాపించి, బ్యాంకుల్లో లోన్లు తీసుకుని, బ్యాంకులను ముంచిన వారు కూడా ఉన్నారు. అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలనీ, నిజమైన రైతు యాభై వేలో, లక్ష రూపాయలో లోను కావాలని బ్యాంకులకు వెళితే, చాలా రకాల కండిషన్లు పెడతారు. కానీ కోళ్ళపరిశ్రమ పేరుతో కోట్ల రూపాయలు లోన్లు తీసుకునే వారికి ఎటువంటి కండిషన్లు లేవా అని అడుగుతున్నాను అధ్యక్షా. అటువంటి పరిశ్రమలు కేవలం షెడ్లు వేసే వరకే ఉంటున్నాయి. తరువాత లోపల ఏమీ కనబడడం లేదు. కాబట్టి వీటన్నింటి పైన కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టుల విషయానికొస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో, తెలంగాణాలో ఇదివరకే చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసే చర్యలు చేపట్టాలని మంత్రివర్యులు శ్రీ హరీష్ రావు గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. పాలమూరు జిల్లాలో ఉన్న నాలుగు ప్రాజెక్టుల గురించి ముందుగానే మంత్రిగారికి లిస్టు ఇవ్వడం జరిగింది. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని, వాటిని వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వవుంచగలిగాం. ఇంకా కెనాల్స్ వర్క్స్ జరుగుతూ వున్నాయి. కాబట్టివాటన్నింటినీ త్వరగా పూర్తి చేయించి, అందరు రైతులకు, అన్ని ఎకరాలకూ నీరు ఒక సంవత్సరంలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. అదేవిధంగా త్రాగునీటి ప్రాజెక్టులకు ఎక్కడైతే నిధులు అవసరమున్నాయో, ఎక్కడైతే నీళ్ళ అవసరమున్నదో వాటికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయించి, త్వరగా పూర్తిచేయించాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా ★నా ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద పెద్ద భూభాగాలకు సాగుచేయడానికి, హైదరాబాద్‌కు త్రాగునీటిని సరఫరా చేయడానికి అవసరంగా, అదనంగా రంగారెడ్డి జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి, పాలమూరు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదిస్తున్నద★ని తెలపడం జరిగింది. ఈ పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని, మహబూబ్‌నగర్ జిల్లాలోని దాదాపు ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్ళందించే పథకం. దీనికి ఇప్పటికే టెండర్లు అయినాయి. కాబట్టి వెంటనే ఈ ప్రాజెక్టును చేపట్టాలని, ఎప్పుడు చేపడతారో? ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కూడా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో కొడంగల్, నారాయణ్‌పేట, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ వంటి ప్రాంతాల్లో కుంటలు గానీ, చెరువులు గానీ లేనటువంటి పరిస్థితి ఉంది. ఈ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం కరువును ఎదుర్కొంటూ ప్రజలు వలసలు పోతున్నటువంటి పరిస్థితి ఉంది. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టి ఈ కరువు జిల్లాయైన మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలంగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు నెట్టెంపాడు గానీ, కల్వకుర్తి గానీ, భీమా గానీ, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు గానీ పూర్తయి దాదాపు ఎనిమిదిన్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందుతున్నాయి. మరి ఇప్పుడు ఈ పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తయితే దాదాపు ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందుతాయి. పాలమూరు జిల్లా ఎడారి జిల్లా. దానిని సస్యశ్యామలం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు ప్రాజెక్టులు చేపట్టి, వాటిని పూర్తి చేసే దశలో ఉన్నందున, వాటిని వెంటనే పూర్తి చేసి, ఈ పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని కూడా వెంటనే చేపట్టాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

మహబూబ్‌నగర్‌లోని గుర్రంగడ్డ నుంచి, వరంగల్ జిల్లాలోని పాకాల చెరువు వరకు పారుతున్న జూరాల–పాకాల గురుత్వాకర్షణ జలాలు మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల గుండా ప్రవహిస్తూ ఈ ప్రాంతాలను సాగుచేయడానికి సహాయపడతాయని చెప్పారు. గుర్రంగడ్డ అనేది ఒక ఐలాండ్. ఇది గద్వాల్‌లో ఉంది. కె.సి.ఆర్.గారు గద్వాల్‌లో జరిగిన సభలో గుర్రంగడ్డ దగ్గర ఒక బ్యారేజ్ నిర్మిస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయంలో మాకు స్పష్టత లేదు. గుర్రంగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మిస్తే మా నడిగడ్డ ప్రాంతం మునిగిపోతుంది. ఎందుకంటే ఇప్పటికే నడిగడ్డ ప్రాంతం తీవ్రమైనటువంటి అన్యాయానికి గురైంది. గద్వాల్, ఆలంపూర్ నియోజకవర్గాలు నడిగడ్డగా పిలువబడతాయి. తుంగభద్ర–కృష్ణా నదుల

మధ్యనున్నటువంటి ఈ నడిగడ్డ ప్రాంతమైన గద్వాల్, ఆలంపూర్ నియోజకవర్గాలు ఒకప్పుడు హైదరాబాద్ స్టేట్‌లో రాయపూర్ జిల్లాలో ఉన్నాయి. తెలుగుభాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు, తెలుగు భాషమాట్లాడే ఈ రెండు నియోజకవర్గాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం జరిగింది. రాయపూర్ జిల్లా నుండి వేరుపడిన తరువాత ఈ ప్రాంతాలు చాలా నష్టాలని ఎదుర్కొన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు కట్టినప్పుడు ఆలంపూర్ జిల్లాలో చాలా గ్రామాలు ముంపునకు గురైనాయి. జూరాల ప్రాజెక్టు కట్టినప్పుడు అనేక గ్రామాలు ముంపుకు గురైనాయి. మళ్ళీ ఇప్పుడు గుర్రంగడ్డ ప్రాజెక్టు కడితే మేమెవ్వరం మిగలం. మరి మా(నడిగడ్డ ప్రాంతం)మీద కోపం ఉందా...ఏమో తెలియడంలేదు. గుర్రంగడ్డ నుండి జూరాల-పాకాల.... ప్రవహిస్తున్నది అంటున్నారు. మాకు తెలిసి అటువంటి ప్రవాహం ఏమీ లేదు అధ్యక్షా. ఏదైనా భవిష్యత్తులో అటువంటి ప్రవాహం చేయదలచుకున్నారేమో మాకుతెలియడంలేదు అధ్యక్షా.

అధ్యక్షా, పవర్ విషయానికి వస్తే, తెలంగాణ ప్రాంతంలో విద్యుత్‌కు తీవ్రమైనటువంటి కొరతఉన్నదన్న విషయం తెలిసినదే. తెలంగాణ బిల్లులో కూడా నాలుగువేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఎన్‌టిపిసి ద్వారా కేంద్రప్రభుత్వమే చేపడుతుందని కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది అధ్యక్షా. ఈ నాలుగువేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటును త్వరగా చేయుటకు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఈ థర్మల్ పవర్ కేంద్రానికి ఇదివరకే తెలంగాణ బిల్లు సందర్భంగా జీఓఎం కు, గద్వాల్ నియోజకవర్గంలోని గట్టు, ధరూర్ మండలాల ప్రాంతంలో ల్యాండ్‌మేము ఐడెంటిఫై చేసి గతంలోనే పంపించినటువంటి సందర్భంగా, ఆ ల్యాండ్ సూటబుల్ అవుతుందని, వెనుకబడినటువంటి ఆ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు కావలసిన అన్ని మౌలికవసతులు అక్కడ ఉన్నాయని, జూరాల ప్రాజెక్టు దగ్గరగా ఉండడం వల్ల, నీటి వసతికి కూడా ఇబ్బంది ఉండదని, అదేవిధంగా రైల్వే లైను పూర్తయి, గద్వాల్ నుండి రైళ్ళు నడుస్తున్న సందర్భంగా, బొగ్గు రవాణాకు కూడా ఇబ్బంది ఉండదనీ, మరి ఈ అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని గద్వాల్ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదనలు పంపడం జరిగింది.

1.00 మ. అధ్యక్షా, గద్వాల్ ప్రాంతంలో పవర్‌ప్రాజెక్ట్ చేపట్టడానికి పూర్తి అవకాశాలున్నాయి. **గద్వాల్‌లో వెంటనే పవర్ ప్రాజెక్ట్‌కి సంబంధించిన చర్యలు తీసుకోవాలని** పత్రికల ద్వారా తెలుసుకున్నాము.(గద్వాలలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన

చర్యలు తీసుకోబోతున్నారని పత్రికల ద్వారా తెలుసుకున్నాము) తొందరగా ఆ ప్రాజెక్టును అక్కడ చేపట్టాలని తద్వారా అక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తే ఆ ప్రాంతం నుండి ఎక్కడికో వలసలు పోతున్నటువంటి ప్రజలకు ఉద్యోగావకాశాలు దక్కుతాయని, విద్యుత్‌కొరత తీరుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆరోగ్యం విషయానికి వస్తే, ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ప్రైమరీ, సెకండరీ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా మార్చాలని మేము కోరుతున్నాము. ఆ విధంగా చేస్తే తప్ప మనం అనుకున్నటుగా పేద ప్రజలకు సేవ చేసే పరిస్థితి ఉండదు. ఆరోగ్యశ్రీ పథకాన్ని కంటిన్యూ చేస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. ఆ పథకాన్ని కంటిన్యూ చేయాలని నేను కోరుతున్నాను. ఈ పథకం ద్వారా పేద ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందుతున్నాయి. మధ్యలో ఈ ఎన్నికలు రావడం వల్ల ఆసుపత్రులకు వెళ్లిన ప్రజలు గత నాలుగైదు మాసాల నుండి సరయైన ఆరోగ్య సేవలు లభించకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగించాలి. సియం రిలీఫ్ ఫండ్ చాలా మందికి శాంక్షన్ అయ్యాయి కాని ఇప్పటివరకూ ఉత్తర్వులు అందలేదు. వాటిగురించి చర్యలు తీసుకోవాలి.

హైదరాబాద్ గురించి మాట్లాడుతూ బ్రాండ్ ఇమేజ్ అని అన్నారు. మూసీనదిని శుద్ధి చేయడం జరుగుతుందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలి. వర్షాలు వస్తే రోడ్ల మీద ప్రయాణం చేసే పరిస్థితి లేదు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రత్యేకరాయితీలిచ్చి పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరం ఉంది. టిఆర్ఎస్ పార్టీ వాళ్లు అనేక సందర్భాలలో ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఈ విధంగా అనేక ఆశలు పెట్టి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చవలసిన అవసరం ఉంది. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. దానిగురించి ప్రస్తావన లేదు. మేము అక్కడ ఉన్నప్పుడు ఆ కేసులను ఎత్తివేయాలని వారు గొడవ చేశారు. ఆ కేసులను ఎప్పుడు ఎత్తివేస్తారో స్పష్టం చేయాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్నారు. జూనియర్ కాలేజ్ లెక్చరర్లను, ఐకెపి ఉద్యోగస్తులను, అంగన్‌వాడీ కార్యకర్తలను రెగ్యులరైజ్

చేస్తామన్నారు, ఎప్పటిలోగా చేస్తారో తెలియజేయాలి. ఉద్యోగుల పదవీవిరమణ వయసును యాభై ఎనిమిది సంవత్సరాల నుండి అరవై సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నాను. అవతల ఆంధ్రప్రదేశ్‌లో పెంచినట్లుగా మనం కూడా పెంచాలని కోరుతున్నాను. పది జిల్లాల తెలంగాణను 24 జిల్లాలుగా చేస్తామని చెప్పడం జరిగింది. ఆ విషయమై ఏవిధమైన నిర్ణయం తీసుకోబోతున్నారో తెలియజేయాలి. 2019లో డీలిమిటేషన్ ద్వారా 119 స్థానాలు 153 స్థానాలు కాబోతున్నాయి. ఆ విధంగా చేసే ముందు మండల రీఆర్గనైజేషన్, కాన్‌స్టిట్యుయెన్సీ రీ ఆర్గనైజేషన్ తరువాత జిల్లా రీఆర్గనైజేషన్ చేస్తే బాగుంటుందని చెబుతున్నాను. ఒక మండలంలో జనాభా ఎక్కువ, ఇంకొక మండలంలో జనాభా తక్కువ ఉంటుంది. ఆ విధంగా కాకుండా ఒకే ప్రాతిపదికన ఉండేలా చర్యలు తీసుకోవాలి.

సంక్షేమం విషయానికి వస్తే, ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టం, బంగారు తల్లి చట్టం, పెన్షన్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ వంటి విషయాలపై స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఉంది. ఈ తొలి శాసనసభలో టిఆర్ఎస్ పార్టీ వాళ్లు సోనియా గాంధీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తే బాగుంటుంది. కెసిఆర్ గారు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సభలో కెసిఆర్ గారు ధన్యవాదాలు తెలిపి ఉంటే బాగుండేది. ఈ తెలంగాణా ఏర్పాటుకు కారణం ఒక మహిళ. ఆమె పట్టుదల వల్ల తెలంగాణా సాకారం అయ్యిందనే విషయం మరచిపోవద్దు. ఈ సభలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించడానికి, రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర సంక్షేమానికి, ప్రజల శ్రేయస్సుకు పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రజలకు అన్యాయం జరిగితే ఒప్పుకోమని, వారి సమస్యలపై పోరాడతామని, వారి సమస్యలపై చర్చించడానికి సమయం తీసుకుంటామని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, lunch break. The House will meet again at 2.15 PM.

(The House then adjourned at 1.12 PM)

(భోజన విరామానంతరం సభ తిరిగి మ.2.18 గంటలకు సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

2.15 మ. మిస్టర్ స్పీకర్: శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారూ.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి): అధ్యక్షా, మొదటి తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మాట్లాడటానికి నాకిచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పాలంటే మాకు కొంత ఇబ్బందికరంగా ఉన్నది. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అమరవీరులకు సంబంధించి కొంతవరకు మాట నిలబెట్టుకున్నారు, అందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం రావడానికి ముఖ్యంగా విద్యార్థులు, కళాకారుల కృషిఎంతో ఉన్నది. ఎంతో మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్రఏర్పాటుకోసం ఆత్మహత్యలు చేసుకోవడం వల్లనే కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి తెలంగాణ ఇచ్చింది కాబట్టి అది గుర్తు పెట్లుకొని కొంతవరకు న్యాయం చేశారు. అమరవీరులతోబాటు అర్వైసంవత్సరాల నుంచి పోరాటం చేసినవాళ్లు వారి ఆస్తులు కూడా పోగొట్టుకున్నారు. ఏమీ ఆశించకుండా ఎన్నో త్యాగాలు చేసినవారున్నారు.

వాస్తవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబం ఎంతో త్యాగం చేసింది. గద్దర్, విమలక్క, కృష్ణమాదిగ, కళాకారులు, ఉద్యోగులు ఎటువంటి పదవులు, ప్రయోజనాలు ఆశించకుండా వారి వారి ఆస్తులు పోగొట్టుకున్నారు కాబట్టి అటువంటి వారి గురించి కూడా ఏ విధంగా వారికి గౌరవమివ్వాలి అనేది చూసి చర్యలు తీసుకోవాలి.

(శ్రీ రసమయి బాలకిషన్ నుంచి అంతరాయం)

మీరు కళాకారులు కాబట్టి మీకు అవకాశమిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో త్యాగాలు చేసినా మీ ఒక్కరికి మాత్రమే అది కూడా సత్తుపల్లి నియోజకవర్గం నుంచి అవకాశమిచ్చారు. అది ఓడిపోయే సీటు.

శ్రీ టి. హరీశ్‌రావు (మైకు లేకుండా) : అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : హరీశ్‌రావు గారూ, నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. నేను మిమ్మల్ని విమర్శించడం లేదు. అమరవీరుల కుటుంబాలకు కూడా మీరు రాజకీయ అవకాశాలివ్వాలి. మీరు శంకరమ్మకు హుజూర్‌నగర్ టికెట్ ఇచ్చారు. ఇంకొక ఇద్దరికి కూడా అవకాశమిచ్చారు. కొంతవరకు అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసినా ఇంకా కొంచెం గొప్ప మనసుతో శంకరమ్మగారు ఓడిపోయినా ఎమ్మెల్సీగా తీసుకొని వారికి మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

శ్రీ టి. హరీశ్‌రావు (మైకు లేకుండా) : అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః హరీశ్‌రావు గారూ.

శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, దయాకర్‌రావు గారికి అమరవీరుల మీద అంత ప్రేమ ఉండి ఉంటే మీ తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ ఇస్తే మేం తప్పనిసరిగా సంతోషించేవాళ్లం, కానీ మీరు టికెట్ ఇవ్వలేదు. టి.ఆర్.ఎస్ పార్టీ అమరవీరుల కుటుంబాలకు ఒక టికెట్ ఇచ్చింది. నిజంగా మీకు అమరవీరుల మీద ప్రేమ ఉంటే మీ పార్టీ నుంచి పోటీ పెట్టకుండా శంకరమ్మ గారికి మద్దతు ప్రకటించి ఉంటే మీ ప్రేమను నిజమైన ప్రేమగా మేం భావించేవాళ్లం. మీ పార్టీ అమరవీరుల కుటుంబాలకు టికెట్ ఇవ్వకపోగా మేం శంకరమ్మ గారికి టికెట్ ఇస్తే వారి మీద మీ పార్టీ నుంచి పోటీ పెట్టారు. మేం ఇచ్చిన దానిని కూడా హర్షించలేకుండా దానిని కూడా రాజకీయం చేసి మాట్లాడటం చాలా దురదృష్టకరం. మా ప్రభుత్వం అమరవీరుల కుటుంబాల్ను ఆదుకునే విషయంలో కట్టుబడి ఉన్నది. మా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం, గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పిన దాని ప్రకారం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తాం. ఎవరైనా వ్యవసాయం చేసుకుంటామంటే వారికి వ్యవసాయ భూమి కూడా ఇప్పిస్తాం. అంతే కాకుండా ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పాం. మీరు గమనించాల్సిన విషయమేమిటంటే చంద్రశేఖర్‌రావు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికంటే ముందు............

(అంతరాయం)

అమరవీరులకు మీరు అవకాశమివ్వలేదన్నారు కాబట్టి నేను క్లారిఫై చేయాల్సిన బాధత ఉన్నది. 1969లో 369 మంది అమరవీరులు చనిపోతే వారికోసం కట్టిన అమరవీరుల స్థూపానికి........

మిస్టర్ స్పీకర్ః దయాకర్‌రావు గారూ మీరు మీ అభిప్రాయాన్ని చెప్పుకునే అవకాశం ఇస్తాం.

శ్రీ టి. హరీశ్‌రావుః అమరవీరుల కుటుంబాలను ఆదుకునే బాధ్యతను మా ప్రభుత్వం గుర్తు పెట్టుకొని మా అమరవీరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా పోలీసు వందనాన్ని ఇచ్చిన తరువాతనే అమరవీరుల స్థూపం నుంచే కె.సిఆర్ గారు రాజ్‌భవన్‌కు వెళ్లి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. That is our commitment. ఈ శాసనసభలో సభాపతిగా మధుసూధనాచారి గారు చైర్‌లో కూర్చున్నప్పుడు కె.సిఆర్ గారు మొట్టమొదట మాట్లాడిన ప్రతి ప్రసంగంలో అమరవీరులను తల్చుకోకుండా నేను నా ఉపన్యాసాన్ని ప్రారంభించలేనని వారు చెప్పిన విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాల్సిన

అవసరమున్నది. ఏ పార్టీవారమైనా అమరవీరులను గౌరవిస్తాం. అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది, వారి త్యాగాలను మనం మాటలతో చెప్పలేనిది. అందువల్ల అమరవీరుల అంశాన్ని అనవసరంగా తక్కువ చేసి చూపేట్లుగా మాట్లాడొద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం మీద మీరిచ్చే సూచనలు, సలహాలను మా ప్రభుత్వం తప్పనిసరిగా స్వీకరిస్తుంది. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉండటమే కాకుండా తు.చ. తప్పకుండా అమలు చేయడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. గవర్నర్ గారి ప్రసంగం మీద మీకేమైనా ఇంకా కొత్త ఆలోచనలుంటే చెప్పండి. తప్పనిసరిగా మేం దానిని స్వీకరిస్తాం.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్: అన్ని పార్టీల సభ్యులకు ఆర్డర్ ప్రకారం అవకాశం ఇస్తాము. కొత్తగా ఏర్పడిన ఈ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో జరిగే చర్చల గురించి కోట్లాది మంది ఆసక్తిగా చూస్తున్నారనేది అర్థం చేసుకొని సహకరించాల్సిందిగా మనవి చేస్తున్నాను. గౌరవ దయాకర్ రావు గారు వారి ప్రసంగాన్ని కొనసాగించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: అధ్యక్షా, హరీశ్‌రావు గారు మధ్య మధ్యలో లేచి అత్యుత్సాహం చూపాల్సిన అవసరం లేదు. టి.ఆర్.ఎస్ పార్టీ అమరవీరులకు ఏమీ చేయలేదని నేను అనలేదు, వారు చేశారు, మేం దానికి చాలా సంతోషించాం. ఇంకొక విషయమేమిటంటే శంకరమ్మ గారి సొంత నియోజకవర్గం పాలకుర్తి కాబట్టి పాలకుర్తి నుంచి వారు పోటీ చేస్తే నేను పోటీ నుంచి తప్పుకుంటానని వారికి చెప్పడంతోబాటు మూడు సార్లు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. దయచేసి దానిని కూడా కాంట్రవర్సీ చేసే ప్రయత్నం మీరు చేయకండి. వారి మీద మీకంత ప్రేమ ఉంటే ఎమ్మెల్సీ పదివినిచ్చి మంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోండి. పోరాటాలు చేసిన వారిని మీరు గుర్తు పెట్టుకుంటున్నారు? ఇంకా గుర్తు పెట్టుకోవలసిన వారు చాలా మంది ఉన్నారు. మహబూబాబాద్ ఘటనలో కూడా దెబ్బలు తిన్నవారు చాలా మంది ఉన్నారు. ఆ ఘటనలో కాళ్లు విరిగి, దెబ్బలు తగిలి ఆస్పత్రుల పాలయ్యారు. అటువంటి కుటుంబాలను కూడా ఏదో ఒక రకంగా ఆదుకునే ప్రయత్నం చేయండి. వారంతా యువకులు. ఇప్పటివరకు కూడా చాలా మంది కోలుకోలేదు. ఆ ఘటనలో ఉపయోగించిన రాళ్లను తీసుకొచ్చి మనం ఊరూరా పూజించాం. అటువంటి రాళ్లను కూడా మీరు మర్చిపోవద్దు.

అదే విధంగా మీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా అంశాలను పెట్టారు. వాటిలోని కొన్నింటిని మీరు గవర్నర్ ప్రసంగం ద్వారా వినిపించారు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని విశ్వసించి ప్రజలు మీకు ఓట్లు వేసి మిమ్మల్ని అధికారంలోకి తీసుకొచ్చారు. ఇంతకుముందు అరుణ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మా అధినేత్రి సోనియాగాంధీ గారు ఇచ్చారు. మా నాయకుడు తెలంగాణ రాష్ట్రం కావాలని లెటర్ ఇచ్చినా మేం దానిని వాడుకోలేకపోయాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన లెటర్‌ను ఆధారం చేసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశామని కాంగ్రెస్ హైకమాండే చెప్పింది. తెలంగాణ ప్రజలను టి.ఆర్.ఎస్ పార్టీ నమ్మించింది. ప్రజలు అన్ని విధాలుగా మిమ్మల్ని నమ్మి మీకు అధికారమిచ్చారు. నేను కాదనడం లేదు.

మా ఇంట్లో సమ్మయ్య అనే ఒక 80 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి చిన్నప్పటి నుంచి అంటే 60 సంవత్సరాల నుంచి మా ఇంట్లోనే ఉంటున్నాడు. ఎన్నికల రోజున సమ్మయ్యను నీవు ఎవరికి ఓటు వేశావని అడిగితే టి.ఆర్.ఎస్‌కి వేశానని చెప్పాడు. నేను తెలుగుదేశం పార్టీకి చెందిన వాడిని కదా టి.ఆర్.ఎస్.కు ఎందుకు ఓటేశావని అడిగితే టి.ఆర్.ఎస్. అధికారంలోకి వస్తే నా మనవడికి ఉద్యోగం వస్తుందని చెప్పాడు. అంటే అంత నమ్మకం మీ మీద సామాన్య ప్రజలకు కుదిరింది.

ఇంకొక ఎస్.సి. వ్యక్తి హర్ష ముత్తయ్య అనే అతను 60 సంవత్సరాల నుంచి మా ఇంట్లోనే ఉంటున్నాడు. అయనను కూడా ఓటు ఎవరికి వేశావని అడిగితే టి.ఆర్.ఎస్.కి వేశానని చెప్పాడు. నేను చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు రెండెకరాల భూమి ఇప్పించాను కదా మరి టి.ఆర్.ఎస్.కి ఎందుకు ఓటు వేశావని అడిగితే కేసిఆర్ గారు మూడెకరాల భూమి ఇప్పిస్తానన్నారని చెప్పాడు. ఇదివరకే రెండెకరాల భూమిని నీకు ఇప్పించాను కదా మళ్లీ నీకు భూమినెలా కేటాయిస్తారని అడిగితే నాకు రాకపోయినా ఇతర ఎస్.సి.లకైనా వస్తుంది కదా అన్నాడు. మీ ప్రభుత్వం పేద కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాలి. ఏదో ఒక రకంగా తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చే విధంగా ఇవ్వాల్సి ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో రావాలి. గవర్నర్ గారి ప్రసంగంలో క్లారిటీగా రాలేదు. పేదవాళ్లకు మూడెకరాల భూమి ఎలా ఇస్తారో, ఏ రూపకంగా ఇస్తారో చెప్పాలి.

పాలకుర్తి నియోజకవర్గంలో నాకంటే ఎక్కువగా టి.ఆర్.ఎస్. పార్టీని నమ్ముతున్నప్పటికీ మీ మీద అభిమానంతో మీకు ఓటు వేస్తున్నామని చెప్పారు. నా పాత నియోజకవర్గమైన వర్ధన్నపేట ప్రజలు కూడా టి.ఆర్.ఎస్. పార్టీకి ఓట్లు వేసి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించారు. అందువల్ల ముఖ్యమంత్రి గారి ప్రసంగంలోనైనా ప్రజలకు సరైన

రీతిలో హామీలివ్వండి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా రైతుల రుణాలకు సంబంధించి కూడా మీరు ఒకసారి ఆలోచించండి.

2.35 ప. మేము విమర్శించడం లేదు. రాజకీయం చేయాలన్న ఆలోచన కూడా లేదు. రైతులకు లబ్ది చేకూరే విధంగా మీరు ఏ విధంగా చేయాలనుకొంటే ఆ విధంగా చేయండి. రైతులు చాలా నమ్మకంతో, విశ్వాసంతో మీకు ఓటు వేశారు. మీరు బ్యాంకర్స్ మీటింగ్‌లో ఒక లీకు ఇచ్చారు. 2013-14 వరకే అంటే రైతులు ఆందోళన చెందారు. ఆందోళన చేయమని కాంగ్రెస్ వారు కానీ, టి.ఆర్.ఎస్. వారు చేయమని చెప్పలేదు. రైతులే రోడ్డుపైకి వచ్చి మీ గద్దెలు కూలకొట్టారు. మీ పార్టీ వారే కూలకొట్టారు. మేము కాదు కూలగొట్టింది. మేము వారికి (ప్రభుత్వం) సమయం ఇవ్వాలి, తొందరపడి ఏ విమర్శలు చేయవద్దని మేము మా కార్యకర్తలకు చెపుతున్నాము.

శ్రీ కె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, రాష్ట్రం, ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. ఎన్నికల మేనిఫెస్టోలో మేము చాలా విషయాలు చెప్పాము. రెండు విషయాలు స్పష్టం చేయదలచుకొన్నాను. ఎవరికీ కన్‌ఫ్యూజన్ అక్కరలేదు. One thing, the Government is very clear, వందకు వంద శాతం మేనిఫెస్టోలో ఏమి చెప్పామో దాన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తాం. దీంట్లో ఎవరికీ ఏ డౌట్స్ అక్కరలేదని తెలియజేస్తున్నాను. మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా వంద శాతం రైతు రుణాల మాఫీ ఏదైతే ఉందో వంద శాతం దాన్ని అమలు చేసి తీరుతాం. దయాకర రావు గారు అమాయకంగా మాట్లాడితే I can't help. వారు చాలా సీనియర్ శాసనసభ్యులు. వారంటే నాకు గౌరవం ఉంది. ఒక శాసనసభ పక్షనేతగా అసెంబ్లీలో మాట్లాడితే ఒక పద్ధతిగా, జాగ్రత్తగా మాట్లాడితే మంచిది. గవర్నమెంట్‌కి లీకులు ఇవ్వడానికి కారణమేంటి. ఆ లీకులు, బీకులు ఇచ్చే సంస్కారం మాకు తెలియదు. మేము చేయాల్సింది చెప్తాం, చెప్పింది బాజాప్తా చేస్తాం. ఈ లీకులు, బీకులు రాజకీయాలన్నీ ఎవరికి ఉన్నాయో మీకు తెలుసు. మాకు ఆ కథలు లేవు. ఆ జబ్బులు మాకు ఇంకా అంటుకోలేదు. అవి వద్దనే అనుకొంటున్నాం. రెండవ పాయింట్ ఏమంటే, మేము లేము, మేము కూల కొట్టలేదు అంటే, ఎవరు కూలకొట్టారో ఆ రిపోర్ట్స్ అన్ని మా దగ్గర ఉన్నాయి. కూలగొట్టిన వారి పేర్లు మా దగ్గర ఉన్నాయి. ఏ పార్టీ వారు ప్రొవోక్ చేశారో ఉంది. కానీ మేము ప్రొవోక్ కాలేదు. మేం తొందర పడలేదు. రెండవ తేదీన మేం ప్రమాణ స్వీకారం చేశాం. ఇక్కడ ఒక దస్త్రం లేదు, నా ఆఫీస్ కూడా ఇంకా సెట్ కాలేదు. దయాకర్‌రావు [illegible]

నన్ను అభినందించడానికి సెక్రటేరియట్ వచ్చినప్పుడు కూడా నేను చెప్పాను. దయాకరరావు గారు, జరిగిన విషయాలు గౌరవ సభకు చెప్పాల్సిన అవసరం నాపై ఉంది. అవశేష ఆంధ్ర ప్రదేశ్ ఉంది. తెలంగాణా రాష్ట్రం కొత్తగా ఏర్పడింది. ప్రధాన మంత్రిగా ఉన్న మన్మోహన్‌సింగ్ గారు ఫైల్‌పై సంతకం చేయాల్సి ఉండేది. వారు చేయలేదు. ఆయన ఎందుకో మరి ఆనాడు I do not want to sign any more files అన్నారు. అధికారులు పంపిణీ అన్నది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోది కాదు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. క్యాడర్ వారిని డి.ఓ.పి.టి. అనే విభాగం ప్రధాన మంత్రి కార్యాలయానికి అటాచ్డ్‌గా ఉండి వారు చేయాలి. మిగతా వారికి పవర్ లేదు. ఆ సందర్భంలో నేను ఇక్కడ నుండి క్యాబినెట్ సెక్రెటరీ గారితో మాట్లాడి కొత్తగా వచ్చే మా రాష్ట్రానికి మినిమం అరేంజ్‌మెంట్స్ లేకపోతే మేము జూన్ రెండవతారీఖు నుండి సఫరౌతామని అంటే, కేవలం 70 మంది అధికారులను మాత్రమే వారు అలాట్ చేశారు. Even today, the entire Telangana Government means... రాష్ట్రస్థాయిలో నేను చెపుతున్నాను, ప్రస్తుతం తెలంగాణాకి చీఫ్ సెక్రటరీ, చీఫ్ మినిస్టర్ ఆఫీస్ అధికారులు, డి.జీ.పిల, వంటి మొత్తం అధికారులు కేవలం 70 మందే ఉన్నారు. వీరితోనే అడ్మినిస్ట్రేషన్ జరుగుతోంది. మరో పది, పదిహేను రోజులు అయితే తప్ప అధికారుల అలాట్‌మెంట్ రాదు. సంపూర్ణమైన పోస్టింగ్స్ రావు. కానీ, ఒక బాధ్యతకల ప్రభుత్వంగా, ప్రభుత్వంగా రూపాంతరం చెందిన ఒక ఉద్యమ పార్టీగా రైతులకు ఇచ్చిన హామీ యొక్క సోయి మా హృదయాల నిండా ఉంది. కాబట్టి, ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఈ అప్పుల నుండి వీరిని కడతేరుద్దామనీ, ఖరీఫ్ సీజన్ వస్తోంది, రైతులు ఋణాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందనే సోయి తోనే నేను ఇనీషియేషన్ తీసుకొన్నాను. ప్రధాన కార్యదర్శి గారు కష్టమౌతుందని చెప్పినా, ఫర్వాలేందడీ, మాకు వారు చెప్పేది లెక్క కదా అని అన్నాను. అసలు దాంట్లో ఉన్న లెక్క ఏమిటనే నేను ఇనిసియేషన్ తీసుకొని, అసలు ఎంత, అప్పులు ఎన్ని ఉన్నాయి అన్న విషయాలు తెలుసుకొన్నాను. క్రాప్ లోన్ అంటే పంట ఋణము. మేము మా మేనిఫెస్టోలో పంట ఋణాలు మాఫీ చేయబడతాయని స్పష్టంగా చెప్పాం. లక్ష రూపాయల వరకు ఏలాంటి రైతుకైనా ఏలాంటి పంట ఋణం ఉన్నా వంద శాతం మాఫీ చేసి తీరుతాం. That is our commitment. We will not go back. వంద శాతం చేస్తాం. దానికి కోడికి ఈకలు పీకినట్లు వివరాలు లేవు అవి అంటే... మా ప్రభుత్వా వచ్చి 15 రోజులైనా కాలేదు. దయాకరరావు గారు అంత తొందరెందుకండీ. నిన్న కూడా మీరు గవర్నర్ గారి ప్రసంగం చివరలో ఏదో చెపుతున్నారు. అంతతొందర పాటు

ఎందుకో నాకు అర్థం కాదు. మాకు ప్రజలు ఇచ్చిన కాలం ఇంకా ఐదు సంవత్సరాలు ఉంది. మీకు ఇంత తొందరపాటెందుకండీ. You have to wait. మేము ఏమి చెప్తాం, ఏమి ఆచరిస్తాం, ఏమి చేస్తామన్నది మీరు చూడాలి కదా. అది ఏమి చూడకుండానే నేను ఏమీ చెప్పనట్లు, మీరు మాట్లాడడం కొంత బాధాకరం. I am telling to the entire Hon'ble august House. ఇది ఉన్న పరిస్థితి. అందులోనూ మేము సిన్సియర్‌గా ఎఫర్ట్ చేసింది అది. దానికి మీరు లీకేజీ అంటే ఎట్లా అధ్యక్షా. ఆ లీకేజీ, బీకేజీల గురించి దయచేసి మాట్లాడకండి. కొత్తగా ఏర్పడిన సభ ఇది. డిగ్నిఫైడ్‌గా ఉందాం. మీరు నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వండి. మేము స్వీకరిస్తాము. నిన్న మీరు బి.ఎ.సి.లో సమావేశాలను సంవత్సరంలో 60 రోజుల పాటు నడపాలని అంటే I offered 65 days. మరో ఐదు రోజుల పాటు ఎక్కువగా సమావేశాలను నడుపుకొందామని అన్నాను. We are for more discussion కొత్త రాష్ట్రంలో ఏమి జరుగుతుందో మీరు, మేము అందరం యావత్ శాసనసభ కలిసి ప్రజలకు వివరంగా చెపుదాం. ప్రజలను కూడా విశ్వాసంలో తీసుకొందాం, ఒక అద్భుతమైన తెలంగాణాను నిర్మాణం చేద్దాం. నేను తప్పు చేస్తే నన్ను కూడా నిలదీయండి. మేము చేసిన వాగ్దానాలను చేయకపోతే నిలదీయండి. అసలు అడ్మినిస్ట్రేషన్ అన్నది ఇంకా ప్రారంభం కాలేదు. మేమేదో లీకు ఇచ్చామని, ఇంకోటి ఇచ్చామని చెపుతూ దయచేసి దయాకరరావుగారు ప్రజలను మిస్‌లీడ్ చేయకండి. Let the people be not confused. మీరు కూడా కన్‌ఫ్యూజ్ కాకండి. ప్రజలను కన్‌ఫ్యూజ్ చేయకండి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, వారు రెవ్యూ చేసినట్లు 2013, 2014 సంవత్సరాలకే మాఫీ ఔతాయని పేపర్‌లో పెద్ద అక్షరాలతో వచ్చింది. బ్యాంకర్స్ మీటింగ్‌కి సంబంధించిన అంశాలతో వచ్చింది. ఇది నేను అన్నది కాదు. దీని విషయమై రైతులు ఆందోళన చెందారు. ముఖ్యంగా మీ మెదక్ జిల్లాలో రైతులు ఆత్మహత్య చేసుకొన్నట్లు పేపర్‌లో చూశాం.

మీరు ఇప్పుడు మాట్లాడుతూ, పంట రుణాలు అని అన్నారు. పంట రుణాలంటే క్రాప్ లోన్స్. క్లియర్‌గా అర్థమౌతున్నా మీరు క్లారిటీ ఇవ్వడం లేదు. రైతులు ఆందోళన చెందుతున్నారు. అంటే క్రాప్‌లోన్స్ మీరు మాఫీ చేయగల్గుతారని మీ మాటల్లో అర్థమౌతోంది. కానీ మీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులందరికీ లక్ష రూపాయల వరకు ఋణ మాఫీ అని ఇచ్చారు. ఋణ మాఫీ వేరు. పంట ఋణ మాఫీ వేరు. అక్కడ మీకు క్లారిటీ రావడం లేదు. ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు పంట ఋణాల మాఫీ అన్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు : దయాకరరావు గారు ఎన్నికల మేనిఫెస్టో నా చేతులో ఉంది. It is very clearly mentioned as "waiver of crop loan to all farmers to the extent of one lakh rupees."

శ్రీ ఇ. దయాకరరావు: మీరిచ్చిన మేనిఫెస్టోనే మా దగ్గర కూడా ఉంది. రైతులందరికీ లక్షరూపాయల వరకు ఋణ మాఫీ అని ఇచ్చారు. నేను ఏదో విమర్శిస్తున్నాను, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని అనడం లేదు. ఇప్పుడు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో మీరు క్లారిటీ ఇవ్వండి. క్లారిటీ ఇస్తే రైతులు ఆందోళన చెందకుండా ఉంటారన్నది మా అభిప్రాయం. రైతులు ఇబ్బంది కరమైన పరిస్థితుల్లో ఉన్నారు. రాళ్లవర్షం తెలంగాణాలోనే పడింది. గాలి వాన వర్షాలు తెలంగాణాలోనే కురిశాయి. కరెంటు కోతలు కూడా తెలంగాణాలోనే ఉన్నాయి. ఈ విషయాలన్నీ మీకు తెలుసు. మీరు పోరాటం చేసినప్పుడు వీటన్నిటిపైనా చెప్పారు. మీరు ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయి ఉండవచ్చు కానీ, డ్వాక్రా మహిళల గ్రూప్స్ వారు చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నారు. వీటి విషయంలో కూడా మీరు ఆలోచించండి. వీటిని కూడా మాఫీ చేసే ప్రయత్నం చేయండి. చేనేత రంగానికి చెందిన వారు ఇబ్బంది పడుతున్నారు. చేనేత ఋణాలను కూడా మాఫీ చేయాలని కోరుతున్నాను. విద్యుత్ సమస్యలు చాలా ఘోరంగా ఉన్నాయి. రైతులు పంటలు వేసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు రెవ్యూ మీటింగ్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది. ఇంకా జిల్లాల వారిగా మీరు వెళ్లలేదు. విద్యుత్ సరఫరా రెండు, మూడు గంటలు కూడా రావడం లేదు. ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫారమ్స్ లేవు. ట్రాన్స్‌ఫారమ్స్ కాలిపోతే రిపేర్స్‌కి పది రోజుల వరకు పడుతోంది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ కుప్పా అయిపోయింది. రైతుల నిమిత్తం ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫారాలు, కాలిపోయిన ట్రాన్స్‌ఫారమ్స్‌ని వెంటనే ఇవ్వాలి. మీరు ఇస్తామని చెప్పిన 8 గంటల విద్యుత్‌నైనా కంటిన్యూవస్‌గా ఇవ్వాలని కోరుతున్నాను. మీరు కరెంట్ విషయంలో శ్రద్ధ తీసుకొంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వెంటనే రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. అది గవర్నర్ ప్రసంగంలో కూడా సరిగా రేలేదన్న విషయం తెలియజేస్తున్నాను. విత్తనాల విషయంలో మీరు ఈ సంవత్సరం ఏమి చేస్తారు. విత్తనాల విషయంలో, ఎరువుల విషయంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వీటి విషయంలో కూడా మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

ఎల్.కె.జీ. నుండి పి.జి. వరకు మీరు ఉచితంగా విద్యను నేర్పిస్తామని, విద్యార్థులకు బట్టలు వగైరా ఇస్తామని కూడా మేనిఫెస్టోలో చెప్పారు. గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా చెప్పారు. మరి ఇప్పుడు స్కూల్స్ ప్రారంభమయ్యాయి. ఇంత వరకు స్కూల్స్ యాజమాన్యాలకు వీటికి సంబంధించిన ఉత్తర్వులు వెళ్లలేదు. మీకు సిబ్బంది లేదు. మీ ఇబ్బందులు మీకు

ఉన్నాయి. స్కూల్స్ ఓపెన్ అయినందున మీరు వీటి విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బి.సి.లకు సంబంధించి మీరేమి చేస్తారు? కుల, చేతి వృత్తులకు సంబంధించి మీరు బడ్జెట్‌లో కేటాయింపులను చూపించాలి. ఈ సంవత్సరం మీరేం చేస్తారో సరైన విధంగా చెప్పలేకపోయారు. పెన్షన్స్ విషయంలో మీరు ఇచ్చిన మాట నిలబెట్టు కొన్నారు. దానికి నేను అభినందిస్తున్నాను. అనాథలకు పెన్షన్ విషయాన్ని మీరు మేనిఫెస్టోలో పెట్టారు. మీరు ఏ విధంగా చేస్తారు. అనాథలను ఏ విధంగా మీరు గుర్తిస్తారు. వీరిని ఏ విధంగా ఆదుకొంటారో చెప్పాలి. ఇళ్లు లేని పేదలకు మూడు లక్షల ఇళ్లు రెండు బెడ్ రూమ్స్‌తో కట్టించి ఇస్తామని చెప్పారు. మీ ఆలోచనా విధానం బాగుంది. దీన్ని ఏవిధంగా యింప్లిమెంట్ చేస్తారు. 125 గజాల ల్యాండ్ కొనిస్తామని చెప్పారు. మీరు ల్యాండ్ ఏ విధంగా కొనిస్తారు. ఈ ల్యాండ్‌ని మీరు ఈ సంవత్సరం కొనివ్వగల్గుతారా? ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమం క్రింద ప్రతి నియోజకవర్గంలో మంజూరైన ఇళ్లు ఆరు వేల వరకు ఉన్నాయి. మరి వారిని పని మొదలు పెట్టుకోమంటారా? లేకవారిని ఆపుతారా? వీటి విషయంలో క్లారిటీ రావడం లేదు. హౌసింగ్ అధికారులు కూడా ఏమి చేయాలా అని ముందుకు వెనక్కి అవుతున్నారు. గతంలో ఇందిరమ్మ హౌసింగ్ కార్యక్రమంలో చాలా అవకతవకలు జరిగాయి. ఎవరెవరు ఎంత తిన్నారో వారందర్ని బయటకు తీయండి. మీకు మంచి పేరు వస్తుంది. ఇళ్లు మంజారు కాకుండానే బిల్స్ తీసుకొన్నారు. పైరవీ కారులు సొమ్ము తిని బిల్డింగ్స్ కట్టుకొన్నారు. ఇళ్లు లేని వారి పేరు మీద వేరే వారు తిన్నారు. వీటి పైన ఎంక్వైరీ చేయండి. లేకపోతే ఇప్పుడు ఇందిరమ్మ కార్యక్రమాన్ని అయినా ఆపేయండి. ఈ విషయంలో ఏదో ఒక క్లారిటీ ఇవ్వండి. నియోజకవర్గం వారిగా మీరు ఎన్ని ఇళ్లు ఇస్తారు. వెయ్యి ఇస్తారా, రెండు వేలు ఇస్తారా, ఎన్నిస్తారో చెప్పండి. వెంటనే భూమి కొని ఇవ్వాలంటే కష్టమౌతుంది. ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతి కుటుంబానికి మీరు ఉద్యోగం ఇస్తామని చెప్పారు.

శ్రీ టి. హరీష్‌రావు : మేమెక్కడా చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: మీ మేనిఫెస్టోలో చెప్పారు.

శ్రీ టి. హరీష్‌రావు : మా మేనిఫెస్టోలో పెట్టలేదు. మీరు చూపించండి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: మీరు చెప్పారు. నేను మిమ్మల్ని విమర్శించడం లేదు. హరీష్‌రావు గారు మీరెందుకు ఉలికి పడుతున్నారో అర్థం కావడం లేదు. ఇక్కడ (ప్రతిపక్షంలో) ఉన్నప్పుడు ఉలిక్కిపడ్డావ్ అక్కడ (పాలకపక్షంలో) ఉన్నప్పుడు ఉలిక్కి పడుతున్నావ్.

(అంతరాయం)

ప్రాజెక్టుల విషయంలో కూడా మీరు చేస్తామన్నారు. సంతోషం. దేవాదుల ప్రాజెక్టు పది సంవత్సరాల క్రితం మొదలైంది. కాని పనులు కుంటుపడ్డాయి. దీన్ని స్పీడప్ చేస్తే బాగుంటుంది. అలాగే ప్రాణహిత–చేవెళ్లని కూడా మీరు స్పీడప్ చేయండి. దీన్ని మీరు జాతీయ ప్రాజెక్టుగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. దానికి మా సపోర్టు కూడా ఉంటుంది. ఇక్కడ బి.జె.పి. వారు కూడా ఉన్నారు. మేము కూడా కె.సి.ఆర్. నాయకత్వంలో ఢిల్లీకి కూడా వస్తాం. మనందరం తప్పకుండా వెళదాం. పాలమూరు–జూరాల ప్రాజెక్టుని కూడా ప్రారంభించాలి. ఇక్కడ విద్యాసాగర్‌రావు గారు ఉన్నారు. ఆయన మంచి మేధావి, తెలంగాణా ప్రాజెక్టుల విషయంలో వారికి బాగా అనుభవం ఉంది. వీరిని తెలంగాణా ప్రభుత్వం సలహాదారుగా పెట్టుకోవడం వల్ల ప్రజలకు లాభం జరుగుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి. పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. బాబ్లి ప్రాజెక్ట్ విషయంలో మనం అనుకొన్న మేర మనకు కోర్టులో లాభం జరగలేదు. బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో వినోద్ గారు కూడా నాతో కలిసి పోరాటం చేశారు. అయినా అనుకున్నంత న్యాయం జరగలేదు. మనం ఏ విధంగా మహారాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి..... ఈ రోజు పోచారం శ్రీనివాసరెడ్డి గారు కూడా పోరాటంలో మొదలు ఉన్నారు. మీరు దాన్ని కూడా ఏ విధంగా రెక్టిఫై చేస్తారు. మా తొర్రూరు మండలంలో మరిపెడ వరకు కాలువలు వెళ్లాయి. కానీ నీరు రావడం లేదు. సభాపతి గారి నియోజకవర్గం చిట్యాల వరకు కూడా కాలువలు త్రవ్వారు. నీరు రావడం లేదు. వీటికి కూడా ఎస్.అర్.ఎస్.పి. నీరు రెండవ దశకు మొదటి దశకు కాలువలు త్రవ్వాం నీరు అడప దడప వస్తున్నాయి. దయచేసి నీరు వచ్చే విధంగా శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

తెలంగాణా రాష్ట్ర ఏర్పడ్డది. మా తెలుగుదేశం పార్టీ తరపున ప్రభుత్వానికి పూర్తి సహకారం ఉంటుంది. మేము మీరిచ్చిన హామీల విషయాలను ప్రస్తావిస్తే, వాటిని విమర్శలుగా తీసుకోరాదు. అంగన్‌వాడి వర్కర్స్‌ని పర్మనెంట్ చేస్తామని అంటున్నారు. ఏ విధంగా చేస్తారు. ఐ.కె.పి. ఉద్యోగస్తులను పర్మనెంట్ చేస్తామని చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని అన్నారు. వీరి విషయాలు గవర్నర్ గారి ప్రసంగంలో రాలేదు.

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా) : అంగన్‌వాడి వర్కర్స్ గురించి మేం చెప్పలేదు. కాంట్రాక్ట్ వర్కర్స్ గురించి చెప్పాము.

శ్రీ ఇ. దయాకరరావు: మేనిఫెస్టోలో చెప్పారని నేను అనడం లేదు. మీ ఎన్నికల ప్రసంగాల్లో చెప్పారు. కావాలంటే పేపర్ క్లిప్పింగ్స్ చూపిస్తాను. హరీష్‌రావు గారు మీరు అయిన దానికి కాని దానికి లేచి అడ్డు తగులుతుంటే కష్టం.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (మైక్ లేకుండా): మీరు సత్యదూరమైన మాటలు చెపుతుంటే ఎట్లా?

శ్రీ ఇ. దయాకరరావు: మీ టి.ఆర్.ఎస్. వారు అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నాకు వెళ్లి హామీలు ఇచ్చారు.

శ్రీ టి. హరీష్‌రావు : మేము చెప్పిన వాటిని అమలు చేయడానికి ఆక్కడ ఉన్నాం. మేము చెప్పని వాటిని మీరు చెప్పినట్లు ఇక్కడ చిత్రీకరించి చెప్పడం సబబు కాదని చెపుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: మీ టి.ఆర్.ఎస్. నాయకులు స్పీచెస్ ఇచ్చిన కాగితాలను ఈ సభలో పెడతాము. మీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లు నేను చెప్పడం లేదు. మీరు ఇచ్చిన హామీలను చెపుతున్నాను. కె.సి.ఆర్., హరీష్‌రావు గారు అందరూ మాట్లాడారు.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఒక పాయింట్. నిర్మాణాత్మకంగా మాట్లాడదాం. మా ఎన్నికల మేనిఫెస్టోకి కట్టుబడి ఉందాం. దానికి అభ్యంతరం లేదు. వారు కే.సి.ఆర్. ఏదో మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, నన్ను చెప్పనీయండి.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు : నేను మరలా, మరలా చెపుతున్నాను. మేము ఏమి చెప్పినా చాలా బాధ్యతగా చెప్పాం. వట్టిగా చెప్పలేదు. గుడ్డిగా, పిచ్చి పిచ్చిగా అడ్డగోలుగా చెప్పలేదు. చెప్పదలచుకోలేదు.

2. 55
మ.

వారు డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేయండని ప్రస్తావించారు.

(మరలా తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్షనేత శ్రీ ఇ.దయాకర్ రావు కల్పించుకోబోగా)

వినండి, వినండి తొందరుపడొద్దు. అసత్యం చెప్పాల్సిన అవసరంలేదు నాకు. నిజం ఏమిటంటే... ఎన్నికల మానిఫెస్టో తయారు చేసే సమయంలో డ్వాక్రా మహిళల రుణాల మాఫీని మానిఫెస్టోలో చేర్చాలని నాపై తీవ్రమైన ఒత్తిడి వచ్చింది. ఆ సమయంలో నాతోపాటు ఉన్న విశ్రాంత ఐఏయస్ అధికారిని అందుకు సంబంధించిన నివేదికను తయారుచేయమని కోరగా, వారు నాలుగు రోజులు సమయం ఇవ్వమని కోరి, దానికి సంబంధించిన లెక్కలు చెప్పారు. అధ్యక్షా మాకు ధైర్యముంది, ఏదైనా ధైర్యంగానే చెపుతాం. ఇప్పుడు శాసన సభ సాక్షిగా చెపుతున్నాను, మేము ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళల రుణలను మాఫీ చేస్తామని చెప్పలేదు, కానీ రూ.5.00 లక్షలుగా ఉన్న రుణ మంజూరు పరిమితిని రూ.10.00 లక్షలకు పెంచుతామని చెపుతున్నాం.

(ఈ దశలో ట్రెజరీ బెంచస్‌ల్లోని సభ్యులు బల్లలు చరచి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

మేము చెప్పిన విషయాలను అమలు చేయకపోతే అడగండి, we will abide them. మేము చెప్పని విషయాలను మీరు చెప్పారని అంటే ఎలా? ఇంటికో ఉద్యోగము ఇస్తామని మేము చెప్పలేదు, అది మీరే అన్నారు.

శ్రీ ఇ. దయాకర్ రావు : డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని మీరు చెప్పారని మేము చెప్పలేదు, మీరు వేరే అర్థం చేసుకున్నారు, మీరు చెప్పకపోయినా, డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేయండని మేము అడిగాము. అంగన్‌వాడీ వర్కర్స్‌ను, ఐకెపి గ్రూపులను, కాంట్రాక్ట్ బేసిస్‌పైన పని చేసే వారిని క్రమబద్ధీకరిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మీరు అక్కడక్కడ సభలలో చెప్పిన పేపర్ స్టేట్‌మెంట్లు ఉన్నాయి.

(ఈ దశలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు నేను చెప్పలేదని సమాధానం ఇచ్చారు)

మీరు ఇచ్చిన పేపర్ స్టేట్‌మెంట్స్ ఉన్నాయి తెచ్చి చూపిస్తాం.

(ఈ దశలో కొందరు సభ్యులు నమస్తే తెలంగాణా పేపర్ కటింగ్స్ ఉంటే పట్టుకురండి సార్ అని అన్నారు)

సరే తెస్తాను. గవర్నర్ గారి ప్రసంగంలో రైతులకు పంట రుణాల మాఫీ గురించి ప్రస్తావించారు. మీ ఎన్నికల మానిఫెస్టో కాపీ మా దగ్గర ఉంది, దాన్ని పంపిస్తాం. ఎన్నికల మానిఫెస్టోలో మీరు రైతుల రుణ మాఫీ అన్నారు, కానీ ఇప్పుడు పంట రుణ మాఫీ అని అంటున్నారు, దయచేసి క్లారిటీ ఇవ్వండి, రైతులు ఆందోళన చెందుతున్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మానిఫెస్టోలోని హామీలను నెరవేర్చండి. ఏదో విధంగా వాటిని పక్కన పెట్టే ప్రయత్నం చేయొద్దనేదే నా విన్నపం. ఇవాళ కూడ శ్రీ పోచారం శ్రీనివాస్‌రావు గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, ఆ సేట్టమెంట్‌తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వారిని సందిగ్ధంలో పడేయకుండా క్లారిటీగా ఇచ్చిన హామీలను అమలు చేయమని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి, మంత్రి మండలికి, ప్రధాన ప్రతిపక్షానికి, తెలంగాణ ప్రజల కోసం శాసనాలు చేయబోతున్న నా సహచర శాసన సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఇది కొత్త రాష్ట్రం, కొత్త శాసన సభ, ఇది తొలి సమావేశం. 60 ఏళ్ల తరువాత ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ తొలిసారిగా సమావేశం అయిన ఈ సందర్భంగా మా వైపున్నా [illegible]

పార్టీ తరపున కొన్ని లక్ష్యాలను, వాటిని చేరుకునే విధానాలను గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచాలని తెలంగాణా ప్రజానీకం అంతా కోరుతోంది.

అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో అమరుల కుటుంబాలను ఆదుకుంటాం అని చేసిన ప్రకటనను మేము స్వాగతిస్తున్నాం. బీదసాదల సంక్షేమం కోసం, పింఛన్ల పెంపు, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రకటించటాన్ని కూడా మేము స్వాగతిస్తున్నాం. అలాగే, రైతులకు టీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తు.చ. తప్పకుండా అమలు చేస్తాం అని ప్రకటించటాన్ని కూడా మేము స్వాగతిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసి మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాగల అయిదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాం అన్న ప్రభుత్వ హామీని కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోంది. ఈ వాగ్దానాన్ని అమలులో పెట్టాలని కూడా మనస్ఫూర్తిగా కోరుకుంటోంది. అలాగే ఒక గిరిజనుడిగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. గిరిజన విశ్వవిద్యాలయాన్ని మా ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని సవినయంగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అలాగే మా ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం భద్రాచలంలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లైతే మన్యం ప్రాంతంలో విశ్వవిద్యాలయాన్ని పెట్టిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుందని మేము ఆశిస్తున్నాం. అదేవిధంగా ఇంకొక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మా ఖమ్మం జిల్లా గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి అనేక ఖనిజ నిక్షేపాలు ముఖ్యంగా నల్ల బంగారం (బొగ్గు) ఉండటం వల్ల దినదినం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నది. ఒక వైపు ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలున్నాయి. గత ప్రభుత్వం కూడా కొన్ని పరిశ్రమలను మా ప్రాంతానికి తీసుకొచ్చింది. వారిని కూడా నేను అభినందిస్తున్నాను. కొత్త ప్రభుత్వం కూడా బయ్యారం మైన్స్‌ను వెలికి తీసినట్లైతే మా ఖమ్మం జిల్లాలో గిరిజన ప్రాంతంలో మిమ్ములను నమ్ముకొని ఓట్లు వేసిన గిరిజనులకు, ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలొస్తాయని, స్థానికంగా అభివృద్ధి చెందుతుందని, అలాగే బయ్యారం ప్లాంటును కూడా మా ఖమ్మం జిల్లాలోనే పెట్టాలని మీ ద్వారా మేము ఈ సభను కోరుతున్నాం.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో గవర్నరుగారు చేసిన ప్రసంగం ద్వారా ఈ ప్రభుత్వం కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని ఉండాల్సింది. ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించిన వృద్ధి రేటుకు ఏమాత్రం తగ్గకుండా వ్యవసాయ

ఉత్పత్తి రేటును రాగల అయిదేళ్ల నిర్దేశించుకుని ఈ ప్రభుత్వం అందుకు అనుగుణంగా వ్యవసాయానికి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా మనందరికీ తెలుసు. 1994-2004 మధ్య కాలంలో తెలంగాణ జిల్లాల్లోని రైతులు కూలీలుగా మారితే, కూలీలు వేరే రాష్ట్రాలకు వలస పోయారు. గౌరవనీయులైన ప్రొఫెసర్ కోదండరామ్‌గారు ఆ రోజుల్లో పరిశోధన చేశారు. అదేమిటంటే ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు, పల్లెలు పచ్చగా ఉండాలని, గ్రామీణ వృత్తుల వారికి చేయూత ఇవ్వాలని, పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి మరోసారి రాకూడదని, పల్లెల్లో శాంతి భద్రతలు సక్రమంగా ఉండాలంటే అక్కడ ఉపాధి అవకాశాలు ఉండాలని అన్నారు. గ్రామాల్లో వ్యవసాయం మీద, వ్యవసాయ ఆధార రంగాలమీద బతుకుతున్న కోట్ల మందికి ఆదాయం లభించాలి. గ్రామీణ వృత్తుల వారి జీవితాలు కూడా వ్యవసాయం బాగుండటం మీదే ఆధారపడి ఉంటాయి. అందుకే, వ్యవసాయానికి సంబంధించి లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. రాగల అయిదేళ్లలో వృద్ధి రేటు ఎంత ఉండాలో, వ్యవసాయానికి ప్రభుత్వం ఏ రకంగా సహాయం అందించాలనుకుంటుందో లక్ష్యాలు పెట్టుకుందాం.

అదేరకంగా ఈ ప్రభుత్వం త్వరలో పారిశ్రామిక విధానాన్ని ప్రకటించాల్సి ఉంది. పారిశ్రామిక విధానం మాత్రమే కాదు, పాత సంప్రదాయాలను పక్కన పెట్టి, తెలంగాణకు సంబంధించి వచ్చే అయిదేళ్లకూ వర్తించే వ్యవసాయ విధానాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక విధానం, వ్యవసాయ విధానాలకు సంబంధించి ప్రస్తావన అయినా గవర్నరుగారి ప్రసంగంలో పెట్టి ఉండాల్సిందని మా పార్టీ అభిప్రాయపడుతోంది. ఈ ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. మన రాష్ట్రం, మన ప్రభుత్వం వస్తే, ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ వస్తాయనే అభిప్రాయం ఉంది. ఈ అభిప్రాయాన్ని ఉద్యమ పార్టీలు ఎప్పటికప్పుడు చెపుతూ వచ్చాయి. గవర్నరుగారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రాగల అయిదేళ్లలో గ్రూప్-1, గ్రూప్-2, టీచర్, పోలీస్, ఎన్జీవో తదితర ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి స్పష్టత ఇచ్చి ఉండాల్సింది. ఏటా ఎన్ని ఉద్యోగాలు ఇవ్వాలనుకుంటున్నారు? ప్రభుత్వం తనకు తాను నిర్ణయించుకున్న టార్గెట్ ఏమిటన్నది అందులో వ్యక్తం కాలేదు. ఇది తెలంగాణ నిరుద్యోగులకు నిరాశ కలిగించే అంశమే.

1956 నాటికే హైదరాబాద్ దేశంలోని గొప్ప నగారాల్లో ఒకటి. ఆ తరువాత ఎక్కువగా కేంద్ర ప్రభుత్వ సంస్థల్ని మనం హైద్రాబాద్‌కు తెచ్చుకోవటం జరిగింది. డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, హెవీ ఎలక్ట్రికల్స్, విద్య, ఫార్మా మేన్యుఫేక్చరింగ్.... ఇలా అనేక రంగాలలో హైదరాబాద్ దేశంలోనే ఒక తిరుగులేని రీతిలో పెరిగింది. హైదరాబాద్ ప్రత్యేకతల్ని నిలబెట్టుకుంటూ ఇక మీదట కూడా దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో మొదటి వరసలో హైదరాబాద్‌ను ఉంచటానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఆదాయంలో దాదాపు సగానికంటే ఎక్కువ భాగం హైదరాబాద్ నుంచే వస్తున్నది. ఆ నేపథ్యంలో రాజధానికి సంబంధించి, ఇక్కడి ఐటీ, మాన్యుఫేక్చరింగ్‌కు సంబంధించి, పరిశ్రమల్లో అభివృ ద్ధికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. గవర్నరుగారి ప్రసంగంలో అలాంటి స్పష్టత ఏదీ లేకపోవటం వల్ల, ఇకమీదట ఈ ప్రభుత్వం సంబంధిత అంశాల మీద దృష్టి పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేరకంగా, రాగల అయిదేళ్లలో ఈ ప్రభుత్వం చేయబోయే పనులకు సంబంధించి ఒక డాక్యుమెంట్‌లా గవర్నరుగారి ప్రసంగం లేదు అని చెప్పక తప్పటం లేదు. సంక్షేమ కోణం కొంత మేరకు అభినందించదగినదిగా ఉన్నా, అభివృద్ధి కోణం పూర్తిగా మిస్ అయిందని గవర్నరుగారి ప్రసంగాన్ని చూస్తే అర్థం అవుతోంది. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వృద్ధాప్య, వితంతు పింఛన్‌ను రూ.1000/-, వికలాంగుల పింఛన్‌ను రూ.1500/- వరకు పెంచడాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ కొత్త ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే రూ.1000/-, రూ.1500/- తీసుకునే వారి సంఖ్య తక్కువగా ఉంది. ఇంకా మన రాష్ట్రంలో పింఛన్లు రాని వారు అనేక మంది ఉన్నారు. అదే విధంగా భర్తలు వదిలేసిన వారు, వితంతువులైన వారికందరికీ పింఛన్లు ఇచ్చినట్లైతే ఆ అభినందనలు కూడా పూర్తిగా మీకే దక్కుతాయని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. భేషజాలకు, పట్టుదలకు పోకుండా అర్హులైనవారికి నూటికి నూరు శాతం పింఛన్లు మంజూరు చేయాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

మన తెలంగాణా రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులున్నాయి. ఆనాడు గౌరవనీయులు కీ.శే. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు దేవాదుల, ప్రాణహిత, పాలమూరు జూరాల ప్రాజెక్టులకు నిధులిచ్చి వాటి నిర్మాణానికి తోడ్పడ్డారు. మరి ఈ కొత్త ప్రభుత్వం గవర్నర్‌గారి

ప్రసంగంలో ప్రాజెక్టుల గురించి అంత ఆశాజనకంగా చెప్పలేదనేటువంటి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. మా ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెం ప్రాజెక్టు అంటే రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ పనులు రాజశేఖర రెడ్డిగారు ఉన్నప్పుడు చాలా వరకు వేగంగా జరిగాయి. ఈనాడు ఆ పనులు నత్త నడకన నడుస్తున్నాయి. ఆ ప్రాంతంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఆ భూములకు ఈనాటి వరకు రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు. గిరిజనుల భూములను బలవంతగా లాక్కుని పనులు చేశారు, కానీ ఇవాళ పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. ఇలాంటి ప్రాజెక్టులన్నీ మీరు పూర్తి చేయాలి. అదేరకంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి. రైతులు బకాయిలు కట్టలేక, కరెంటు ఇవ్వలేక అనేక ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను సర్వే చేయించి, బకాయిలను రద్దుచేయించి, గోదావరి పరివాహక ప్రాంతంలోనే రైతులకు ఉపయోగకరంగా తీసుకొస్తారని ఈ సభ ద్వారా నేను ఆశిస్తున్నాను.

ఈ హౌస్‌లో మొట్ట మొదటిసారిగా మాట్లాడుతున్నాను. పోలవరం అంశం గురించి ప్రస్తుతం మాట్లాడొచ్చో లేదో నాకు తెలియదు కానీ, మీరు నాకు మైకు ఇచ్చినప్పుడల్లా పోలవరం ప్రాజెక్టు గురించి నా అభిప్రాయాన్ని చెప్పాల్సిన బాధ్యత నాకు ఉంది. అశ్వారావు పేట నియోజక వర్గంలోని రెండు మండలాలు వేలేరుపాడు, కుక్కునూరు మండలాలను పూర్తిగా ఆంధ్రలో కలుపుతామని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ సభ ద్వారా దాని గురించి స్పష్టమైన హామీ ఇస్తారని ఆశిస్తున్నాను. భద్రాచలంలోని నాలుగు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతామని అంటున్నారు.

**3. 15
మ.**

అధ్యక్షా, నా సొంత మండలం వేలేరుపాడు. నాకు ఓటు, రేషన్‌కార్డు, ఇల్లు మరియు పొలం అక్కడే ఉన్నాయి. కానీ నేను ఇక్కడ ఉన్నాను. నాకు ఓట్లు వేసినటువంటి ప్రజలకు ఎన్నికల సందర్భంగా నేను హామీ ఇచ్చాను. నేను ఆ ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేస్తానని. మీ కష్టసుఖాల్లో నేను పాలుపంచుకుంటానని ప్రజలకు చెప్పడం జరిగింది. కాబట్టి తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాసనసభ ద్వారా అఖిలపక్ష కమిటీని ఏర్పాటు

చేసి గిరిజన ప్రజానీకానికి న్యాయం చేసే విధంగా నా నియోజకవర్గంలోని అన్ని మండలాలను తెలంగాణ రాష్ట్రంలోనే ఉంచాలని, నియోజకవర్గంలో ఉండే గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీలను ఆదుకోవాలని ఈ సభ ద్వారా నేను కోరుతున్నాను.

(సభలో చప్పట్లు)

అదే విధంగా నియోజకవర్గంలోని అనేక సమస్యలను సభలో ప్రస్తావించాలని భావించాను.

(ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడేందుకు ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్: వెంకటేశ్వర్లు గారూ, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. దయచేసి కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రి గారూ మాట్లాడండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, మిత్రులు శ్రీ వెంకటేశ్వర్లు గారు చాలా చక్కటి విషయాలను సభలో ప్రస్తావిస్తున్నారు. వెంకటేశ్వర్లు గారికి నేను ఒక రిక్వెస్ట్ చేయదలిచాను. ఏమిటంటే మేము కూడా మా పార్టీ తరపున పోరాటం చేస్తున్నాం. ఇట్లాగే చివరిదాక పోరాటం చేస్తూనే ఉంటాం. అందులో ఎటువంటి సందేహం లేదు. నేను చెప్పేదేమిటంటే మీ పార్టీ అధ్యక్షుల వారెవరైతే ఉన్నారో, మీ పార్టీ కండువ వేసుకుని ఎవరైతే మాట్లాడుతున్నారో, ఆ పార్టీ అధ్యక్షుల వారికి చెప్పండి. జరుగుతున్న పరిణామం అన్యాయమో, కాదో ఆ ఏడుకొండలు వెంకటేశ్వర స్వామి వారే చెప్పాల్సి ఉంది.

(సభలో చప్పట్లు)

అదే విధంగా తెలుగు దేశం పార్టీ వాళ్లు కూడా వారి అభిప్రాయం చెప్పాల్సి ఉంది. అన్ని విషయాలను సభలో ప్రస్తావించుకుందాం. కాబట్టి ఇక్కడొక మాట అక్కడొక మాట మాట్లాడటం కరెక్టు కాదు వెంకటేశ్వర్లు గారూ. మొదట మీ పార్టీ అభిప్రాయమేమిటో అక్కడ తేల్చండి. ఒకవేళ మీ పార్టీ వాళ్లు తేల్చకుంటే మీరే తేల్చుకునే ప్రయత్నం చేయండి. చివరకు అందరం కలిసి పోరాటం చేసి సాధించుకుందాం.

(సభలో చప్పట్లు)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: గౌరవ ముఖ్యమంత్రి గారు తెలుగు దేశం పార్టీ పేరు ప్రస్తావించిన తరువాత కచ్చితంగా క్లారిటీ ఇవ్వాల్సిన అవసరముంది.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, మిత్రుడు వెంకటేశ్వర్లు గారు నియోజకవర్గంలోని పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్డినెన్స్ గురించి ప్రస్తావించారు. కానీ వెంకటేశ్వర్లు గారికి నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆర్డినెన్స్ విషయంలో ప్రభుత్వం క్లారిటీగా ఉంది. వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. అందరూ గుర్తించాలి. తెలుగుదేశం పార్టీలా ఇక్కడొక మాట, అక్కడొక మాట మాట్లాడే ప్రసక్తే లేదు. ఆర్డినెన్స్ విషయంలో మీరు పోరాడండి. ఒకవేళ విషయాన్ని కేంద్రం తేల్చుకుంటే తప్పకుండా అందరం ఆర్డినెన్స్‌పైన కలిసికట్టుగా పోరాడుదాం.

(సభలో చప్పట్లు)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా................

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డిగారూ, తప్పకుండా మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మా పార్టీ గురించి ప్రస్తావించారు. కాబట్టి తప్పకుండా క్లారిఫై చేయాల్సిన బాధ్యత మాపైన ఉంది. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు అన్ని విషయాలను ప్రస్తావించండి. ప్రస్తుతం సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు ప్రస్తావించిన అంశంపైన గౌరవ సభానాయకులు క్లారిఫికేషన్ ఇచ్చారు. సభలో సభ్యులు ప్రస్తావించే అంశాలకు ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉంటుందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్నటి బి.ఏ.సి. సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. రెండవ విషయమేమిటంటే ఈరోజున సభలో గవర్నర్ గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే అంశంపైన మాట్లాడేందుకు వీలైనంత ఎక్కువ మంది

సభ్యులకు అవకాశం ఇవ్వాలనేదే ప్రధానాంశం. తద్వారా ప్రజల్లో ఉన్నటువంటి అపోహలకు, అనుమానాలకు తావు లేకుండా ఉంటుందనేదే నా భావన. చక్కటి వాతావరణంలో చర్చ జరుగుతోంది. దయచేసి అందరూ సహకరించాలి. చక్కటివాతావరణంలో, సాంప్రదాయంలో చర్చ జరిగే విధంగా దోహదపడవల్సిందిగా నేను సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒకే పార్టీకి సంబంధించి రెండు స్టాండ్స్ ఉన్నటువంటి క్రమంలో సభ్యులు సభలో లేవనెత్తినటువంటి అంశానికి స్ట్రెంగ్తెన్ చేయడం కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ మాటలు మాట్లాడారు. ఆ అంశంపై మీకు తప్పకుండా మాట్లాడడానికి అవకాశం కల్పించబడుతుంది. అప్పుడు అన్ని విషయాలను ప్రస్తావించండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, తమరు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయమై మేం తమరిని క్లారిఫికేషన్ అడగలేదు. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు మా పార్టీ పైన, మా మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం, బాధ్యత మాపైన ఉంది. దయచేసి తమరు అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డి గారూ, మీకు ఒక సూచన. గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి వారే నిల్చొని మాట్లాడలేదు. గౌరవ సభ్యులు ఒక పార్టీ తరపున గెలిచి, వారి ప్రాంతం దగా పడిన విషయాన్ని సభలో ప్రస్తావించినప్పుడు మాత్రం గౌరవ ముఖ్యమంత్రి గారు నిల్చొని "మీ ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. కానీ మీ ఆవేదనకు ఈ సభ సంఘీభావం, సహకారంతో పాటు ఏ కండువ ద్వారా నేడు మీరు ఈ సభకు రావడం జరిగిందో ఆ కండువ కప్పుకున్న పార్టీలను కూడా ఒప్పించండనే చక్కటి సూచన చేస్తున్నానని" చెప్పడం జరిగింది. అందులో ఎటువంటి రాజకీయపరమైన దురుద్దేశం గానీ, రాజకీయపరమైనటువంటి ప్రత్యారోపణ లేదు.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: పార్టీల అభిప్రాయం చెప్పడానికి లెజిస్లేచర్ మినిస్టర్ గారు ఉన్నారు. ఇవాళే నియమింపబడిన చీఫ్ విప్ గారున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిపైన క్లారిఫికేషన్ ఇవ్వమని మేం మిమ్మల్ని అడగడం లేదు. దయచేసి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు: రేవంత్ రెడ్డి గారికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా!

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డి గారూ, మీకు మాట్లాడే అవకాశం ఇస్తున్నాను. మాట్లాడండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: స్పీకర్ సార్, ఏడు మండలాలకు సంబంధించి ఏదైతే ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతున్నారో ఆ అంశానికి సంబంధించి గత ఫిబ్రవరి మాసంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు రాజ్యసభలో చర్చకు వచ్చిన సందర్భంగా పూర్తి స్థాయిలో అక్కడ చర్చ జరిగింది. ఆనాడు పెద్దలు ప్రస్తుత ముఖ్యమంత్రి గారు లోక్‌సభలో సభ్యులు. లోక్‌సభలో బిల్లు చర్చకు వచ్చినప్పుడు దానిపైన చర్చ జరగలేదు. కానీ ఆ బిల్లు రాజ్యసభ ముందుకు వెళ్లిన తరువాత విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. చర్చ జరిగిన తరువాతనే మార్చి ఒకటవ తేది 2014న కేంద్రంలోని మంత్రిమండలి దాన్ని ఆమోదించి, ఆ బిల్లును రాష్ట్రపతి వద్దకు ఆర్డినెన్స్ నిమిత్తం పంపిస్తే, మార్చి 5వ తేదీన ఎలక్షన్ షెడ్యూల్ వచ్చింది కాబట్టి ఆర్డినెన్స్‌కు ఎన్నికల కోడ్ నిబంధన అడ్డం వస్తుంది కాబట్టి రాష్ట్రపతి గారు ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగింది. ఆ పెండింగ్ ఫైల్ అంటే ఏదైతే రాజ్యసభలో రాష్ట్రాల విభజన అనే అంశం కేంద్ర ప్రభుత్వం మరియు పార్లమెంట్ పరిధిలోనిది కాబట్టి ఆర్టికల్ 3 ప్రకారం రాజ్యసభలో గానీ, లోక్‌సభలో గానీ విస్తృత స్థాయిలో చర్చ జరిగిన తరువాత మాత్రమే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ గానీ, మార్పులు, చేర్పులు చేయడం గానీ, ఇక్కడి ప్రాంతాలను అక్కడ కలపడం గానీ, అక్కడి ప్రాంతాలను ఇక్కడ కలపడం గానీ చేయాల్సిన ప్రక్రియ. ఆ అంశం రాజ్యసభ, లోక్‌సభకు సంబంధించిన అంశం. ఆ అంశానికి సంబంధించి రాజ్యసభలో పూర్తి స్థాయిలో చర్చ జరిగిన తరువాత ప్రధాన మంత్రి గారు రాజ్యసభ ద్వారా ఈ దేశానికి ఒక అస్యూరెన్స్ ఇచ్చి ఆ రోజున మాట్లాడటం జరిగింది. ఈనాటి తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి గారు ఆనాడు లోక్‌సభ సభ్యుడు. ఆనాడు వారు వ్యతిరేకించలేదు. మేమడిగేదేమిటంటే, ఉదాహరణకు కావేరికి సంబంధించిన జల వివాదం కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాల మధ్య ఉంది. కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడి ఉండొచ్చు అదే విధంగా తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన నాయకులు తమిళనాడు రాష్ట్రానికి అనుకూలంగా మాట్లాడి ఉండొచ్చు. కానీ ఇక్కడ చర్చ అది కాదు. ఇక్కడ చర్చ ఏమిటంటే, ఇక్కడ ఒక ప్రాంతానికి సంబంధించి రాజ్యసభలో ఆ అంశంపైన

చర్చ జరిగినప్పుడు రాజ్యసభ ఆమోదం పొందిన తరువాతనే, కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందిన తరువాతనే రాష్ట్రపతి గారి ఆమోదం నిమిత్తం ఫైల్‌ను పంపడం జరిగింది. కానీ రాష్ట్రపతి గారు తిరిగి తిప్పి పంపిన ఫైల్‌ను శ్రీ నరేంద్ర మోడీ గారు భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ ఫైల్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈరోజున మనమంతా కూడా శాసనసభలో కూర్చొని ఖమ్మం జిల్లాకు సంబంధించిన అంశం పైన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఒకే విధమైన అభిప్రాయంతో ఉన్నదనే ఒక తీర్మానాన్ని 14వ తేదీన సభలో చేద్దామని నిన్న తమరి అధ్యక్షతన జరిగిన బి.ఏ.సి. సమావేశంలో మనమంతా చర్చించుకున్నాం. మా పార్టీ తరఫున కూడా బి.ఏ.సి. సమావేశానికి హాజరుకావడం జరిగింది. నిన్నటి బి.ఏ.సి. సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారితో సహా మనమంతా కూడా ఆ విషయమై మాట్లాడుకున్నాం. కానీ సందర్భం వచ్చింది కదా అని ప్రభుత్వం ఒక రాజకీయ పార్టీ మీదనో, రాజకీయ పార్టీకి చెందిన సభ్యుల మీదనో వత్తిడి తీసుకువచ్చే విధంగా, రాజకీయ ప్రయోజనం పొందే విధంగా మాట్లాడితే ఎట్లా? మేం కూడా మాట్లాడగల్గుతాం. ఆ పనులను కూడా మేం చేయగల్గుతాం. కానీ మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏర్పడింది కాబట్టి కొంత సంయమనం పాటిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర శాసనసభ రాష్ట్ర సమస్యలకు సంబంధించి ఒక ప్రాతిపదిక గురించి చర్చిస్తుందనే భావనతో, తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరిస్తుందనే ఉద్దేశంతో, ప్రజలకందరికీ ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్గించడానికి గాను గౌరవ సభాపతి ఎంపిక విషయంలో గానీ, గౌరవ ఉప సభాపతి ఎంపిక విషయంలో గానీ, శాసనసభ వ్యవహారాల్లో గానీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి సహకరిస్తుంది. అంతేతప్ప రాజకీయపరమైన ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో, అలాంటి ఆలోచన పెట్టుకుని ముందుకు వస్తే మాత్రం మొదటి రోజు నుంచే చర్చల సందర్భంగా కచ్చితంగా సభను సజావుగా నడుపుకోవడానికి ప్రభుత్వానికి కష్టమౌతుంది. మనమంతా ఇక్కడ ఉన్నది సమస్యకు పరిష్కారం కనుగొనడానికి మాత్రమే. ప్రభుత్వం మీది. కావాలంటే ఆ అంశంపైన అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయండి. మన విధానాన్ని నిర్ణయించుకుందాం. మనం చర్చించుకుని మన విధానాన్ని కేంద్ర ప్రభుత్వానికి అవసరమైతే తీర్మానం ద్వారా తెలియజెప్పుదాం. కానీ రాజకీయ ప్రయోజనాలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తే మాత్రం తెలుగు దేశం పార్టీ ఏ మాత్రం అందుకు ఒప్పుకోదు. ఇప్పటికైనా సరే, తమరి

ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయడానికి ముందుకు వస్తే అందుకు తెలుగు దేశం పార్టీ తరపున సహకరించడానికి మేం సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా ....

మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారూ, మాట్లాడండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, సభను నడుపుకోవడమే కష్టమనే ధోరణిలో రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. సభ ఎట్ల నడువాలో ఆ విధంగా నడుస్తుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. వారు ఆపితే సభ ఆగదు.

(సభలో చప్పట్లు)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: ఎట్లైనా ఆపుతాం.

(అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, వారు చెప్పేదెట్లుందంటే జరగాల్సిందంతా జరుగుతోంది. చేయాల్సిందల్లా చేస్తున్నారు. కానీ ఏమి తెలియనట్లుగా వాళ్ల మాట్లాడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి దొంగతనంగా ఆర్డినెన్స్‌ను ఇప్పించిదెవరు?

(అంతరాయం)

రేవంత్ రెడ్డి గారూ, మీరు మాట్లాడేటప్పుడు నేను మధ్యలో ఏమి మాట్లాడలేదు. కాబట్టి నేను మాట్లాడేటప్పుడు మధ్యలో మాట్లాడే ప్రయత్నం మాత్రం చేయవద్దు. Your turn is over. Please hear me.............

అధ్యక్షా, ఈరోజున నేను రెండు విషయాలను చెప్పదలిచాను. ప్రపంచమంతా చూస్తోంది కానీ ఇక్కడ మనం మాత్రమే చూడడం లేదు. దినపత్రికల్లో కూడా కథనాలు ప్రచురితమైనాయి. జూన్ రెండవ తేదీ నాడు ఆగమేఘాల మీద ఢిల్లీకి వెళ్లి కూర్చోని ప్రధాన మంత్రి పైన ఒత్తిడి తెచ్చి ప్రధాన మంత్రి చేత ఒక అప్రజాస్వామికమైనటువంటి దుశ్చర్యకు పాల్పడి పాపానికి ఒడిగట్టిందే చంద్రబాబు నాయుడు గారు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం, అంతరాయం)

ఆ మాటను చంద్రబాబు నాయుడే చెప్పాడు. రెండవ విషయం గురించి చెబుతాను.

శ్రీ ఇ.దయాకర్ రావు: వారెక్కడ చెప్పారండి. మీరే సృష్టించారు. ముఖ్యమంత్రిగా మీరు ఆ విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం, అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, అప్పటి యుపిఎ కేబినెట్ ఆర్డినెన్స్ జారీ కోసం రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారికి పంపిస్తే అనేక పరిణామాలు జరిగి వెనక్కు వెళ్లింది.

(అంతరాయం)

తదనంతరం కేంద్రంలో అధికారం చేపట్టిన ప్రస్తుత ఎన్.డి.ఎ.ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా మేం తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాం. బంద్ కారణంగానే అది వెనక్కు వెళ్లింది. తదనంతరం నేను భారత రాష్ట్రపతి గారికి ఉత్తరం రాయడం జరిగింది. అయినా కూడా మళ్లీ ఆర్డినెన్స్‌ను తెరమీదకు తీసుకువస్తే ఆరోజునే మళ్లీ భారత రాష్ట్రపతి గారికి, ప్రధాన మంత్రి గారికి ఉత్తరం రాయడం జరిగింది. ఆ విషయమ్మై మరొకసారి తెలంగాణ రాష్ట్ర బంద్‌కు కూడా పిలుపునివ్వడం జరిగింది. ఆ బంద్ పైన కూడా ప్రతిపక్షాలు విమర్శలకు దిగాయి. మా పార్టీ సభ్యులు ఆ అంశం నిమిత్తమ్మై పార్లమెంట్‌లో కూడా నిరసన కార్యక్రమాలను చేయడం జరుగుతుందనే విషయాన్ని ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆ విషయం గురించి నేను మాట్లాడితే, ప్రక్క రాష్ట్రముఖ్యమంత్రి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నా పైన మాట్లాడే పద్ధతా? "who are you?" అదేమైనా పద్ధతా? ఎవరి సంస్కారం వారికి ఉంటుంది. నేను ముఖ్యమంత్రి అనే విషయాన్ని కూడా వారు మరచి "who are you" అన్న మాటలు ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా వచ్చింది. ప్రింట్ మీడియాలో కూడా వచ్చింది.

అధ్యక్షా, నేను అనేదొకటే. ఒక పార్టీలో ఉన్న వాళ్లు నైతికతతో మెలగాలి. ఒక పార్టీకి ఒకే పాలసీ ఉంటుంది. రెండు పాలసీలుండవు. ఒక పార్టీకి రెండు సిద్ధాంతాలుండవు. ఒకే సిద్ధాంతం ఉంటుంది. మీ పార్టీకి ఇటు ఈ రాష్ట్రంలో అటు ఆ రాష్ట్రంలో సభ్యత్వం ఉంది. రెండు రాష్ట్రాల్లో బాధ్యత, ప్రాతినిధ్యం ఉంది. రెండు నాలుకలతో మాట్లాడకండి. పార్టీల వైఖరిని స్పష్టం చేయమని నేను అన్ని పార్టీల వాళ్లను కోరడం జరిగింది. ఆ విషయాన్ని తెలుగు దేశం పార్టీ అధ్యక్షుల వారికి కూడా చెబుతున్నాం. వారు ఏమి నిర్ణయించుకుంటారో అది వారిష్టం. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి చప్పట్లు)

(తెలుగు దేశం సభ్యుల చేత సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చర్చ సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల సభ్యులు సహకరించండి. అందరికీ చర్చలో పాల్గొనే అవకాశం కల్పిస్తాను. తాటి వెంకటేశ్వర్లు గారూ, మీరు చర్చను కొనసాగించండి.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, నేను గిరిజనుల ఆవేదన గురించి మాట్లాడాను. అందుకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా మంచిగా స్పందించారు. మీ ద్వారా కూడా మాకు మేలు జరిగింది. అందుకు సంతోషం. కానీ ఇటు వైపు ఆనాటి పాలకులు మరియు ప్రతిపక్షంలో కూర్చొన్న సభ్యులు వాదోపవాదాలు చేసుకుంటున్నారు. సభలో గిరిజన సభ్యులకు ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మేం కండువా ఏది వేసుకున్నప్పటికీ మా బాధ్యత అదే. మేమేమి కోరుతున్నామంటే ముఖ్యంగా ప్రాజెక్టులు నిర్మించవద్దని మేమెక్కడా చెప్పడం లేదు. కానీ ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మించే ముందు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి లక్షలాది మంది గిరిజనులు, దళితులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు సంబంధించిన భూమి ముంపుకు గురౌతుంది కాబట్టి వాళ్లకు సరైన భరోసా ఇచ్చిన తరువాత ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ప్రయోజనం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఏ ప్రాంతం ప్రజల అభిప్రాయాలు ఆ ప్రాంత ప్రజలకు ఉండొచ్చు. నేనేమి తప్పు పట్టడం లేదు. గవర్నర్ గారి ప్రసంగం పైన రెండు, మూడు విషయాలను నేను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలిచాను. మొదటిదేమిటంటే వ్యవసాయానికి సంబంధించిన రైతు రుణ మాఫీ పైన స్పష్టమైన ప్రభుత్వ వైఖరి, హామి నిన్నటి గవర్నర్ ప్రసంగంలో రాలేదు. గవర్నర్ గారి ప్రసంగంలో రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లకు సంబంధించిన అంశాల ప్రస్తావన జరగలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విత్తన పంపిణీ విషయంలో గానీ, ఎరువుల పంపిణీ విషయంలో గానీ రైతులకు సకాలంలో పంపిణీ జరగలేదు. అనేక ప్రాంతాల్లో రైతులపైన లాఠీ చార్జ్ జరిగింది. ఆ పరిస్థితి ఈనాటి నూతన ప్రభుత్వ హయాంలో రాకూడదని నేను కోరుకుంటున్నాను. అదే విధంగా గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో అర్హులైన గిరిజనులకు పోడు

భూములకు సంబంధించిన పట్టాలివ్వడం జరిగింది. ఇప్పుడు కూడా భూమి లేని గిరిజనులున్నారు. వారందరికీ పోడు భూమికి సంబంధించిన పట్టాల విషయమై గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించినట్లైతే బాగుండేదని నేను భావిస్తున్నాను. కొత్త ప్రభుత్వం ఆ విషయమై స్పష్టమైన హామీ గిరిజనులకు ఇస్తుందని కోరుకుంటూ, చిట్టచివరిగా అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందని భావిస్తూ, జలయజ్ఞం క్రింద గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుకుంటూ నాకు సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానం పైన ప్రసంగించే అవకాశం ఇచ్చిన గౌరవ స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జానారెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ కె.జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా ఒక సూచన చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇందాక ప్రస్తావించిన అంశం పైన ఒక సూచన చేయదలిచాను. అటవీ హక్కు అనేది భారత ప్రభుత్వం చేసినటువంటి చట్టం. ఆ చట్ట పరిధిలోనే అన్ని రాష్ట్రాల్లోని గిరిజనులకు అటవీ భూమిని పంపిణీ చేయడం జరుగుతోంది. అంతే గానీ గతంలో రాజశేఖర్ రెడ్డి గారో, మరొకరో చేసినటువంటి పని కాదు. అటవీ హక్కు అనేది భారత ప్రభుత్వం చేసినవంటి చట్టమనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

3.35 ని. ఇదే సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పోలవరం అంశం గురించి చెప్పారు. ఇక్కడి గౌరవ సభ్యులందరూ పోలవరం ముంపు మండలాలలోని గ్రామాలు తెలంగాణలోనే ఉండాలని, ఆర్డినెన్స్ ఉపసంహరించాలని మీరు ప్రయత్నిస్తున్నందున, మీతోబోటు సభ్యులందరూ కూడా ఆ విషయమై పోరాడుతున్నందున, ఈ విషయంలో మీరు కేంద్ర ప్రభుత్వంతో పోరాడడానికి ఇది చాలా మంచి అవకాశం. ఆ పార్టీ నాయకులు ఏమి మాట్లాడినా కూడా ఈ ప్రాంతానికి గానీ తెలంగాణ రాష్ట్రానికి గానీ చాలా ఇబ్బంది కలుగుతుంది. పార్టీల అభిప్రాయాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల సభ్యులందరూ ఒకటే, ఈ ప్రాంత ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చేయడం మీ ధర్మమని తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, తెలంగాణ తొలి శాసనసభలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం నాకు రావడం నిజంగా సంతోషదాయకంగా పరిగణిస్తున్నాను.

60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ప్రజల కల సాకారం కావడంతో యావత్ తెలంగాణ ప్రజలు మనకంటూ ఒక రాష్ట్రం ఏర్పడింది, మన నాయకత్వంలో మనం బాగుపడతామని ఆశిస్తున్నారు, సంబరాలు జరుపుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో అనేక ఘట్టాలు చోటుచేసుకున్నప్పటికీ దీనికున్న చరిత్రను శాసనసభలో ప్రస్తావించాల్సిన అవసరముంది. ఈ ఉద్యమం తొలిదశలో 369 మంది బలిదానమైతే, మలిదశ ఉద్యమం ప్రారంభమయ్యే ముందు నేను శాసనసభ్యునిగా ఉన్న కాలంలో 1999లో అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు డా.రాజశేఖర్ రెడ్డిగారు 41 మంది తెలంగాణ శాసనసభ్యులను శ్రీ డి.శ్రీనివాస్ గారి నాయకత్వంలో సంతకాలు చేపించి వారి అధిష్టానానికి పంపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ అపుడు అదే సభలో శాసనసభ్యులుగా కొనసాగుతున్నారు. వారు, నేను పక్క పక్క సీట్లలో కూర్చునేవారం. డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ శాసనసభ్యులతో ఆంతరంగిక చర్చలు జరుగుతున్నప్పుడు సభ చాలా ఖాళీగా కనపడేది. ఎందుకంటే పార్టీలకు అతీతంగా వారి ఛాంబర్‌లో సభ్యులు చర్చలు జరుపుతుండేవారు. మా పార్టీ శాసనసభ్యులు కూడా ఆ సమావేశాలకు హాజరయ్యేవారు. భవిష్యత్తులో తెలంగాణ కల సాకారమయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కొరకు ఆ ప్రాంత సభ్యులందరూ పార్టీలకు అతీతంగా కృషిచేశారు. ఆ విధంగా తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యేందుకు సహకరించారు.

ఈ దేశంలో తెలంగాణ రాష్ట్రం కోసం మొట్టమొదట తీర్మానం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే. 1997లో కోస్తా ప్రాంతంలోని కాకినాడలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన సభలో తీర్మానం చేయడమే కాకుండా జాతీయ స్థాయిలో పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో తీర్మానం చేసింది కూడా భారతీయ జనతా పార్టీనే. పార్టీ ఏదైనా ఒక విధాన నిర్ణయం తీసుకోవాలంటే విస్తృత స్థాయిలో చర్చలు జరిగిన తర్వాతనే సాధ్యమవుతుంది. చిన్న రాష్ట్రాలు బాగా అభివృద్ధి చెందుతాయనే నినాదంతో భారతీయ జనతా పార్టీ చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మొదటి నుం। సానుకూలంగా ఉంది. చిన్న రాష్ట్రాలలోనే పరిపాలన సమర్థవంతంగా సాగుతుందని, సామాజికన్యాయం జరుగుతుందని భావించిన భారతీయ జనతా పార్టీ నిర్ణయం మొట్టమొదటగా తీసుకున్నందువల్ల, తరవాత దశలో తెలంగాణ ఉద్యమం ఎగిసి, పరస్పర విరుద్ధమైన పార్టీలు కూడా ఒకే వేదికను పంచుకొని ఉద్యమంలో

భాగస్వామ్యమయ్యాయి. అటువంటి ఉద్యమ చరిత్రతో సాధించుకొన్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు విపరీతమైన ఆశలు పెంచుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా తీర్పునిచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు తమిళనాడు, తెలంగాణ సహా మూడు రాష్ట్రాలు మినహా దేశవ్యాప్తంగా మోడీ గారి హవా ఏ విధంగా కొనసాగిందో అందరికీ తెలుసు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలు కుల మత ప్రాబల్యాలకు వ్యతిరేకంగా ...

(అంతరాయం)

ప్రజలు ఏ విధంగా భావిస్తున్నారో, ఏవిధంగా కోరుకుంటున్నారో చెబుతున్నాను. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అలా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉంటే అక్కడ కుల, మతాల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నా కూడా వాటికి అతీతంగా మోడీనాయకత్వాన్ని అంగీకరించి, ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్ర సమితికి ఓటు వేశారంటే మనం అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. దేశవ్యాప్తంగా ప్రజలు మోడీ గారిని ప్రధాన మంత్రి కావాలని కోరుకున్నా, తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రంలో మాత్రం తెలంగాణ రాష్ట్రసమితికి అధికారం అప్పగించారు. ప్రజల తీర్పును మేం శిరసావహిస్తాం. ఈ సభలో మా పార్టీ నుంచి ఐదుగురం మాత్రమే ఉన్నాం కానీ తెలంగాణ ప్రజలు మీపై విశ్వాసం ఉంచి మీకు అధికారం అప్పగించినందున మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాల్సిన బాధ్యత మీ మీద ఉంది. హామీలను అమలుచేసేందుకు మా వంతు సహకారాన్ని మేం అందిస్తాం. ఆ దిశలో మీరు పయనించకపోతే మేం కచ్చితంగా ప్రజల పక్షాన నిలబడతాం. మేం ఐదుగురిమే అయినా పాండవులలాంటి వారం. మహాభారతంలో కూడా పాండవులు అయిదుగురే, కానీ చివరకు ధర్మమే విజయం సాధించింది. మేం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ....

(అంతరాయం)

నేను మిమ్ములను కౌరవులని నేను అనలేదు. నేను కౌరవుల ప్రస్తావన తీసుకురాలేదు. తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో మేం ఐదుగురు సభ్యులం నిజాయతీతో, నిబద్ధతతో వ్యవహరిస్తాం.

(అంతరాయం)

మీరు మిమ్మల్ని కౌరవులుగా భావించుకుంటే నాకు సంబంధం లేదు. మీరు అలా అనుకుంటే నాకు సంబంధం లేదు. ఇవాళ ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తున్నాం. ప్రజలకిచ్చిన

హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ప్రజలకిచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చాల్సిన బాధ్యత మీ మీద ఉంది. అందుకు అనుగుణంగా మీరు పనిచేయాల్సిన అవసరముంది. మీ ఎన్నికల ప్రణాళికలో మీరు ఏమేమి చెప్పారో వాటిని చిత్తశుద్ధిగా నెరవేర్చాల్సిన అవసరముంది. తెలంగాణ రాష్ట్రం వస్తే నవ తెలంగాణ నిర్మితమవుతుందని, మా బిడ్డల బతుకులు బాగుపడతాయని, ఉద్యోగాలు వస్తాయని ఆశించారు. అందుకోసం మీకు ఓటువేసి మిమ్మల్ని గెలిపించినందున వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

కానీ నిన్న గవర్నర్ గారి ప్రసంగం విన్న తరవాత ఎన్నికల ప్రణాళికలో మీరు పొందుపరచిన వివరాలను వివరించినట్లుగా ఉంది తప్ప నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రతిబింబించడం లేదు. భవిష్యత్తులో మా కార్యక్రమాలు ఈ విధంగా ఉంటాయని ఎక్కడా స్పష్టంగా లేదు. చాలా సందర్భాలలో టిఆర్ఎస్ నాయకులు బహిరంగ సభల్లో, ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. ఆ విషయాలనే గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచారు తప్ప అందులో కొత్తదనమేమీ కనపడలేదు. కొత్త రాష్ట్రంలో మీరే మొదటగా ప్రభుత్వం ఏర్పాటుచేశారు కాబట్టి సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. వనరులు సమకూర్చుకోవాలి, సమయంతోబాటు సమయస్ఫూర్తిగా వ్యవహరించి హామీలు నెరవేర్చాలి. కాలం మన కోసం ఆగదు. కానీ ఈ రోజు కొన్ని విషయాలు చూస్తుంటే కలవరం కలుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 450 మెడికల్ సీట్లను రద్దుచేస్తూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. ఇటువంటి సమయాలలో సమయం కోసం ఎదురుచూస్తే సరిపోదు. గాంధీ మెడికల్ కాలేజీలో 50 సీట్లు, నిజామాబాద్ మెడికల్ కాలేజీలో 100 సీట్లు, మిగిలిన ప్రైవేట్ కళాశాలల్లో 250 సీట్లు కోల్పోతున్నాం. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతంలో, జిల్లా కేంద్రాలలో కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు లేనటువంటి పరిస్థితుల్లో 450 మెడికల్ సీట్లు కోల్పోతే దాన్ని భర్తీ చేయలేం. కావున ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరముందని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు వెంటనే కేంద్ర ప్రభుత్వంతో, మెడికల్ కౌన్సిల్‌తో సంప్రదించి 450 మెడికల్ సీట్లను కాపాడుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించాల్సిన అవసరముంది.

ఎందుకంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. సరైన డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది లేరు. నేను నా నియోజకవర్గ శాసనసభ్యునిగా

ఎన్నికైన తరవాత నగరంలోని ఒక అర్బన్ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాను. మీ ద్వారా ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి ఈ విషయాలను తీసుకొస్తున్నాను. గత సంవత్సరం నుంచి కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో పది పడకల ఆసుపత్రి మూతపడింది. అందువలన ఆ ప్రాంతంలోని దళితులు, పేదలకు వైద్య సేవలు అందడం లేదు. ఒకవైపు జిహెచ్ఎంసి, మరోవైపు వైద్య ఆరోగ్య శాఖ మధ్య సమన్వయం లేకపోవడంతో నగరంలోని సుమారు 40 అర్బన్ హెల్త్ సెంటర్లలో పూర్తి స్థాయిలో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది లేరు. ప్రస్తుతం పరిస్థితి అలా ఉంది. దానికి కారణం మీరని చెప్పడంలేదు. దానిని సమీక్షించుకోవాల్సిన అవసరముంది. ఆ విషయంలో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

కొత్తగా ఏర్పడిన తెలంగాణలో అక్షరాస్యత నాకు తెలిసినంతవరకు 68 శాతం మాత్రమే ఉంది. 65 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో తెలంగాణలో 32 శాతం మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. The people who cannot read and write are called illeterates. 68 శాతం అక్షరాస్యత కూడా హైదరాబాద్ రాష్ట్రానికి రాజధాని కాబట్టి, విద్యాసంస్థలు పుష్కలంగా ఉన్నాయి కాబట్టి 68 శాతం ఉంది. పొరుగునున్న పాలమూరు జిల్లాలో కనీసం 50 శాతం అక్షరాస్యత కూడా లేదు. 50 శాతం నిరక్షరాస్యత ఉన్న ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాలంటే మన మీద ఎంత గురుతర బాధ్యత ఉందో అర్థం చేసుకోవాలి. ఇన్ని సంవత్సరాలుగా ఈ పరిస్థితి ఉన్నందున ఎవరినో నిందించడం కంటె, రాజకీయాల కోసం మాట్లాడడం కంటే ప్రస్తుత పరిస్థితి నుంచి మనం ఎలా పురోగమించాలో పక్కాగా ఆలోచించాలి. మీ ఎన్నికల ప్రణాళికలో కె.జి. నుంచి పి.జి. వరకు ఉచిత విద్య, సిబిఎస్ఈ సిలబస్‌తోబాటు పేదవాడికి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అందుకోసం విధివిధానాలను వెంటనే రూపొందించాలి. కె.జి. నుంచి పి.జి. వరకు ఉచిత విద్యతోబాటు సిబిఎస్ఈ సిలబస్ అందించాలంటే తెలంగాణ ప్రాంతంలోని సుమారు 30 వేల పాఠశాలలలో కనీస మౌలికవసతులు లేవు. పాఠశాలలకు మరుగుదొడ్లు లేవు, ఉపాధ్యాయులు తగిన సంఖ్యలో లేరు. తెలంగాణలో సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో చాలా పాఠశాలలున్నాయి. తెలంగాణ ప్రాంతంలో మున్సిపాలిటీలలో మున్సిపల్ పాఠశాలలు లేవు. ఈ దుస్థితి నుంచి మనం కె.జి. నుంచి పి.జి.వరకు ఉచిత విద్య ఎలా అందిస్తామో ప్రభుత్వం వివరించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారు మంచి

పౌరులుగా తీర్చిదిద్దబడడంతోబాటు మంచి సమాజాన్ని పెంపొందించవచ్చు. విద్యార్థులకు, పాఠశాలలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితేనే సాధ్యమవుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించినవారు ఉన్నతోద్యోగాలు పొందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. అందుకు ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొంటారని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మణ్ గారూ, సమయాన్ని దృష్టిలో పెట్టుకోండి.

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా, నేను ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు మాత్రమే చేస్తున్నాను. నేను వ్యక్తిగతంగా విమర్శించడంలేదు, ప్రభుత్వానికి సూచనలు మాత్రమే చేస్తున్నాను. కొత్త ప్రభుత్వం వచ్చినందున మా పార్టీ దృష్టికి వచ్చిన విషయాలను పరిశీలించి మేం కొన్ని సూచనలు మాత్రమే చేస్తున్నాను. ఈ ప్రభుత్వం మాది అనే భావనతో మాట్లాడుతున్నాను. నూరు శాతం అక్షరాస్యత సాధించడానికి ఏమి చర్యలు తీసుకుంటే బాగుంటుందో ప్రభుత్వం ఆలోచించాలి. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అడ్మిషన్లు జరుగుతున్నాయి. డొనేషన్లు లేకుండా పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు ఇస్తారా అని నియోజకవర్గ ప్రజలు శాసనసభ్యులను కోరుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో డొనేషన్లు లేకుండా సీటు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. గత రెండు మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బ్యాక్‌లాగ్ ఉంది. ఆ బ్యాక్‌లాగ్‌ను అప్పటి ప్రభుత్వం చెల్లించాలా, ప్రస్తుత ప్రభుత్వం చెల్లించాలా? నిధులు ఎక్కడనుంచి తెస్తారు? ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యాసంస్థలను నడపలేమని కళాశాలల యాజమాన్యాలు అంటున్నాయి. డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం చెల్లించకపోతే ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇంటికి పంపించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రసమితి ఉద్యమ సమయంలో, ఎన్నికల ప్రచారంలో మూతపడిన పరిశ్రమలను తెరిపిస్తామని చెప్పింది. కానీ మూతపడిన పరిశ్రమలను తెరిపించే ప్రస్తావన గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా లేదు. తెలంగాణాలో అజాంజాహీ మిల్స్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ, డిబిఆర్ మిల్స్, నేతా స్పిన్నింగ్ మిల్, ప్రాగా టూల్స్, ఐడిపిఎల్, ఆల్విన్ లాంటి సంస్థలు చాలా పేరు ప్రఖ్యాతులు గాంచినాయి. కానీ ఆ పరిశ్రమలు మూత పడడంతో కార్మికుల

పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఎక్కడైతే కార్మికులు పూర్తిగా ఉపాధి కోల్పోయారో వారికి తిరిగి ఉపాధి కల్పించేందుకు ఈ సంస్థలను తెరిపించడానికి కొత్త ప్రభుత్వం ఏ రకంగా చేస్తుందో చెప్పవలసిన అవసరమున్నది.

3.55 ప.
సింగరేణి కాలరీస్ వారు ఉద్యమం సమయంలో ఎంత త్యాగం చేశారో అందరికీ తెలుసు. ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ వల్ల సింగరేణి కాలరీస్ అంతా విధ్వంసం అయ్యే పరిస్థితి ఉంది. ఆ విధ్వంసాన్ని సృష్టించే విధానానికి స్వస్తి పలికే విదానానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో గవర్నర్‌గారి ప్రసంగంలో లేదు. సింగరేణి కాలరీస్‌ను కాపాడువలసిన బాధ్యత మన మీద ఉంది. విద్యుత్ ఉత్పత్తి కోసం సింగరేణి కాలరీస్‌ను కాపాడువలసిన బాధ్యత మన మీద ఉంది. కాబట్టి ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. వారు మన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

ఉద్యమం సందర్భంలో నల్గొండలోని ఫ్లోరైడ్ సమస్య గురించి ఎన్నో రకాలుగా చెప్పడం జరిగింది. అక్కడి ప్రజలు 20 సంవత్సరాల వయస్సులోనే 60 సంవత్సరాల ముసలి వారుగా మారిపోయే పరిస్థితి నెలకొంది. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాదితుల గురించి చెప్పలేదు. వారికి త్రాగునీరు ఇవ్వలేకపోయాము. ఊరూరా బారు, బీరు, సారాలాంటివీ ఏరులై పారుతున్నాయి. ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయి. తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యంతో వనరులు సృష్టించే కార్యక్రమం చేపట్టారు. త్రాగడానికి నీరు లేదు, కాని ప్రతి చోట సారా, బీరు అని చెప్పి వారిష్టం వచ్చిన విధంగా లైసెన్సులు ఇచ్చి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. నల్గొండ బాదితులను ఆదుకునే విషయం గురించి చర్యలు ఏమీ తీసుకోలేదు.

గత ప్రభుత్వం ఎస్సి, ఎస్‌టిలకు సంబంధించి బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయలు పెడతామన్నారు. మంచిదే కాని ఎస్సి, ఎస్‌టిల సబ్‌ప్లాన్‌కు సంబంధించి అన్ని రాజకీయ పార్టీల వారు ఉద్యమం చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఒక చట్టబద్ధత తెచ్చారు. దానిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఆ బడ్జెట్‌ను తప్పుదారి పట్టిస్తే, చర్యలు తీసుకుంటామనే విషయాన్ని ప్రస్తావించకపోతే చాలా కష్టం . ఢిల్లీలో పార్లమెంట్‌లో జరిగిన కామన్‌వెల్త్ సదస్సు కోసం ఖర్చు పెట్టే డబ్బంతా దళితులది. దళితుల యొక్క డబ్బులు ఖర్చు పెడుతున్నారు. మన తెలంగాణా రాష్ట్రంలో ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు 85 శాతం మంది ఉన్నారు. ఇంత పెద్ద జనాభాను విస్మరించి ముందుకు పోగలమా, అభివృద్ధి చేయగలమా? సంక్షేమాన్ని

విస్మరిస్తే ఏమవుతుందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. బిసిల యొక్క జనాభా గురించి సబ్ ప్లాన్ గురించి చర్చ వస్తుంది. ఆ విధంగా కేటాయింపులు రావలసి ఉంది. అదే విధంగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అనే దానిని దృష్టిలో పెట్టుకొని దానిని స్వాగతిద్దాము. దాని మీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పూర్తిగా సహకరిస్తాము, సమర్ధిస్తాము. లంబాడీ తండాలను పంచాయితీలుగా చేస్తామన్నారు. దానిని స్వాగతిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు మతపరమైన రిజర్వేషన్‌ను ప్రస్తావించారు. ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగంగా గత ప్రభుత్వాలు ముస్లింలకు నాలుగైదు శాతం రిజర్వేషన్‌ను కేటాయిస్తే కోర్టులు కొట్టివేసి, ఆ ప్రభుత్వాలను మొట్టికాయలు వేశాయి. ఆ విధానం విజయ భాస్కర్ రెడ్డిగారి ప్రభుత్వం నుండి ప్రారంభమైంది. 12 శాతం మైనారిటీలకు రిజర్వేషన్ అంటే రాజ్యాంగ విరుద్ధమైంది. అంబేద్కర్‌గారు సామాజికంగా వివక్షతకు గురైన వారికి రిజర్వేషన్ కల్పించాలని చెప్పారు. కాని ఎవరినో సంతోషపరచడానికి రాజ్యాంగంలోని అంశాన్ని తీసుకోకండి. మైనారిటీలలో పేదరికం ఉంది. అగ్రవర్ణాలలో పేదలున్నారు. అన్ని కులాలలో పేదలున్నారు. పేదరిక నిర్మూలన కోసం చర్యలు తీసుకోవాలి. ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్‌నెస్‌ను క్రైయిటేరియాలోకి తీసుకోండి. వారికి ఆ ప్రాదిపదికన సుమారు 15 శాతం రిజర్వేషన్‌ను పెట్టండి. ఆ రకంగా సమాజాన్ని ముందుకు తీసుకుపోండి.

మిస్టర్ స్పీకర్: చాలా సమయం తీసుకున్నారు. కంక్లూడ్ చేయాండి.

డా.కె. లక్ష్మణ్: సలహాలు ఇస్తాము తప్ప పర్సనల్‌గా క్రిటిసైజ్ చేయడం లేదు. ఇళ్లకు సంబంధించి రూ.3లక్షలతో 125చదరపు గజాలలో రెండు బెడ్ రూమ్స్ గల ఇల్లు ఇస్తామని అన్నారు. ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వ హయాంలో రూ.60 వేలు యూనిట్‌గా రూ.24వేలు బ్యాంక్ లోన్, రూ.30వేలు సబ్సిడీ, రూ.6వేలు మాత్రమే కట్టే విధంగా ఇల్లు కట్టించడం జరిగింది. ప్రభుత్వం చెప్పిన రూ.3లక్షలలో సబ్సిడీ ఎంత? లోన్ ఎంత? ఎంత స్క్వేర్‌ఫీట్ అనేది లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సబ్సిడీ ఎంత? స్టేట్ గవర్నమెంట్ సబ్సిడీ ఎంత? దాని గురించి క్లారిటీ లేదు. రాజీవ్ గృహకల్ప గురించి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో రెండు లక్షల మంది రూ.1000లు కట్టి ధరఖాస్తు చేసుకున్నారు. కాని ప్రభుత్వ భూమి లేదనే నెపంతో ఒక్కరికి కూడా ఇల్లు కేటాయించలేదు. వారికి రూ.950లు వాపసు చేసి ప్రభుత్వం రూ.50ల కమీషన్ కొట్టివేసింది. ప్రభుత్వం రూ.3లక్షలలో ఇల్లు లేని వారికి ఇల్లు ప్రకటించిన నేపథ్యంలో ఇల్లు లేని వారందరూ ఎదురు చూస్తున్నారు. వారంతా ఈ

ప్రభుత్వం మీద ఆశతో ఉన్నారు. ఆ విధంగా ఇల్లు కట్టించే కార్యక్రమం ప్రభుత్వం మీద ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా చక్కటి నివేదికను తయారు చేసింది. అది మన ప్రభుత్వానికి మన రాష్ట్రానికి వచ్చే సందర్భంలో మేము కూడా పూనుకుంటాము.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడవలసిన అవసరం ఉంది. కాని త్రాగడానికి నీళ్ళు, ఉన్న జనాభాకు అనుగుణంగా సప్లై మరియు డిమాండ్‌లో చాలా గ్యాప్ ఉంది. కృష్ణ ఫస్ట్ ఫేజ్ అయిపోయింది. ఆరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి రెండవ ఫేజ్ తీసుకువచ్చాము. మూడవ ఫేజ్ గురించిన ప్రస్తావన గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. కృష్ణ మూడవ ఫేజ్ వస్తే తప్ప రంగారెడ్డి జిల్లాకు నీరు రాదు. ఈ భారీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌కు ర వలసిన అవసరం ఉంది. కృష్ణమూడవ ఫేజ్ ద్వారా కాని గోదావరి నీళ్ల ద్వారా కాని ప్రాణహిత, చేవెళ్ల ద్వారా కాని హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావాలి. ఏ రకంగా అయినా హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావాలి. ఇప్పటి వరకు గోదావరి నీటిని హైదరాబాద్ తీసుకురావడానికి రూ.3వేల కోట్లు ఖర్చు పెట్టారు. అయినా ఇంత వరకు చుక్క నీరు కూడా రాలేదు. డ్రెయినేజ్ ఫెసిలిటీస్ సరిగా లేక చిన్న వర్షం పడినా ఎక్కడికక్కడ నీళ్లు ఆగిపోయి, ట్రాఫిక్ స్థంబించి పోవడం జరుగుతోంది. ఆదుస్థితి నుండి హైదరాబాద్‌ను కాపాడాలి. హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా భావిస్తున్నా, భవిష్యత్తులో ప్రమాద ఘంటికలు మ్రోగే పరిస్థితి ఉంది.

హైదరాబాద్‌లో మెట్రో ప్రాజెక్ట్ పనులు సాగుతున్నాయి. దాని గురించిన ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో లేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రస్తావించారు తప్ప ఇంకొకటి కాదు. భవిష్యత్తు అభివృద్ధి కోసం, తెలంగాణా నిర్మాణం కోసం ఈ అంశాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది.

ప్రాణహిత, చేవెళ్ల జాతీయ హోదా కోసం, పాలమూరు ఎత్తిపోతల పథకం జాతీయ హోదా కోసం, నేదునూరు – శంకరపల్లిలో గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలకు గ్యాస్ కేటాయింపులు, బీజాపూర్ – హైదరాబాద్, హైదరాబాద్ – కర్నూల్, హైదరాబాద్ – మెదక్ తదితర రోడ్లను నేషనల్ హైవేలుగా గుర్తించడానికి, ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండం, కొత్తగూడెంలలో మరిన్ని విద్యుత్ కేంద్రాల నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అందుకుగాను పార్టీలకు అతీతంగా అందరం కలిసి సంప్రదింపులు జరుపుకొని తెలంగాణాను ముందుకు తీసుకువెళ్లడానికి ముందుకు పోదాము. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా మెలిగి మనం నిధులు రాబట్టుకోవాలి.

రైల్వే ప్రాజెక్ట్ పెద్దపల్లి – నిజామాబాద్, కరీంనగర్ – మునగనూరు, సికింద్రాబాద్ – కాజీపేట, సికింద్రాబాద్ 3వ లైన్, 4వ లైన్, కాచిగూడా – బెంగుళూరు విద్యుదీకరణ మొదలైనవి ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెస్తే తప్ప ఇవన్నీ సాధ్యం కావు. తెలంగాణాలో 1/4వ ప్రజలు హైదరాబాద్‌లోనే నివసిస్తున్నారు. హైదరాబాద్‌లో రకరకాల కులాల, మతాల, ప్రాంతాలకు సంబంధించిన వారంతా ఉంటున్నారు. వారందరికీ పూర్తి భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ విధమైన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వారందరికీ రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఈ రోజు 160 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్‌లో 108 కిలో మీటర్లు మాత్రమే పూర్తి అయింది. రేడియల్ రోడ్లు గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చోటు చేసుకోలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. జాతీయ పెట్టుబడి యాజమాన్య గ్రాంట్ సాధించడానికి మనందరం కృషిచేయాలి. గతంలో జహీరాబాద్‌లో నిమ్స్ మంజూరు అయింది, దానికి సంబంధించి 12వేల ఎకరాల భూమి అభివృద్ధి గురించి ప్రస్తావన రాలేదు. వాటి గురించి చర్చించి, వాటి అభివృద్ధి కోసం అడుగులు ముందుకు వేయాలని కోరుతున్నాను.

చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న గీత, కుమ్మరి, కమ్మరి, చాకలి, నాయి, బోయ, చేనేత కార్మికుల సమస్యలు కూడా ప్రస్తావించలేదు. రైతుల రుణ మాఫీకి సంబంధించి వారంతా ఆందోళనలో ఉన్నారు. వారి ఆందోళనను తొలగించవలసిన బాధ్యత ఉంది. గతంలో రుణ మాఫీ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. క్రాప్ లోన్ లక్ష రూపాయల లోపు రుణ మాఫీ అని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ సభ ద్వారా రైతులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నాను. వ్యవసాయం తరువాత అతిపెద్ద రంగం చేనేత రంగం . వారిని కూడా ఆదుకోవాలి. జి.ఒ.నెం.767 రద్దు చేస్తామన్నారు. దాని గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

కల్లును మద్యంగా భావించక్కర లేదు. అది సహజ సిద్ధమైంది. కల్తీ కల్లు అయితే పట్టుకోండి. కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టడం సమంజసం కాదు. నాణ్యమైన కల్లు ద్వారా ప్రొడ్యూస్ చేసే నీరా లాంటి వాటిని ఉత్పత్తి చేయండి. ఆ వృత్తి మీద ఆధారపడిన వారిని కాపాడాలని కోరుతున్నాను. తెలంగాణా గిరిజనుల న్యాయబద్ధమైన కోరికలను తీర్చడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మన తెలంగాణా ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలకు

అతీతంగా అందరం కలిసి అవసరమైతే కేంద్రప్రభుత్వానికి సూచనలిద్దాము. గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా ప్రభుత్వం ప్రజల యొక్క ఆశలు, ఆశయాలు నెరవేర్చడంలో ఖచ్చితంగా ప్రభుత్వం ముందుకు పోతుందని ఆశిస్తున్నాను. మేము అన్ని వేళలా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4.15 సా.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! ایک طویل مدت، جدوجہد اوراحتجاج کے بعد ہماری نئی ریاست تلنگانہ کی تشکیل ہوئی، اوراس مسئلہ میں ناانصافیوں کو بنیاد بنایا گیا تھا،علاقہ واریت کے اندر جو تنگ نظری کے ذریعہ مقامی لوگوں کے ساتھ ناانصافی کی جارہی تھی، اس کے خلاف جدوجہد جاری تھی۔ بے شمار نوجوانوں کی قربانیاں اس میں شامل ہیں، طلبا کے تعلیمی سال جو رائیگاں ہوئے، لوگوں کے اپنے نقصانات، بہت ساری قربانیوں کے بعد آج ہم نئی ریاست کی نئی آسمبلی میں ہیں۔ ماضی کی طرح ہمیں یہ یقین نہیں ہوتا کہ ہم نئی ریاست میں ماضی کو دہرائیں گے، تلنگانہ میں عوام کے ساتھ ناانصافیاں ہوئیں ،ان کے اوپر ظلم وزیادتی ہوئی، ان کی حق تلفی ہوئی، لیکن اگر ان تمام چیزوں کا جائزہ لیا جائے تو ان ناانصافیوں میں سب سے زیادہ ناانصافی اگر کسی سے ہوئی تو وہ مسلمانوں سے ہوئی، سب سے زیادہ پسماندگی میں اگر کوئی ہے تو وہ مسلمان ہیں، تعلیمی پسماندگی ہو، معاشی پسماندگی ہو، ہر میدان میں ہم کو پسماندہ بنا کر رکھا گیا، رنگناتھ مشرا کمیٹی اور سچر کمیٹی کے سفارشات میں یہ بات نمایاں ہے کہ اس ریاست یا اس ملک میں سب سے زیادہ اگر کوئی پسماندہ ہیں تو وہ مسلمان ہیں۔ میں چیف منسٹر صاحب سے توقع کروں گا، میں کیا، چار کروڑ عوام آپ سے امیدیں وابستہ کئے ہوئے ہیں جس میں آپ کو ووٹ دینے والے مسلمان بھی شامل ہیں۔ نئی جماعت، نئی حکومت، نئی ریاست ہے، ماضی کی تاریخوں کو، ماضی کے حالات کو ختم کرتے ہوئے ایک تاریخ رقم کریں اور لوگوں کو اعتماد میں لیں اور ایسے کارنامے انجام دیں جن سے ناانصافیوں کا ہمیشہ کے لئے خاتمہ ہو جائے۔ میں مبارکباد دیتا ہوں وزیراعلیٰ تلنگانہ چندرشیکھر صاحب کو کہ آپ کی عظیم جدوجہد آپ کو اس مقام پر پہنچائی۔ ہمیں بھی آپ سے امیدیں وابستہ ہیں، ہم چاہتے ہیں کہ تلنگانہ کے مسلمانوں کے مسائل حل ہوں۔ یقیناً ریاست کے نئے مسائل آپ کے لئے کوئی چیلنج سے کم نہیں، لیکن پھر بھی ہم توقع رکھتے ہیں کیونکہ آپ ایک senior politician ہیں، بر حالت کا آپ کو اندازہ ہے، آپ اس کو محسوس کرتے ہوئے ریاست کی ترقی کے لئے، ریاست کی خوبصورتی کے لئے، ریاست کی بے روزگاری کے خاتمہ کے لئے ہر میدان میں آپ ایک منصوبہ بند طریقہ سے تلنگانہ کو ایک تاریخی ریاست بنائیں گے۔ اس سلسلہ میں گورنر کے خطبہ میں ٹی آر ایس نے آئندہ پانچ سال کے لئے ریاست اور عوام کے لئے مختلف طبقات کی اپنی ترجیحات، پالسیاں، پروگرام اور اسکیمات پیش کی ہیں۔ یہ بات بہت اچھی ہے کہ ٹی آر ایس حکومت نے آئندہ پانچ برسوں کے لئے ایک لاکھ روپے خرچ کرنے کی تجویز کے ساتھ سماج کے غریب طبقات، SC/ST/BC اور اقلیتوں کی فلاح و بہبود کی طرف توجہ کیا ہے۔ SC/ST Sub Plan کی رقومات مختص کئے گئے، سب پلان کی نگرانی کے لئے خصوصی wing تشکیل دی گئی، بی سی بہبود کے لئے 25 کروڑ روپے علحدہ مختص کئے گئے ،ہماری پارٹی حکومت سے درخواست کرتی ہے کہ علحدہ سب پلان آئندہ پانچ برسوں میں اقلیتی فلاح و بہبود کے لئے دس کروڑ روپے محفوظ کئے جائیں۔ اقلیتوں کے سب پلان کے لئے ریاستی حکومت کو مرکزی حکومت کے تحت فنڈس حاصل کرنے کی ضرورت ہے، جس کی نشاندہی اقلیتوں کے لئے وزیراعظم کے پندرہ نکاتی پروگرام میں کی گئی، اور اقلیتوں کے تمام ریاستی اسکیمات کے تحت خصوصی رقم رکھنی چاہئے۔ اس طرح اس کام کے لئے منصوبہ بندی کمیشن سے منظوری حاصل کرنے کی ضرورت نہیں پڑے گی۔ اقلیتوں بشمول وزیراعظم کے پندرہ نکاتی پروگرام سے متعلق تمام اسکیمات کی عمل آوری کی نگرانی کے لئے دفتر چیف منسٹر یا دفتر چیف سکریٹری میں ایک خصوصی

عہدیدار کا تقرر کیا جائے۔ ہم سالانہ حص لی جانے والی رقم کو جو 2014 اور 2015 کے لئے ایک ہزار کروڑ روپے بڑھا دینے پر حکومت کا شکریہ ادا کرتے ہیں، اور اگلے چار برسوں کے لئے دو ہزار کروڑ روپے مختص کرنے کی ضرورت ہے، اس کا مطالبہ بھی کرتے ہیں۔ ہم تمام اقلیتوں کے لئے بارہ فیصد تحفظات دینے کے مسئلہ پر آپ کے جذبات اور احساسات کی قدر کرتے ہوئے آپ کو یہ مشورہ دینا چاہتے ہیں کہ سپریم کورٹ کی ہدایت پر بی سی۔ای زمرہ کے تحت سماجی تعلیمی پسماندگی کے پیش نظر پسماندہ مسلمانوں کے لئے ریاست میں چار فیصد تحفظات فراہم کئے گئے۔ اس مسئلہ پر ایک خصوصی مرافعہ پر فیصلہ زیر التوا ہے۔ Anti-Muslim, communal forces کو یہ منظور نہیں کہ مسلمانوں کو تحفظات ملیں۔ ہم آپ کو یہ مشورہ دیتے ہیں کہ اس کے اندر ہر طرح کا جائزہ لے کر آئندہ کے لئے اقدامات کریں۔ ہم ٹاٹا انسٹیوٹ آف سوشل سائنس، سنٹر فار اکنامک اینڈ سوشل اسٹڈیز، اڈمنسٹریٹو اسٹاف کالج آف انڈیا، سنٹر فار اسٹڈی آف ڈیولپمنٹ سوسائیٹی دہلی جیسے باوقار تحقیقاتی اداروں کے ذریعہ ریاست تلنگانہ کے تمام اضلاع میں مسلمانوں کی سماجی، معاشی و تعلیمی پسماندگی پر ایک جامع سروے کے لئے حکم جاری کرنے کی حکومت سے خواہش کرتے ہیں۔ سروے کی بنیاد پر ریاستی بی سی کمیشن کے ذریعہ جواے پی تنظیم جدید کے تحت قانون کیا جانا چاہئے، مسئلہ کا مکمل جائزہ لینے کے بعد کسی بھی قانونی رکاوٹ کو دور کرتے ہوئے مسلمانوں کے لئے کوٹہ میں اضافہ کیا جا سکتا ہے۔ میں یہ کہوں گا کہ ٹی آر ایس کی یقیناً مستقل جدوجہد اور ایک طویل عرصہ تک ساٹھ سال کی محنتوں کے بعد ایک ایسا ماحول تیار ہوا کہ ٹی آر ایس پارٹی کو اکثریت حاصل ہوئی۔ پورے ہندوستان میں بی جے پی کی لہر تھی، کسی شخصیت کی لہر تھی، لیکن وہ لہر کا اثر تلنگانہ پر نہیں ہوا، یہاں تلنگانہ کا اثر تھا۔ یہاں نہ نریندر مودی کا اثر کام کیا، نہ بی جے پی کا اثر کام کیا، یہاں ایک ہی ناانصافیوں کے خلاف لڑنے والی ٹی آر ایس کا، تلنگانہ کا اثر تھا، اور اس کا غلبہ تھا، جو آج یہ کامیابی کی شکل میں آپ کے اور ہمارے سامنے موجود ہے۔ میں یہ بھی کہوں گا کہ اردو کے بارے میں گورنر صاحب نے کہا کہ اردو زبان کے تحفظ کے لئے مناسب اقدامات کئے جائیں گے۔ یہاں ہم حکومت سے مطالبہ کرتے ہیں کہ ریاست میں، تلنگانہ میں اردو کو تلگو کے ساتھ مشترکہ سرکاری زبان کا درجہ دیا جائے۔ ریاستی کمیشن کو اہل اردو کے اراکین کی مناسب نمائندگی کے ساتھ تشکیل دینے کی ضرورت ہے۔ جسمانی معذورین کے لئے پندرہ سو روپے اور بزرگ بیوہ خواتین کے لئے ایک ہزار روپے رقم بڑھانے پر ہم حکومت کا شکریہ ادا کرتے ہیں۔ ہم یہ بتانا چاہیں گے کہ شہر حیدرآباد میں جسمانی معذور لوگوں اور بیوہ خواتین کے وظائف غیر ضروری شرائط پر بند کر دئے جا رہے ہیں، کسی نہ کسی بہانہ ان غریب لوگوں کو ستایا جا رہا ہے۔ میں ایک سال کے عرصہ کی رپورٹ آپ کو بتانا چاہتا ہوں۔ تقریباً جتنوں کے وظیفے منظور ہوئے، غریب لوگوں کے، بیواؤں کے، معذورین کے، ہر مہینہ اس میں سے صرف چالیس فیصد لوگوں کو وظیفے دئے جا رہے ہیں۔ اس کی وجہ یہ ہے کہ مشینوں کے ذریعہ فنگر پرنٹس لئے جا رہے ہیں۔ اگر فنگر پرنٹ نہیں آیا تو آئندہ مہینہ لینے کے لئے کہا جاتا ہے۔ تین مہینے مسلسل ناغہ ہوا تو غریبوں کو وظیفہ سے محروم کیا جا رہا ہے۔ چالیس فیصد لوگوں کو وظیفہ مل رہا ہے، ما باقی اکثریتی لوگ وظیفہ سے محروم ہیں۔ میں چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ آپ کی حکومت میں، جیسے ہماری جماعت کا طریقہ ہے، غریبوں کی دعاؤں سے جماعت چلتی ہے، آپ اگر کام اچھا کریں گے، تو غریبوں کی دعائیں آپ کو لگیں گی۔ آج ہزاروں بے روزگار، ہزاروں بیوہ عورتیں پریشان حال ہیں۔

وہ وظیفہ لینے کے لئے پہلی تاریخ سے پانچ تاریخ تک چکر لگاتے ہیں، ان چکروں میں ان کی وظیفہ کی رقم ختم ہو جاتی، پھر وہ دو سو روپے کے لئے بیٹھے رہتے ہیں۔ یہ ایک سنگین مسئلہ ہے، اس طرف حکومت کو توجہ کرنی چاہئے۔ غریبوں کے لئے نئی امکنہ اسکیم کا خیر مقدم کرتے ہوئے ہم حکومت سے خواہش کریں گے کہ شہری اور دیہی امکنہ اسکیمات کے تحت اقلیتوں کے لئے علحدہ کوٹہ مختص کیا جائے۔ شہر کے بنڈلہ گوڑہ علاقہ میں سو ایکڑ سرکاری اراضی موجود ہے۔ ہم حکومت سے درخواست کرتے ہیں کہ اس مقام پر پرانے شہر کے غریبوں کے لئے بڑے پیانہ پر امکنہ اسکیمس شروع کئے جائیں۔ ہم ریاست سے تعلق رکھنے والے این آر آئیز جو خلیجی ممالک میں کام کرتے ہیں، ان کے مسائل کو حل کرنے کے لئے خصوصی شعبہ قائم کرنے کی حکومت کی تجویز کا خیر مقدم کرتے ہیں۔ حکومت کو چاہئے کہ خلیج سے واپس لوٹنے والوں کی باز آبادکاری کے لئے اور خلیج میں برسر خدمت افراد کی بہبود کے لئے جلد سے جلد خصوصی منصوبہ تیار کرے۔ ٹی آر ایس حکومت نے اپنے انتخابی وعدوں کی تکمیل کرتے ہوئے کسانوں کے لئے قرض معافی اسکیم کا اعلان کیا جس کے تحت ایک لاکھ روپے تک کے زرعی قرض معاف کردئے جائیں گے۔ ہماری پارٹی محترم چیف منسٹر صاحب سے درخواست کرتی ہے کہ وہ حیدرآباد کے غریب طبقات کے لوگوں کے برقی بلس اور پانی کے بلس کے بقایہ جات کی معافی کا بھی اعلان کریں تا کہ ان غریب لوگوں کو کسی قدر آپ کی حکومت سے راحت ملے۔ ہم حیدرآباد اور تلنگانہ کے دیگر شہروں میں ریاستی اقلیتی مالیاتی کمیشن کو مختلف اسکیمات کے ذریعہ اقلیتوں کے طبقات کو بنکوں سے جاری کئے گئے ایک لاکھ روپے کے قرضوں کی معافی کا مطالبہ کرتے ہیں۔ ہم یاد دلانا چاہتے ہیں کہ 2008 میں اقلیتی، بی سی، ایس سی، ایس ٹی مالیاتی کارپوریشن کی جانب سے دئے گئے قرضوں کو اس وقت کے چیف منسٹر، وائی ایس راج شیکھر ریڈی نے معاف کردیا تھا۔ ہم حکومت سے درخواست کریں گے کہ بودھن میں واقع نظام شوگر فیکٹری کو ساحلی آندھرا سے تعلق رکھنے والے خانگی انتظامیہ سے فی الفور واپس حاصل کرے۔ ایک دہائی قبل معمولی قیمت پر فیکٹری کو انتظامیہ کے حوالے کردیا گیا تھا۔ بالخصوص حیدرآباد کے مسئلہ پر ہم کہنا چاہیں گے حیدرآباد میں اس وقت پینے کے پانی کی شدید قلت ہے۔ اس مسئلہ کو حل کرنے کے لئے کرشنا فیز تھری اور گوداوری واٹر سپلائی فیز ون کو تیز رفتاری سے مکمل کیا جائے۔ کرشنا فیز تھری اور گوداوری مرحلہ سے پرانے شہر کے علاقوں کے لئے پانی کی سربراہی کی عاجلانہ ضرورت سے پرانے شہر میں نئے reservoir کے قیام میں مدد ملے گی جو تعمیر کئے جا چکے ہیں، لیکن پانی کے عدم اجرائی کے سبب استعمال میں نہیں ہیں۔ 2006 کے اس وقت کے چیف منسٹر راج شیکھر ریڈی صاحب نے پرانے شہر کے لئے ایک package منظور کیا تھا اور وہاں پر بہت سارے کام انجام پائے، دو ہزار پانچ سو کروڑ روپے جاری کئے گئے تھے۔ ہم فنڈس کی عاجلانہ اجرائی کے لئے چیف منسٹر صاحب سے درخواست کرتے ہیں کہ کم از کم ایک ہزار کروڑ روپے پرانے شہر کی ترقی کے لئے جاری کئے جائیں۔ حیدرآباد میں برقی قلت اس قدر ہو چکی ہے کہ تمام قسم کے صارفین کو برقی کٹوتی سے مصیبتوں کا سامنا کرنا پڑ رہا ہے، اور یہ صورت حال اتنی سنگین ہے کہ مانسون کی تاخیر سے اور خشک سالی سے سنگینی بڑھ جاتی ہے تو مستقل طور پر صورت حال کا حل تلاش کرنا ہمارے لئے مشکل ہے۔ آج پرانے شہر میں خصوصاً پندرہ دن سے دن میں چار تا چھ گھنٹے لائٹ بند ہو جاتی ہے، دواخانوں میں مشکلات ہیں، مریضوں کو مشکلات ہیں، بچے امتحانات کی تیاری کرتے ہیں، ان کے لئے مشکلات ہیں، پانی کی سپلائی بند ہو جاتی ہے، برقی کی سربراہی

منقطع ہونے سے دو دو دن تک پانی نہیں آتا، برقی کا مسئلہ اس قدر سنگین ہے۔ آج پرانے شہر میں الیکشن کے بعد سے آج تک بھی میں کہتا ہوں کہ رات کو دو بجے لائٹ بند ہوتی ہے تو صبح چھ بجے کھلتی ہے۔ ایسا معلوم ہوتا ہے کہ ہم حیدرآباد میں نہیں، کسی گاؤں یا کھیڑے میں ہیں۔ چھ چھ گھنٹے، آٹھ آٹھ گھنٹے عوام پریشان ہے، میں چاہوں گا کہ چیف منسٹر صاحب اس خصوص میں توجہ کریں۔ پندرہ دن کے بعد رمضان کا مہینہ ہے، پچھلے رمضان میں بھی ہم کو تکلیفوں کا سامنا تھا، کل ہماری عید ہے، جاگنے کی رات ہے، چھ چھ گھنٹے، آٹھ آٹھ گھنٹے مسجدوں میں عبادت ہوتی ہے، لیکن لائٹ بند ہو جاتی، کوئی پرسانِ حال نہیں ہے، چار چار، چھ چھ سال سے ایک ایک انجینیر ایک ہی سیٹ پر بیٹھا ہوا ہے، کیوں نہیں ٹرانسفر ہوتے ان کے؟ کیوں ان کو ہٹا کر نئے لوگوں کو نہیں لایا جاتا؟ آج عوام کا بہت بڑا حصہ پرانے شہر میں برقی بحران سے بے انتہا پریشان ہے، اور حیدرآباد میں برقی کی بہت سنگین صورت حال ہے، میں چاہوں گا کہ حکومت اس طرف توجہ کرے ۔ Metropolitan Hyderabad علاقے بشمول Information Technology range کے دیرینہ ضروریات کی تکمیل کے لئے خانگی شراکت داری طریقہ کار کے تحت برقی کی چار سو میگاواٹ کی گنجائش ہے، مزید میگاواٹ پراجکٹس کی ضرورت ہے ۔حیدرآباد کے پرانے شہر کو برقی کی سربراہی کے لئے میشورم میں 440 کے وی یا 800 کے وی کے سب اسٹیشن قائم کرنا چاہئے۔ ہم تلنگانہ کے تمام اضلاع میں سوپر اسپشالٹی ہاسپٹلس قائم کرنے کے حکومت کے فیصلہ کا خیر مقدم کرتے ہیں۔ ہم حکومت سے خواہش کریں گے کہ NIMS کے خطوط پر عثمانیہ جنرل ہاسپٹل کو بھی ترقی دی جائے۔ عثمانیہ دواخانہ جو ایک زمانہ میں یہاں کا نمبر ون دواخانہ تھا، کوئی منتری جی بیمار ہوتے یا ان کی طبیعت خراب ہوتی تو وہ عثمانیہ دواخانہ جاتے تھے، آج منتری جی کو پرائیویٹ دواخانہ میں لے جایا جا رہا ہے یا NIMS میں۔ ہمارے کے سی آر صاحب جب بھوک ہڑتال پر تھے، تو ان کو NIMS لے جایا گیا۔ میری ان سے درخواست ہے کہ حیدرآباد کی تاریخی عمارتوں میں ایک خوبصورت اور شاندار عمارت عثمانیہ دواخانہ کی ہے، براہ کرم خصوصی توجہ کر کے ماضی کی طرح اس کو خوبصورت بنائیں اور وہاں کے انتظامیہ کو سدھاریں۔ آج وارڈوں میں کتے پھر رہے ہیں، ڈاکٹروں کی ڈیوٹی برابر نہیں ہے، پولیس کا escort چوبیس گھنٹے رہتا ہے، لاپرواہی سے کوئی مریض مر جاتا ہے اور اس نے رشتہ دار احتجاج کرتے ہیں تو ان کو لے جا کر ریمانڈ کیا جاتا ہے، پولیس کے support سے یہاں پر علاج برابر نہیں ہوتا۔ ایک دواخانہ اتنا عالی شان ہے، اس کو سدھاریں اور اس کو بہتر بنائیں، ہم کو امید ہے کہ چیف منسٹر صاحب اس مسئلہ پر توجہ دیں گے۔ ہم تلنگانہ کی تمام قبائلی، زرعی اور باغبانی یونیورسٹیاں قائم کرنے کی حکومت کی تجویز کا خیر مقدم کرتے ہیں۔ ہم NIMS, حیدرآباد کی طرح ڈائمنڈ یونیورسٹی کو خود مختار موقف دیتے ہوئے علحدہ قانون سازی کے ذریعہ مولانا آزاد نیشنل اردو یونیورسٹی کے طرز پر حیدرآباد میں بھی مکمل اقلیتی یونیورسٹی قائم کرنے کا مطالبہ کرتے ہیں اور اسی نوعیت کی یونیورسٹی نظام آباد میں بھی قائم کرنی کی ہم خواہش کرتے ہیں۔ ہم مطالبہ کرتے ہیں کہ ریاست میں اضلاع کی تنظیم جدید کی عمل آوری کے دوران حیدرآباد ضلع کو جوں کا توں رکھا جائے۔ ہم GHMC کو ختم کرنے اور قدیم Municipal Corporation of Hyderabad کو بحال کرنے کا مطالبہ کرتے ہیں۔ وہ علاقے جو رنگا ریڈی اور میدک میں قدیم بلدیات کے تحت آتے ہیں، انہیں نئے بلدیات یا چھوٹے municipal corporations کی شکل میں قائم کیا جانا چاہئے۔ Municipal Corporation

of Hyderabad ایک سو Divisions پر ہونا چاہئے جیسا کہ 2007 میں GHMC بننے سے قبل تھا۔ دیگر بلدیات میں چھوٹے Municipal Corporations کے Divisions کی تعداد کو آبادی کی بنیاد پر رکھا جائے، ہم اس کا مطالبہ کرتے ہیں۔ جہاں تک نظم وضبط، law and order کا سوال ہے، حیدرآباد کے رکن پارلیمنٹ، صدر مجلس اتحاد المسلمین، جناب اسد الدین اویسی صاحب غیر سماجی عناصر کی سرگرمیوں کی روک تھام کے ذریعہ جرائم پر قابو پانے کے لئے دونوں شہروں کے حساس علاقوں میں بڑی سڑکوں پر سی سی کیمرے نصب کرنے کی حکومت کو تجویز پیش کر چکے۔ حکومت نے سی سی نیٹ ورک کے ذریعہ نگرانی کو مضبوط بنانے کے لئے رضامندی بھی ظاہر کی۔ آج یہ مسئلہ law and order کا ہے، میں چاہوں گا کہ حکومت اس پر توجہ کرے۔ ساتھ ساتھ ایک بات آپ کو یاد دلاؤں کہ اس ایوان کے سینیئر ممبر، ایم آئی ایم کے فلور لیڈر، جناب اکبرالدین اویسی صاحب جو حکومت کی ایک زمین کو بچانے کی کوشش کر رہے تھے، تو ان پر قاتلانہ حملہ کیا گیا، اور اس کے بعد وہ کافی دنوں تک دواخانہ میں رہے، اللہ کے فضل وکرم سے صحت یاب بھی ہوئے، لیکن آج بھی ان کا پیچھا کیا جارہا ہے۔ کون سی طاقتیں ہیں، کیا ہیں، ہم کو پتہ نہیں۔ 18 تاریخ کے دن ریاست کے تمام ٹی وی چینلوں نے یہ خبر نشر کی کہ بنگلور پولیس نے کرائے کے قاتلوں کی ایک ٹولی کو گرفتار کیا تھا جو مبینہ طور پر ایم آئی ایم کے فلور لیڈر، اکبرالدین اویسی صاحب کو نقصان پہنچانے کے ارادے سے حیدرآباد آنے کا منصوبہ بنا رہے تھے۔ ہماری پارٹی ریاستی حکومت سے درخواست کرتی ہے کہ وہ ضلع اننت پور میں گرفتار کئے جانے والی اس ٹولی کی سرگرمیوں کا مذکورہ سازش کے پس پردہ جو افراد ہیں، ان کا پتہ چلانے کے لئے CB-CID تحقیقات کا حکم دے۔ ایوان کے سینیر رکن کے ساتھ اس انداز کی جو تیاریاں کی جارہی ہیں، اور جو منصوبے بنائے جارہے ہیں، حکومت کو چاہئے کہ اس کا سنجیدگی سے نوٹ لے۔ ہم ریاستی حکومت سے اکبرالدین اویسی صاحب کی سکیورٹی میں اضافہ کی بھی درخواست کرتے ہیں۔ میں مطالبہ کروں گا کہ چیف منسٹر صاحب اس طرف توجہ کرکے ہماری بے چینیوں کو دور کریں اور اس بات کو یقینی بنائیں کہ کون ہیں وہ سازشیں کرنے والے اور کون ہیں جن کا اس کے پیچھے ہاتھ ہے، اس کا پتہ لگانے کے لئے اس کی انکوائری ضروری ہے۔ جہاں تک حیدرآباد اور سائبر آباد پولیس کمشنریٹ کو ضم کرنے کی بات ہے، ہم ان کو علحدہ رکھنے کا مطالبہ کرتے ہیں، ان کو ضم نہیں کرنا چاہئے۔ ہم مطالبہ کرتے ہیں کہ حیدرآباد کا law and order مشترکہ گورنر کے حوالے کرنے کے خلاف ریاستی حکومت خصوصی مرافعہ داخل کرے کیونکہ اے پی تنظیم جدید قانون میں یہ شامل کردہ دفعہ میں ماوراء دستور ہے، جو دستور کے خلاف ہے۔ یہ ایوان 14.05.2014 کی صبح کشن باغ میں پیش آئے واقعات پر افسوس کا اظہار کرتا ہے۔ عرش محل میں دوسرے طبقہ کے افراد نے جب حملہ کیا تو بارڈر سکورٹی فورس نے بلا کسی اشتعال کے فائرنگ کردی جس میں تین بے قصور مسلم نوجوانوں کو ہلاک ہونا پڑا، تقریباً 35 مسلم مکانات کو نقصان پہنچایا گیا نذر آتش کیا گیا، ایک درجن مسلم افراد زخمی ہوئے، جن میں بیشتر پولیس فائرنگ کے متاثرین ہیں، بی ایس ایف فائرنگ میں ہلاک ہونے والے افراد کے خاندانوں کو حکومت نے چھ لاکھ روپے ex-gratia کا اعلان کیا، ہم حکومت سے مطالبہ کرتے ہیں کہ ہر غم زدہ خاندان کو ex-gratia کی رقم بڑھا کر دس لاکھ روپے کی جائے۔ ہم واقعہ کی عدالتی تحقیقات کا حکم دینے، خاطی بی۔ایس۔ایف۔ جوانوں کے خلاف مقدمہ چلانے اور فائرنگ کا حکم دینے والے ڈی سی پی، سائبر آباد کی معطلی کے احکام جاری

کرنے کا مطالبہ کرتے ہیں۔ میٹرو ریل حیدرآباد کے لئے ایک نعمت ہے۔ ساتھ ہی ہم پرانے شہر حیدرآباد سے گزرنے والی میٹرو ریل کی ازسرنو خاکہ بندی کا مطالبہ کرتے ہیں کیونکہ مشرقی حصہ کا علاقہ MMTS کے ذریعہ احاطہ کیا جارہا ہے۔ اس لئے اس عصری نقشہ پر کام کرنے کا مطلب پرانے شہر میں تاریخی عمارتوں کے بشمول سیکڑوں عمارتیں منہدم کرنے کے مترادف ہے۔ مہیشورم میں فیاب سٹی کا آغاز نہیں ہوا، چنانچہ ہم مطالبہ کرتے ہیں کہ تمام قسم کی سہولتوں کے ذریعہ اس فیاب سٹی کو خصوصی معاشی زون میں تبدیل کیا جائے۔ ہم حکومت سے چارمینار پیدل راہرو پراجیکٹ کے لئے جلد سے جلد فنڈس جاری کرنے کا مطالبہ کرتے ہیں۔ یہ پراجیکٹ کئی برسوں سے زیر التوا ہے۔ ہم قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے لئے جو حیدرآباد کے پرانے شہر کی بلدی ترقی کے لئے خاص طور پر قائم کیا گیا، سو کروڑ روپے جاری کرنے کا حکومت سے مطالبہ کرتے ہیں۔ نوجوانوں کو فنی تربیت اور روزگار کی فراہمی کے مقصد سے 1978 میں قائم کردہ سیٹون کی سرگرمیوں کو فروغ دینے کے لئے فنڈس جاری کرنے کا ہم حکومت سے مطالبہ کرتے ہیں۔ تمام سرکاری ملازمین کو خصوصی تلنگانہ انکریمنٹ کا خیر مقدم کرتے ہوئے ہم صدارتی حکم نامہ میں زونل سسٹم کو جاری رکھنے کی حکومت سے اپیل کریں گے، کیونکہ دفعہ 37 اے پی تنظیم جدید قانون کے تحت وہ برقرار ہے۔ انسداد فرقہ وارانہ بل کے خطوط پر قانون سازی کی فی الفور ضرورت ہے تاکہ نشانہ بنا کر تشدد کے واقعات اختیار کرنے کے بیجا استعمال کو روکا جاسکے۔ انسداد فرقہ وارانہ بل کو پیش کرنا، یہ وقت کا اہم ترین تقاضہ ہے۔ پولیس کی بد احتیاطی روکنے اور مذہبی لسانی اقلیتوں کے لئے قانون تک رسائی حاصل کرنے کو یقینی بنایا جائے۔ اس سے اقلیتوں کے ساتھ دیگر لوگوں کا بھی اعتماد بحال ہوگا۔ اقلیتوں کے متعلق دیگر مسائل یہ ہیں:۔ اردو اکاڈمی کی تمام اضلاع میں شاخیں قائم کی جائیں ،مناسب structure کے لئے عملہ مختص کیا جائے اور اردو کمپیوٹر سنٹرس قائم کئے جائیں۔ حیدرآباد اور تلنگانہ کے دیگر اضلاع میں سرکاری اسکولوں کی حالت بہت خراب ہے، موجودہ اسکولوں کو بہتر بنایا جائے۔ حیدرآباد اور تلنگانہ کے دوسرے شہروں اور منڈلوں میں اقلیتوں کے غلبہ والے علاقوں میں عملہ کی فراہمی کے ساتھ مزید پرائیمری اور ہائی اسکولس کو قائم کیا جائے۔ سرکاری اردو میڈیم جونیر اور ڈگری کالجس بالخصوص لڑکیوں کے لئے حیدرآباد اور اضلاع میں اقلیتی غلبہ والی آبادی میں قائم کئے جائیں۔ ان کالجس کے لئے مکمل عمارتیں تمام ضروریات سے لیس، اور فنڈس بھی فراہم کئے جائیں۔ حیدرآباد اور دیگر اضلاع میں نئے سرکاری اردو اقامتی اسکولس اور کالجس مکمل سہولیات کے ساتھ تدریسی اور غیر تدریسی عملہ کے ساتھ قائم کئے جائیں۔ قابل لحاظ مسلم آبادی والے شہروں میں انگلش میڈیم ماڈرن اسکولس قائم کئے جائیں۔ SC/ST/BC ہاسٹلس کے طرز پر تمام سہولتوں کے ساتھ پرانے شہر اور تلنگانہ کے تمام بڑے شہروں میں ماقبل اور مابعد میٹرک طلبا اور جونیر و ڈگری کالجس کے طلبا کے لئے نئے سرکاری ہاسٹلس قائم کئے جائیں۔ SC/ST/BC کو دئے جانے والے اسکالرشپس کی طرح اقلیتوں کو بھی اسکالرشپس دئے جائیں۔ Fees reimbursement scheme پر عمل آوری کی جائے۔ اقلیتی طلبا کے لئے آمدنی کی حد کو SC/ST کے طرز پر بڑھایا جائے۔ اقلیتی طلبا کے لئے ملا جلا مابعد اسکالرشپس سے استفادہ کے لئے عمر کی قید ختم کردی جائے۔ اردو میڈیم طلبا کے لئے اسکالرشپس کی رقم کی تقسیم اردو اکاڈمی کے ذریعہ عمل میں لائی جائے۔ فی الحال اقلیتی بہبود کمشنر کے ذریعہ اسکالرشپس کی تقسیم میں کافی تاخیر ہورہی ہے، تاخیر کو ختم کرکے صحیح طریقہ کار کو وضع کیا

جائے۔ ہر ضلع میں SC/ST اسٹڈی سنٹرس کے طرز پر اقلیتی اسٹڈی سنٹرس تمام سہولتوں سے لیس، آراستہ لائبریری کے ساتھ قائم کئے جائیں۔ لسانی فارمولہ پر سختی سے عمل کیا جائے۔ محکمہ اسکول ایجوکیشن اور بورڈ آف سکنڈری ایجوکیشن کو ہدایت دی جائے کہ اسکولس میں دسویں جماعت امتحان میں تلگو کو لازمی زبان کی حیثیت سے اختیار کرنے کے لئے NRIs اور اقلیتی طلبا سے تلگو کے سلسلہ میں اصرار نہ کیا جائے، انہیں تلگو کے بجائے لسانی فارمولہ کے تحت اردو یا اسپیشل انگلش اختیار کرنے کی اجازت دی جائے۔ اردو ٹیچرس کی تربیت کے لئے حیدرآباد کے پرانے شہر میں District Institute of Education and Training قائم کیا جائے۔ ہر ضلع میں اردو میڈیم اسکولس کے لئے Deputy Inspector of Schools کا تقرر کیا جائے۔ حیدرآباد میں جہاں 45% مسلم اقلیتی آبادی پائی جاتی ہے، 1980 کی دہائی تک اقلیتی طلبا کا DEOs کے طور پر تقرر کیا جاتا تھا۔ چنانچہ حیدرآباد کے DEO کی حیثیت سے ایک اقلیتی عہدیدار کا تقرر کیا جائے۔ اردو میڈیم اسکولس کی نگرانی کے لئے ہر DEO دفتر میں خصوصی عہدیداروں کا تقرر عمل میں لایا جائے۔ سروا شکشا ابھیان کے تحت تربیت پانے والے اردو ٹیچرس کو تربیت دے کر انہیں تیار اور فراہم کیا جائے۔ School Assistants اور Secondary Grade Teachers کے عہدوں پر اردو ٹیچرس کے تقرر کے لئے خصوصی DSC قائم کیا جائے۔ اردو ٹیچرس کی تمام مخلوعہ جائیدادوں کو پر کیا جائے جیسا کہ پہلے بھی عمل ہوتا رہا۔ اردو ٹیچرس کی تمام جائدادوں پر تقرر کے لئے اعلامیہ جاری کیا جائے۔ ان کے زمروں میں امیدواروں کی عدم موجودگی میں SC/ST/BC/Women کے لئے جو جائیدادیں مختص کئے گئے، ان کے ذریعہ تقررات عمل میں لائے جائیں۔ ہم حکومت سے اقلیتی لڑکیوں کی اجتمائی شادیوں کے لئے امداد کو ایک لاکھ روپے تک اضافہ کرنے کا حکومت سے مطالبہ کرتے ہیں۔ آخر میں ہم ریاستی حکومت سے مطالبہ کرتے ہیں کہ بیرونی ممالک میں اعلیٰ تعلیم حاصل کرنے والے اقلیتی طلبا کی مدد کے مقصد سے حکومت کو وزارت اقلیتی امور کی اسکیم کے تحت تعلیمی قرض پروگرام شروع کیا جائے۔ ان کے علاوہ این ایس سی سنٹر کی طرح اس وقت کی کارکردگی پرانے شہر کے فروغ، ہنر تربیتی مراکز قائم کرنے کا ہم حکومت سے مطالبہ کرتے ہیں۔

جناب چیف منسٹر (Hon'ble Chief Minister): قادری صاحب! ایک بات بتائیے، ابھی آپ بتا رہے تھے لڑکیوں کی شادیوں کے لئے کچھ رقم کی امداد کرنے کے لئے بولے تھے۔ ابھی کتنے پیسے مل رہے ہیں؟

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): ابھی پندرہ ہزار روپے دئے جا رہے ہیں۔

جناب چیف منسٹر (Hon'ble Chief Minister): آپ ایک لاکھ روپے پوچھ رہے ہیں!

District Minorities Welfare Assistants کے ذریعہ District Minorities Welfare Offices کو مستحکم کیا جائے۔ ریاستی وقف بورڈ کی فی الفور تقسیم عمل میں لائی جائے۔ دونوں ریاستوں کے لئے ایک سال تک موجودہ مشترکہ بورڈ کو برقرار رکھنے کی کوئی ضرورت نہیں، کیونکہ یہ اے پی تنظیم جدید قانون کے خلاف ہے۔ تلنگانہ کے اضلاع میں جہاں کافی اراضی ہے، ہزاروں وقف جائیدادوں کے تحفظ کے لئے جی او کے مطابق ضلع کی سطح پر ٹاسک فورس قائم کیا جائے۔ موسی ندی کی خوبصورتی کے پراجیکٹ کا جو کام رکا ہوا ہے، اس کی ترقی کے لئے میں حکومت سے مطالبہ کروں گا کہ وہ موسی ندی کو خوبصورت بنانے کے لئے اقدامات کرے۔ ناجائز قبضوں کی برخواستگی کے ذریعہ موسی ندی کو پاک کیا جائے، دیکھا گیا ہے کہ کلکٹر کی طرف سے ایک بڑی عالی شان کامپلکس نما اسکول کی بلڈنگ تعمیر کی گئی، وہ بھی موسی ندی میں قائم کی گئی، بے شمار قبضے ہو رہے ہیں۔ اس موسی ندی کو خوبصورت بنانا ہو تو ان قبضوں کو برخواست کر کے موسی پراجیکٹ کے کام کا آغاز کرنا چاہئے۔ میں توقع کروں گا کہ حکومت ان تمام مسائل کی طرف توجہ کرتے ہوئے اس کی یکسوئی کرے گی، شکریہ۔

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, తెలంగాణ తొలి శాసనసభలో గవర్నర్ గారి ప్రసంగంపై జరుగుతున్న చర్చలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ముఖ్యంగా గవర్నర్ గారి ప్రసంగంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం రానున్న 5 సంవత్సరాల కాలంలో కొన్ని మంచి కార్యక్రమాలను చేపట్టడంతోబాటు మరికొన్ని విషయాలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. ముఖ్యంగా రాజకీయ అవినీతితోపాటు లంచగొండితనాన్ని నిర్మూలించడంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో పనిచేస్తుందని చెప్పడం జరిగింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, వారి కుటుంబ సభ్యులకు వారి విద్యార్హతలను బట్టి ఉద్యోగం కల్పించడం, వ్యవసాయ భూమి కేటాయించడం, ఇళ్లు నిర్మించి ఇవ్వడం వంటి విషయాలకు సంబంధించి మంచి విషయాలను గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంచడం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు గడచిన 60 సంవత్సరాలు అందులో ముఖ్యంగా గత 14 సంవత్సరాలుగా జరిగిన ఉద్యమంలో పాల్గొని మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇస్తారా, లేదా? అంతకు మునుపు కూడా ఉద్యమంలో పాల్గొని మరణించిన కుటుంబాలకు కూడా కల్పిస్తారా అనే విషయంపై గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టత లేదు. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు మాట్లాడే సందర్భంలో స్పష్టత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా వృధాప్య పింఛను రూ.1000/-లకు, వికలాంగులకు, వితంతువులకు పింఛను రూ.1500/-లకు పెంచడం ఒక మంచి కార్యక్రమంగా సిపిఐ పార్టీ తరఫున మేము సమర్థిస్తున్నాం. పింఛను సొమ్ము పెంపుదల గురించి మాత్రమే చెప్పారు, ఇంకనూ అర్హత కలిగి ధరఖాస్తులు పెట్టుకున్న వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువులకు పింఛను కల్పించే విషయం చేర్చలేదు. అటువంటి వారిలో అర్హతలున్న కొత్త వారికి కూడా పింఛను మంజూరు చేసే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు కానీ, ప్రభుత్వం కానీ వీటి విషయంలో ఎటువంటి క్రొత్త ఆలోచన చేస్తున్నారో తెలియజెప్పాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో ఉంచిన చక్కటి వాగ్దానాలే తెలంగాణలో తొలుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కారణం అయింది. ఇందులో ఏ ఒక్క కులం, మతం, వర్గం, రైతు కూలీలతోబాటు ఏ ఒక్క వర్గాన్ని విడచిపెట్టకుండా అందరికి మేలు చేసేలా మేనిఫెస్టో విడుదల చేసినందుకు మిమ్మల్ని నమ్మి ప్రజలు గెలిపించారు, గౌరవించారు. ఈ విషయాన్ని మరచిపోవద్దు. అందులో ప్రధానంగా రైతులకు సంబంధించి రుణమాఫీకి సంబంధించి లక్ష రూపాయల వరకు మాఫీ వర్తింప చేస్తామన్నారు. కానీ గవర్నర్‌గారి ప్రసంగంలో మాత్రం లక్ష రూపాయల వరకు రుణం తీసుకొని పంట వేసుకున్న రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అని ఉంది. మా దగ్గర ఈ ప్రభుత్వం ఎన్నికలకు మునుపు ఇచ్చిన మేనిఫెస్టో ఉంది, రైతుల రుణ మాఫీ విషయంలో అందుకు భిన్నంగా గవర్నర్ గారి ప్రసంగం ఉంది. ఇది తగదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇప్పటికే తెలంగాణలో రైతులు వారి బంగారం, పొలం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు మాఫీ అవుతాయనే ఉద్దేశంతో మీకు ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించారు. ఈ విషయాన్ని మర్చిపోద్దు. ఇప్పుడు మీరు మాట మార్చి పంట రుణాలును మాఫీ చేస్తామనడం తగదు, సరైంది కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ విషయమై రైతులు రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళనలు చేస్తూ ఆందోళన చెందుతున్నారు. అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మా పార్టీ కార్యాలయంలో ఈ విషయమై సమావేశం కావడం జరిగింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు రుణ మాఫీలుండాలని రైతులందరూ అడుగుతున్నారు. ఆ మేరకు ప్రభుత్వ బాధ్యత ఉంటుందని మనవి చేస్తున్నాను. సాగునీటి ప్రాజెక్టుల పెండింగు పైన గవర్నర్ గారి

ప్రసంగంలో స్పష్టత ఇవ్వలేదని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల వరకు సాగునీటి వసతి కల్పిస్తామన్నారు. మన రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 24 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలు ఉండగా 95 వరకు జిల్లాల్లో ఉన్నాయి. ఆ ప్రకారం దరిదాపు కోటి ఎకరాలకు సాగునీరందిస్తామని ఎన్నికల వాగ్దానమిచ్చారు, గవర్నర్ గారి ప్రసంగంలో చేర్చారు. సంతోషమే. గతంలో పనిచేసిన రెండు ప్రభుత్వాలు కోటి ఎకరాలకు లక్షకోట్ల రూపాయలు ఖర్చుచేసి జలయజ్ఞం పేరుతో పొలాలకు సాగునీటి సమస్య ఏర్పడకుండా చేస్తామన్నారు. మూడు నుంచి పది సంవత్సరాల్లో పూర్తిచేస్తామన్నారు. కానీ ఎక్కడా కూడా పనులు పూర్తిగావించి పొలానికి సాగునీరందించిన దాఖలాలు కనిపించలేదు. అదే పద్ధతిలో మీరు కూడా ఈ రోజు దరిదాపు కోటి ఎకరాలకు సాగునీరందిస్తామంటూ ఎన్నికల్లో వాగ్దానం చేశారు. అందువల్ల ఉపయోగం లేదు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నీ ఏవిధంగా పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. గోదావరి నదీ ప్రవాహం ద్వారా తెలంగాణ ప్రాంతానికి ఉన్న నీటి లభ్యత ఎంత, కృష్ణా నదీ పరివాహక ప్రాంతం ద్వారా తెలంగాణ జిల్లాలకు నీటి లభ్యత ఎంత కేటాయింపులు ఉంది? మీరన్నట్లు కోటి ఎకరాలకు సాగునీరెలా అందిస్తారో స్పష్టంగా తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయాలన్నింటిపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధితో కాళ్లు, చేతులు వంకర్లు పోయి బాధపతున్న వారి గురించి ఢిల్లీ స్థాయిలో ప్రదర్శనలు చేసుకునే రాజకీయ పార్టీలున్నాయంటే ఎంత దురదృష్టమో ఆలోచించాలి. ఫ్లోరోసిస్ నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టాల్సి ఉందో స్పష్టంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. నల్గొండ జిల్లాలో దిండి ఎత్తిపోతల పథకం గురించి మీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉంది కానీ గవర్నర్ గారి ప్రసంగంలో ఆ విషయాన్ని ప్రస్తావించలేదు. ప్రధానంగా నా దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 3లక్షల ఎకరాలకు నీరందించడం, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలలోని 50వేల ఎకరాలకు నీరందించడం, నల్గొండ జిల్లాలో దేవరకొండ మునుగోడు, నకిరేకల్, భువనగిరి నియోజకవర్గాలలో 2.50లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు త్రాగునీటినందించే నక్కలగండి–దిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం వంటి విషయాల్ని గవర్నర్ గారి ప్రసంగంలో ఉంచకపోవడం చాలా దురదృష్టకరమని తెలియపరచుకుంటున్నాను. గతంలో నేను శాసనసభ్యునిగా పనిచేసిన కాలంలో అప్పటి

ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డిగారిపై వత్తిడి తీసుకొచ్చి సర్వే చేయించి రూ.3500కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రాజెక్టు పూర్తి అయిపోతుందని తెలియజెప్పడం జరిగింది. ఆనాటి ప్రభుత్వం సర్వే చేసినా, పనులు చేపట్టకపోగా ప్రక్కకు పెట్టడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు సీపిఐ పార్టీ నుంచి అనేక సార్లు పాదయాత్రలు, పోరాటాలు, ఉద్యమాలు చేపట్టాము. గత ముఖ్యమంత్రులందరి దృష్టికి తీసుకుపోయాం కానీ ప్రయోజనం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని అనుకుంటున్నాం, ప్రస్తుతం మేమెంతో ఆశగా ఉన్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన నక్కలగండి-దిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య తీవ్రతను గుర్తించి అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తిగావించి నల్గొండ జిల్లాలో ప్రజల్ని ఫ్లోరోసిస్ బారినుండి కాపాడాల్సిందిగా కోరుతున్నాను.

పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించాలనీ, ముంపు ప్రాంతాల్ని కాపాడాలని మనం పోరాటం చేస్తుంటే ముంపు గ్రామాలన్నీ ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం వంటి రకరకాల రాజకీయాలు చేస్తున్నారు. వీటన్నింటిపై కొత్తగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వంపై బాధ్యత ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడునున్నదంటే నిరుద్యోగులు ఉద్యోగాలొస్తాయనీ, ఉద్యోగులు ప్రమోషన్స్ వస్తాయని ఆశించారు. పెద్దఎత్తున ఉద్యమంలో పాల్గొంటే ఆ విషయాలను కూడా గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. దానితోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా విలీనం చేస్తామంటూ ఎన్నికల వాగ్దానంలో ఉండగా గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచలేదు. ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోగా, వారి కాంట్రాక్ట్సను, రెన్యువల్ చేయకపోవడంపై వారందరూ ఆందోళన చెందుతున్నారు. వీటన్నింటిపై తగిన జాగ్రత్తలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. గడిచిన 5 సంవత్సరాల కాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు లక్షకోట్లు ఖర్చుచేసి వారి అభ్యున్నతికి కృషిచేస్తామన్నారు, అందుకు చాలా సంతోషంగా ఉంది. ఇటువంటి అభివృద్ధిని చేసి చూపాల్సింది గానూ, కేవలం కాగితాలు, ప్రసంగాలకే పరిమితమ్మై ఉండకూడదని నేను కోరుకుంటున్నాను. ఎస్టీలకు సంబంధించి 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెబుతున్నారు. మైనారిటీలకు 12 శాతం, ఇటువంటివన్నీ కలిపితే

70-80 శాతం అవుతుంది. మన రాజ్యాంగం ప్రకారం 50 శాతం మించి రిజర్వేషన్స్ ఉండకూడదనే నిబంధన ఉంది. ఆ నిబంధన వలన చిక్కులు వచ్చే ప్రమాదం ఉంది. ఆ క్రమంలో ఏ విధంగా రిజర్వేషన్‌లు అమలుచేస్తారో తెలపాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది.

ఎన్నికల సమయంలో ఎటు చూసినా గిరిజనులందరూ టిఆర్ఎస్‌కు ఓటేస్తామన్నారు. ఎక్కువమంది గిరిజనులు వారి తాండాలనుండి వచ్చి హైదరాబాద్‌లో ఆటోలు నడుపుకుంటూ ఉంటారు. అటువంటి వారందరూ వారి తాండాలకు వచ్చి కారు టిఆర్ఎస్‌కు ఓటేస్తామని చెప్పి ఓటేసారు. వారిని అడిగితే ఆటోలకు ట్యాక్స్ ఉండదనీ, ఇళ్లు కట్టిస్తారనీ, ఎంతో ఆశతో మీకు ఓటేసి గెలిపించారు. మీపై అంతటి ఆశను పెట్టుకున్న గిరిజనుల విషయంలో జాగ్రత్తగా ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. గిరిజన గూడేలను, తాండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా చేస్తామని అంటున్నారు. వాటితోపాటు, వారందరికి వైద్యం, విద్య నిమిత్తం తగినన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. తండాలను పంచాయతీలుగా చేస్తాం, మీరు వెళ్లి సీట్లలో కూర్చోండని అంటే మనమిక్కడ తెలంగాణలో వచ్చి కూర్చున్నట్లే ఉంటుంది తప్ప ఉపయోగం ఉండదు. కాబట్టి గిరిజనుల యెడల శ్రద్ధగా వ్యవహరించి మీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

4.55 సా. శ్రీ ఆర్. రవీంద్రకుమార్: కం

ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో గిరిజన ఆడశిశువుల విక్రయాలు జరుగుతున్నాయి. అంటే గిరిజనులు ఇంకా ఎంత అట్టడుగు స్థాయిలో ఉన్నారో తెలుస్తుంది. వాళ్లు ఆడపిల్లలను పెంచి, పోషించి, చదివించి, పెళ్లిళ్లు చేయలేని పరిస్థితుల్లో, గిరిజనులు ఆడ శిశువులను అమ్ముకునే పరిస్థితి వచ్చింది. దాని గురించి ఈ ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా నాకొక అనుమానం కూడా ఉంది. మీ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీలో గిరిజనులు ఐదుగురు ఎమ్ఎల్ఏలు, ఒక ఎం.పీ. గెలిచారు. గిరిజన శాఖకు ఇప్పటి వరకు మంత్రి కూడా లేరు. ఈ కార్యక్రమాలు అన్నీ ఎట్లా చేస్తారో, ఏం చేస్తారో అనే ఒక అనుమానం కూడా మాకుంది. దయచేసి ప్రభుత్వం ఆన్సర్ చేయాలి. గిరిజనుల సంక్షేమానికి సంబంధించి ఒక గిరిజన మంత్రిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు ఉంటారు, మేం కాదనటం లేదు. ఒక్క గిరిజనుడికి కూడా ప్రభుత్వంలో మంత్రి అయ్యే అవకాశం కల్పించలేదు. ఆ కొరత మాకు కనపడు తున్నది. దయచేసి ఈ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ సభ్యులు గిరిజన శాఖ పోర్ట్‌ఫోలియోను గిరిజన శాసన సభ్యులకు ఇవ్వాలని అంటున్నారు. మా నాయకుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింలకు ఒక మంత్రిత్వ శాఖ ఇస్తే, మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఇవ్వాలనో, గిరిజన శాసనసభ్యునికి మంత్రి పదవి ఇస్తే గిరిజన శాఖ ఇవ్వాలనో, మహిళకు మంత్రి పదవి ఇస్తే మహిళా–శిశు సంక్షేమ శాఖ ఇవ్వాలనేటువంటి ధోరణి మాకు లేదు. ఆ సంస్కృతి మంచిది కాదు. అటువంటి సంకుచిత ధోరణితో ఈ ప్రభుత్వం వెళ్లకూడదు అనే ఉద్దేశంతో, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీలంటే చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం మాది కనుక, ఆ పోర్టు పోలియోలను ముఖ్యమంత్రిగారే స్వయంగా తన దగ్గర పెట్టుకున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు ముస్లిం మైనార్టీల విషయంలో ఒక ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడమే గాకుండా, రెవెన్యూ లాంటి అత్యంత కీలకమైనటువంటి శాఖలను కూడా ఇవ్వడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వం కూడా మేము చేసిన విధంగా చేయలేదు. రాబోయే రోజుల్లో తప్పకుండా గిరిజనులకు, అన్ని వర్గాలకు ఈ ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. అయితే ఇచ్చినప్పటికీ కూడా ఆ శాఖే వాళ్లకి ఇవ్వాలనేటువంటి ఒక సంకుచిత ధోరణితో కాకుండా, సమైక్య రాష్ట్రంలో గత అరవై సంవత్సరాలుగా ఏ వర్గాలైతే వెనుకబడిపోయి ఉన్నాయో, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ఒక ప్రత్యేకమైన కార్యాచరణతో ఈ ప్రభుత్వం పనిచేస్తూ ఉంది. మంత్రి పదవి ఇవ్వలేదు గనుక వారి అభివృద్ధి కుంటుపడుతుందేమో అన్న అనుమానం, బెంగ ఎంత మాత్రం కూడా పెట్టుకోవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం ఆ వర్గాల మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, ఆ వర్గాలను పైకి తీసుకురావాలనేటువంటి కృత నిశ్చయంతో, దృఢ సంకల్పంతో ఉంది గనుకనే, ముఖ్యమంత్రిగారు ఆ శాఖను తానే నిర్వహిస్తానని చెప్పి గతంలో ప్రకటించారు. ఇంతకుముందు మీరు మాట్లాడినప్పుడు నాకు అనుమానంగా ఉంది, నాకు డౌటు వస్తూ ఉంది అనే పలు విషయాలు చెప్తూ వచ్చారు. కనుక ఎటువంటి అనుమానం పెట్టుకోవలసిన అవసరం లేదు. మీ సహాయ సహకారాలు ప్రభుత్వానికి అందించండి. పథకాలు అమలు చేసే విషయంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సూచనలు ఇవ్వండి. తప్పకుండా ఇచ్చిన ప్రతీ మాటను కూడా తు.చ. తప్పకుండా అమలుచేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(టి.డి.పి. సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః చాలా టైం అయింది, దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ః మేడమ్, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, ముఖ్యమంత్రిగారు ఎన్ని శాఖలైనా చూసే అధికారం, అవకాశం ఉంటుంది. మేము ఆలోచించేదేమంటే ముఖ్యమంత్రిగారు చాలా బిజీగా ఉంటారు, అనేక సమస్యలు ఉంటాయి కాబట్టి, గిరిజనుల సంక్షేమం కొరకు అనేక విధాలుగా పాటుపడతామంటున్నారు కాబట్టి, గిరిజన శాసనసభ్యులు మీ పార్టీలో ఐదుగురు గెలిచి ఉన్నారు కాబట్టి, వాళ్లల్లో ఎవరికైనా ఒక మంత్రిత్వ శాఖ బాధ్యతను అప్పగించినట్లయితే ....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం, గిరిజనులకు గిరిజన శాఖే ఇవ్వాలని కాదు, ఒక మంచి శాఖ ఇస్తే చాలు.)

గిరిజనులని మీరు గుర్తిస్తే చాలు సర్. మాకు ఏ శాఖ అనేది అవసరం లేదు. మీకా అధికారం ఉంది.

శ్రీ టి. హరీష్‌రావుః పన్నెండు శాతం రిజర్వేషన్ పెరుగుతుంది.

(సభ్యులు శ్రీ రేవంత్ రెడ్డి మైకు లేకుండా నిజంగా కమిటీ వేయమని అడిగాము.)

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ః 12 శాతం రిజర్వేషన్ అమలైతే సంతోషం. మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. పన్నెండు శాతం రిజర్వేషన్ అమలైతే అందరికంటే ముందు మీకు అభినందనలు తెలపడానికి సి.పి.ఎం. పార్టీ తరపున మేం తప్పకుండా ముందుంటాం. దాంట్లో ఏం తేడా లేదు. అమలు చేసిన తర్వాత అవన్నీ మాట్లాడుకుందాం అధ్యక్షా.

గీత, చేనేత కార్మికుల సంక్షేమం కొరకు ఒక నిపుణుల కమిటీ వేస్తామన్నారు. ఆ కమిటీ త్వరగా వేసి కాలయాపన చేయకుండా గీత, చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా గృహ నిర్మాణానికి సంబంధించి రూ.3 లక్షలతో 125 చదరపు అడుగుల స్థలం ఇస్తామని అన్నారు. అధ్యక్షా ఇప్పుడు హైదరాబాదులో గాని, హైదరాబాదు చుట్టు పక్కల ఉన్న రంగారెడ్డి జిల్లా ఆవుటర్ రింగ్‌రోడ్డులో ఉన్న గ్రామాలలో జీ.ఒ.నెం.493 ప్రకారం ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని బ్యాన్ చేశారు. ఇప్పటివరకూ ఆ జీ.ఒ.ని రద్దు చేసి, వాస్తవంగా విశ్వనగరంగా తీర్చిదిద్దబోతున్న హైదరాబాదులో గుడిసెలున్నవారి ఇళ్ల స్థలాలను తీసుకుని ఈ రూ.3 లక్షలతో ఇళ్లను నిర్మిస్తే బాగుంటుంది . గతంలో ఎస్సీ, ఎస్టీలకు రూ.1,00,00లతో పక్కా గృహాలు, బి.సి.లకు రూ.75,000లు ఇవ్వడం వల్ల కొన్ని ఇళ్లు

స్లాబ్ వరకు వచ్చి, కొన్ని ఇల్లు దర్వాజాల వరకు వచ్చి ఆగిపోయాయి. కొన్ని ఇళ్లకి కిటికీలు, తలుపులు లేవు. కాబట్టి రూ.3 లక్షలు ఇచ్చి కట్టుకోమంటే, అది కూడా ఇబ్బంది అవుతుంది అధ్యక్షా, కాబట్టి అర్హులను ఎంపిక చేసే విషయంలో కానీ, ఇళ్లను నిర్మించే విషయంలో కానీ, ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో జాగ్రత్తగా అమలు చేసి అలాంటి కార్య క్రమాలను ముందుకు పోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా విద్యుత్ విషయంలో మొదట్నుంచి అందరికీ అనుమానం ఉంది. అందరం ఆలోచన చేస్తూనే ఉన్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ విద్యుత్ కొరత చాలా విపరీతంగా ఉంటుంది. దీన్ని అధిగమించడానికి గౌరవ ముఖ్యమంత్రి గవర్నరు గారి ప్రసంగంలో కూడా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. కొనుగోలు తాత్కాలికమైనా, శాశ్వత పరిష్కారం చేస్తే బాగుంటుంది. గత ఐదు సంవత్సరాల క్రితమే శంకర్‌పల్లిలో ఉండే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, కరీంనగర్ జిల్లాలో సంబంధించిన 2100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి శంకుస్థాపన చేసి ఉన్నారు. ఇంతవరకు వాటికి సంబంధించిన పనులు ప్రారంభం కాలేదు. ఇది గ్యాస్ ఆధారిత ప్రాజెక్టు. వెంటనే వాటిని ప్రారంభించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, గ్యాస్ తెప్పించి, ఇక్కడున్న విద్యుత్ కొరతను తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కూడా మీ ద్వారా కోరుతున్నాను.

రైతులకు సంబంధించి వ్యవసాయ పంపు సెట్లకు సంబందించిన సర్‌ఛార్జీల విషయంలో చేస్తామని చెప్పారు. అదీ కూడా గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కూడా లేదు. ఇప్పుడు గ్రామాల్లో వ్యవసాయ సీజన్ మొదలైంది. తెలంగాణలో ఎక్కువగా బోరుబావుల ద్వారా వ్యవసాయం చేసుకొనే రైతులు ఉన్నారు. సర్‌చార్జీలు కట్టటం లేదని అధికారులు స్టార్టర్‌లు పీకి వేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే అవి రిపేరు చేసే పరిస్థితి లేదు. అంతేకాక సర్‌చార్జీల విషయంలో కూడా క్లారిటీ ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా మహిళల పొదుపు సంఘాలకు సంబంధించి పావలా వడ్డీ గురించి గానీ, డ్వాక్రా గ్రూపులకు సంబంధించి గానీ ఇందులో ఎక్కడా పేర్కొనలేదు. వారి గురించి కూడా ఆలోచన చేయ్యాల్సిందిగా మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా పంచాయితీరాజ్‌కు సంబంధించి జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, సర్పంచులు ఉన్నా, పంచాయితీరాజ్‌లో రాజకీయ, పరిపాలన వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయితీరాజ్‌కి కావల్సిన 29విధులు గానీ, అదేవిధంగా మున్సిపాల్టీకి సంబంధించిన 18 విధులు గాని బదలాయిస్తామని ఎన్నికల మానిఫెస్టోలో చెప్పారు. ఈ మాటను గవర్నరు గారి ప్రసంగంలో ఎక్కడా కూడా చేర్చలేదు. దీనిగురించి కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సిందిగా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

చివరగా ఆరోగ్యానికి సంబంధించి ప్రతి జిల్లాకి ఒక సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ కడతామన్నారు. ప్రస్తుతమున్న ఏరియా హాస్పటల్‌లో, జిల్లా కేంద్రంగా ఉన్న హాస్పటల్‌లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో, పి.హెచ్.సి. సెంటర్లో ఎక్కడా కూడా డాక్టర్లు, స్టాఫ్ లేరు. ఎక్కడికక్కడ సిబ్బంది కొరత ఉంది. ముందుగా సిబ్బందిని నియామకం చేసి, ఈ ఆసుపత్రులు సక్రమంగా నడిచే పద్ధతిలో ఆలోచన చేయాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

అదేవిధంగా తెలంగాణలోని బీబీనగర్‌లోని నిమ్స్ హాస్పటల్‌కు సంబంధించి ఎప్పటినుంచో నిధుల కొరత ఉంది. ఆ నిమ్స్ హాస్పటల్‌కు నిధులు కేటాయించి నిమ్స్ ఆసుపత్రిని ప్రారంభం చేయాల్సిందిగా మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

మేడమ్ డెప్యూటి స్పీకర్ః రవీందర్‌గారు కంప్లీట్ చేయండి.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ః హైదరాబాదు నగరాన్ని విశ్వ సుందర నగరంగా ఒక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు, చాలా సంతోషం. ఎందుకుంటే ట్రాఫిక్ సమస్య, కాలుష్యం సమస్య ఉంది. అదే విధంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటున్నారు. మూసీ నదిలో వేసుకున్న గుడిసెలు, పేదవాళ్లకు సంబంధించిన ఇళ్లున్నాయి. మూసీనది మొత్తం ఎన్‌క్రోచ్ చేసి ఇళ్లు కట్టడం వల్ల మూసీ నదికి నీళ్లు వస్తే చాలా ఇబ్బంది అవుతుంది. కనీసం మూసీ నది నుంచి నీళ్లు వస్తే కిందికి పోయే పరిస్థితి లేదు. వీళ్లందరి గురించి ఆలోచన చేసి, ఒక ప్రణాళిక తయారుచేసి, వాళ్లందరికీ ప్లేస్‌మెంట్ చూపించి, షిఫ్ట్ చేసి, పక్కా గృహాలు నిర్మించి ఇచ్చే పద్ధతిలో ఆలోచన చేయాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరాన్ని విశ్వ సుందర నగరంగా తీర్చి దిద్దుతామని ప్రణాళికాబద్ధంగా చేయకుండా ఒట్టి మాటలు చెబితే కష్టం.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది యువకులు, విద్యార్థుల మీద అనేక్మైన కేసులు ఉన్నాయి. ఈ కేసులు ఎత్తివేసే విషయంలో కూడా గవర్నరుగారి ప్రసంగంలో లేకపోవడం అన్నది చాలా బాధాకరం. చాలామంది యువకులు మనకోసం ఎదురుచూస్తూ

ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చింది, మామీద ఉన్న కేసులన్నీ ఎత్తి వేస్తారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ఎదురు చూస్తున్న తరుణంలో ఈ కేసులు ఎత్తివేసే విష యంలో కూడా ఎక్కడా స్పష్టత లేదు.

తెలంగాణ రైతాంగం , వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువకులు, నిరుద్యో గులు వారికి అనేక సమస్యలకు సంబంధించి మీమీద ఎంతో నమ్మకంతో ఉన్నారు. ఈ నమ్మకాలను వమ్ము చేయకుండా, సమస్యలన్నీ పరిష్కారం చేయాలి. నవ తెలంగాణ నిర్మా ణంలో, తొలి శాసన సభలో, తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమస్య లన్నీ పరిష్కారం చేసిన రోజున శాసనసభలో మేమందరం ఉన్నాం అని గర్వపడే పద్ధతిలో మీరందరూ రానున్న రోజుల్లో ఆయా కార్యక్రమాలన్నీ పూర్తి చేయాలని ప్రభుత్వానికి తెలి యజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా మేడం, ఈరోజు తెలంగాణలో తొలి శాసనసభలో గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకమైన అభినందనలు. నిన్న గవర్నరుగారు చేసిన ప్రసంగంలో దాదాపు 14 అంశాల మీద మేము రూల్ 20 ప్రకారం కార్యదర్శిగారి ద్వారా ప్రభుత్వానికి సవరణలు అందజేశాము. ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావన రాని అంశాల్లో స్పష్టత రావాలనే ఉద్దేశంతో ఈరోజు కార్యదర్శిగారి ద్వారా కొన్ని సవరణలను మీకు అందజేశాం. ఈరోజు ప్రధానంగా నేను మాట్లాడే అంశం పోలవరం గురించి. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్ ద్వారా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఈరోజు భయాందోళనలో ఉన్నాయి. అందులో నా నియోజక వర్గానికి చెందిన నాలుగు మండలాలు అయిన భద్రాచలం, చింతూరు, కూన వరం, బూర్గంపహాడ్, పూర్తిగా సీమాంధ్రలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసు కొచ్చింది. దీంతో ఆ ప్రాంత ప్రజానీకం, విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు. ఇప్పుడు పాఠశాలలు ప్రారంభమయ్యాయి, మా భవిష్యత్తు ఏంటి అని అడుగుతున్నారు. భద్రాచ లంలోని పాత టౌన్ తెలంగాణకు చెందుతుంది, మిగతా సగభాగం ఆంధ్రా ప్రాంతానికి చెందుతుంది. పాత టౌన్‌లో ఉన్న పిల్లలను ఫలానా ప్రభుత్వ హైస్కూల్‌లో జాయిన్ చేయాలంటే అనేక నిబంధనలు ఎదురవుతున్నాయంటూ ఈరోజు కూడా భద్రాచలం నుంచి ఫోన్లు వస్తున్నాయి. భద్రాచలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను, ఖమ్మం జిల్లా లోని ఉన్న కుక్కునూరు, వేలేరుపాడు, పాల్వంచ మూడు మండలాలు కలిపి ఈ ఏడు మండలాలు యథా తథంగా ఖమ్మం జిల్లాలోనే తెలంగాణాలోనే ఉంచాలని సి.పి.ఎం. పార్టీ మొదటినుం। చెప్తూ వచ్చింది. నేను ఆ ప్రాంత ప్రతినిధిగా, మా సోదరుడు సభ్యులు శ్రీ టి.

వెంకటేశ్వరరావు చెప్పినవిధంగా, ప్రభుత్వం చెప్పిన లెక్క ప్రకారం నా ఊరు ఆంధ్రాప్రాంతంలో ఉంది. నా ఊరు, నా ఇల్లు నా పూర్తి నివాసం ఆంధ్ర ప్రాంతంలోనే ఉంది. నా తండ్రిగారు కూడా అక్కడే నివాసం ఉన్నారు. ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం అక్కడ పోలవరం ప్రాజెక్ట్ కడితే మొత్తం మునిగిపోతుంది. నీళ్లేమో ఆంధ్రాకి, మునిగేది మేమా? అక్కడంతా ఆదివాసీలు, గిరిజనులున్నారు ఉన్నారు. పోలవరం డిజైన్‌ను మార్చవలసిందే. కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్‌ను వెనకకు తీసుకోవాలి. కేంద్రప్రభుత్వం ఆ మండలాలను ఆంధ్ర ప్రాంతానికి అలాట్ చేసినప్పుడు సి.పి.ఎం. పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ గారు కూడా రాష్ట్రపతి గారికి లేఖ రాశారు. అయ్యా ఈరోజు మా ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ముఖ్యంగా గిరిజనులు మునిగిపోతారనే భయంలో ఉన్నారు. పోలవరం డిజైన్ మార్చవలసిందే. ఆ గ్రామల్ని యధాతథంగా ఉండేలా ఆ ఆర్డినెన్స్‌ను వెనక్కి తీసుకోవాలని మా సి.పి.ఎం. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాష్‌కారత్ రాష్ట్రపతిగారికి లేఖ ఇచ్చినప్పటికీ, మొన్న హడావిడిగా మే నెల 29వ తేదినాడు ఆర్డినెన్స్‌ను కేంద్రప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందంటే ఏమనుకోవాలి? ప్రజలంతా చాలా భయాందోళనలో ఉన్నారు. ఎందుకంటే ఇవాళ పీసా చట్టం ఉంది, గ్రామ సభల తీర్మానం మొదలైనవన్నీ ఉండగా ఏ బేసిస్‌లో చేస్తారని నేను ప్రశిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తొందరుపాటు నిర్ణయం వెంటనే వెనుకకు తీసుకోవాలి. నిన్న ముఖ్యమంత్రిగారు కూడా రేపటి బి.ఎ.సి. మీటింగ్‌లో చర్చిద్దామన్నారు. కానీ ఈరోజు నాబాధ ఏమిటంటే, పాఠశాలలు ప్రారంభమయ్యాయి. అనేక ప్రభుత్వ కార్యకలాపాలు నడుస్తున్నాయి. అందువల్ల, ఈరోజు ఆందోళన కలుగుతుంది. తక్షణం కేంద్రప్రభుత్వం పోలవరంలో ముంపు గ్రామాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను వెనకకు తీసుకోవాలని, ఆంధ్రాలో కలపటానికి వీలులేదని, యధాతథంగా ఉంచాలని కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలోని పది నియోజక వర్గాలు తెలంగాణలోనే ఉన్నాయి. కేంద్రం నుండి విభజన బిల్లు వచ్చినప్పుడు పది జిల్లాల్లో 119 నియోజకవర్గాలున్నాయి. 119 నియోజక వర్గాలలో అశ్వారావుపేట, పినపాక కూడా ఉంది. చత్తీస్‌గడ్, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకుండా చట్టం ఎట్లా చేస్తారని నేను అడుగుతున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో స్పష్టంగా వివరించి ఉన్నట్లయితే బాగుండేదని నా అభిప్రాయం.

మన రాష్ట్రంలో నేను ఐదు రోజులు ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నాను ఎందుకంటే నా ప్రాంత ప్రజలు, నా నియోజకవర్గ ప్రజలు, గిరిజనులందరూ అనాదలయ్యే పరిస్థితి నెలకొంది. గౌరవ హోం మినిష్టరు , గౌరవ ముఖ్యమంత్రి కలిసి ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఈటెల రాజేందర్‌ను నా దగ్గరకు పంపారు. దీన్ని ఇప్పటికే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, ఢిల్లీలో కూడా దీనిపై చర్చించి వెనకకు తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చిన

తరువాత నేను ఆమరణ నిరాహార దీక్షను విరమించడం జరిగింది. పోలవరం ప్రాజెక్ట్‌కు నేను వ్యతిరేకిని కాదు, పోలవరం ప్రాజెక్ట్ కట్టండి, కానీ ముంపులేని ప్రతిపాదనలున్నాయి. గోదావరికి ఇరువైపులా పాపికొండలున్న చోట టన్నల్ ద్వారా నీటిని విశాఖపట్టణంకు తీసుకుపోవచ్చు. కృష్ణా, గుంటూరుకు తీసుకుపోవచ్చు. కాబట్టి అక్కడ ప్రత్యామ్నాయాలున్నాయి. ప్రముఖ ఇంజనీర్లు అయిన విద్యాసాగర్‌రావుగారు, హనుమంతురావు గారు చెప్పిన ప్రకారం డిజైన్ మార్చవలసిందేనని తెలియచేస్తున్నాను. ఈ రెండు విషయాలకు సంబంధించి ఎల్లుండి మన రాష్ట్ర శాసనసభలో కూడా తీర్మానం చేయడం జరుగుతుంది కాబట్టి తర్వాత అన్ని విషయాలు మాట్లాడుతాను. వెంటనే ఆర్డినెన్స్‌ను వెనకకు తీసుకోవాలి. పోలవరం డిజైన్‌ను మార్చాలని డిమాండ్ చేస్తున్నాం.

రెండవది ఏమంటే, రైతులు రుణాల గురించి చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఒక స్పష్టత వచ్చినప్పటికీ, ఎన్నికలకు ముందు లక్ష రూపాయలలోపు ఉన్న రుణాలను రద్దు చేస్తామని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తన మానిఫెస్టోలో పేర్కొందని, దానిపై ముఖ్యమంత్రిగారు చెప్పిన వివరణ స్పష్టంగా లేదని, దీర్ఘకాలిక రుణాలు వ్యవసాయాభివృద్ధికి, మోటారు వేయడానికి, భూమి అభివృద్ధి చేయడానికి సంబంధించి కూడా లోన్స్ తీసుకున్నారు.

వ్యవసాయాభివృద్ధికి, మోటార్ వేయడానికి రైతులు రుణాలు తీసుకున్నారు. కాల పరిమితి లేకుండా తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి. ఎస్సీఓ లక్ష రూపాయల రుణాలు, వ్యవసాయాభివృద్ధికి, పంటకు గాని ఏ బ్యాంకులో నుంచి తీసుకున్న రుణాలు రద్దు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ తరుపున కోరుతున్నాను. 2011 సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో 60 లక్షల మంది కౌలుదారులను గుర్తించారు. తెలంగాణలో 12 లక్షల మంది కౌలుదారులు ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. వీరికి కూడా రుణ మాఫీ వర్తించే విధంగా ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకోవాలి. మన తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల మందిలో వృత్తిదారులు వివిధ వృత్తులలో ఉన్నారు. వారికి సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలి. సమాచార హక్కు చట్టం గురించి గవర్నర్ గారు ప్రస్తావించలేదు. . వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ క్రింది 2 లక్షల మంది పని చేస్తున్నారు. దీన్ని కూడా క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరుతున్నాం. అంగన్‌వాడి

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. బీడీ కార్మికులకు వేతనం రూ.1000 ఇస్తున్నారు, కనీసం రూ.2000 ఇవ్వాలని కోరుతున్నాం. వికలాంగులకు, మైనారిటీలకు సబ్‌ప్లాన్, ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. కార్పొరేట్ విద్యాలయాలలో 25 శాతం ఉచిత విద్యను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా అమలు చేయాలి.

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సౌకర్యాలు అందించాలి. దుమ్ముగూడం ఎత్తిపోతల పథకాన్ని 2005లో ప్రారంభించారు. నా నియోజక వర్గంలో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో, పనిచేయకుండా ఉన్నాయి, వాటిని పునరుద్ధరించాలని కోరుతున్నాం. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడడానికి ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి, దాదాపు 90 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి ఎన్ని ఇబ్బందులొచ్చిన, ఎన్ని కష్టాలొచ్చిన భయపడకుండా తెలంగాణ రాష్ట్రసాధనకు పాటుపడిన మిమ్మల్ని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత శాసనసభ ఉపసభాపతిగా చేస్తూ ఆ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, సహకరించిన అన్ని పార్టీల నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ సాధన సాకారం అయినందుకు, తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ఉద్యమంలో అశువులు బాసిన వారికి జోహార్లు అర్పిస్తూ, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

నేను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో మున్సిపల్ కమీషనర్‌గా గతంలో పని చేశాను. ఉద్యోగంలో తెలంగాణ ఉద్యోగుల పట్ల, తెలంగాణ ప్రాంతం పట్ల వివక్షత జరుగుతున్నప్పుడు, ఏమిచేయాలనే మదనపడుతున్న సమయంలో కేసీఆర్ గారు చావును సైతం లెక్కచేయకుండా 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో' భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మించినతెలంగాణ పోరాటంలో కేసీఆర్ గారికి చేదోడువాదోడుగా ఉన్నానని చెప్పడానికి చాలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి శాసనసభలో నాకు ఈ స్థానం కల్పించిన ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా పాదాభివందనాలు చేస్తున్నాను.

దేశ స్వాతంత్ర్యంలో ఒక్క నెత్తుటిచుక్క కారకుండా ఉద్యమాన్ని నడిపిన ఆ మహాత్ముడు గాంధి అయితే అహింసా మార్గంలో తెలంగాణాను సాధించింది మా మహాత్ముడు 'కేసీఆర్' అని గర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

బంగారు తెలంగాణ సాకారం కోసం గవర్నర్ గారు తన ఉపన్యాసంలో 60 సంవత్సరాల తెలంగాణ పోరాటం, అసాధ్యమనుకున్న తెలంగాణ తెచ్చింది మా కేసీఆర్ అధ్యక్ష కేవలం తెలంగాణ కోసం పోరాటం చేసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే ఈరోజు తెలంగాణ ప్రజల కల సాకారమవుతుందనే ప్రజలు ఎంతో నమ్మకంతో ఈ స్థానంలో మమ్మల్ని, ముఖ్యమంత్రిగారిని కూర్చోబెట్టారు. మా అధ్యక్షులు కేసిఆర్ గారు ఎన్నికల మేనిఫెస్టోను తు.చ. తప్పకుండా నూటికి నూరు శాతం కార్యరూపం దాల్చుతుందనే నమ్మకం మాకందరికీ ఉంది. మా ఎన్నికల మేనిఫెస్టోను మేము భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా భావించి నూరు శాతం రాజకీయ అవినీతి రహిత సామ్రాజ్యంగా నిర్మించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో మా ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఇందులో ఎవరూ ఎలాంటి అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. తెలంగాణ పోరాటం ఎందుకంటే ఒక చిన్న పిల్లవాడు ఏమి చెప్పాడంటే, నీరు, నిధులలో అన్యాయం, అడుగడుగునా అణచివేత, తెలంగాణ అని మాట్లాడినవారి మీద కేసులు, అన్యాయాలు చేసి ఇబ్బందులు పెట్టిన పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసు. తెలంగాణలో భూమి బంగారం లాంటి భూమి కానీ చుక్క నీరు లేదు. మా మహబూబ్‌నగర్ జిల్లాలో పదహారు రోజులకొకసారి తాగునీరు వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణలోని ప్రతి జిల్లాలో కనీసం లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే కృతనిశ్చయంతో కేసిఆర్ గారున్నారు. వారి పైన పూర్తి నమ్మకం మాకుంది. ఇపుడు కేసిఆర్ గారు ఆదేశిస్తే వారి ఆదేశాలను తు.చ. తప్పకుండా, గురి తప్పకుండా పాటించే, అమలుచేసే వ్యక్తి మా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ హరీశ్ రావు గారి పైన కూడా మాకు పూర్తి విశ్వాసముంది. మా ముఖ్యమంత్రి కేసిఆర్ గారు చెప్పినట్లుగా ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలు శ్రీ హరీశ్ రావుకు ఉన్నాయని మాకు పూర్తి విశ్వాసముంది.

అధ్యక్షా, చాలా మంది సామాజికన్యాయం గురించి మాట్లాడుతున్నారు. సామాజిక న్యాయమంటే పదవులు అప్పజెప్పి చేతులు దులుపుకోవడం కాదు. మనకందరికీ

రిజర్వేషన్లున్నాయి. మహాత్ముడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రిజర్వేషన్లు కల్పించారు. అయినా రిజర్వేషన్ల వలన కొంత మందే లాభపడ్డారు కానీ సామాన్య ప్రజలు చాలా మందికి ప్రయోజనం కలగలేదు. అట్టడుగున్న బడుగు బలహీనవర్గాలు, ప్రజలు ఆత్మగౌరవంతో బతకడానికి అవకాశాలు కల్పించడమే అసలైన సామాజికన్యాయం. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్రమూ వెచ్చించనంత మొత్తం వచ్చే అయిదేళ్లలో లక్షకోట్లు కేటాయించింది. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను హుస్సేన్‌సాగర్ ఆధునికీకరణకు, శుద్ధి చేయడానికి, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్‌లో రోడ్లు వేయడానికి వినియోగించారు. కానీ మా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ నిధులను పూర్తిగా ఆయా వర్గాలు నివసించే ప్రాంతాలకు, వారికి ప్రయోజనం కలిగించే పనులకు మాత్రమే వినియోగిస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది. తెలంగాణ ప్రాంతంలోనున్న 10 జిల్లాలలో 90 శాతం ప్రజలు వృత్తికులాలకు సంబంధించినవారు. నేతకార్మికులు, కుమ్మరివారు, గీతకార్మకులు, యాదవులు మొదలైన వారంతా వ్యవసాయంపై ఆదారపడినవారు. గ్రామంలో చెరువు నిండితే పంటలు బాగా పండేవి, ఇప్పుడు చెరవులు ఎండిపోయాయి, కులవృత్తులన్నీ నాశనమైపోయాయి. ఈ వృత్తులన్నీ వెడిచిపెట్టి, ఎక్కడికో వలసలు వెళ్ళి ఆత్మను చంపుకొని కూలి పని చేసుకుంటూ బ్రతుకుతున్నారు. గౌరవం కోల్పోయిన ఈ వృత్తులకు మళ్ళీ ఆదరణ లభించేలా మా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కుల సంఘాలు, విద్యార్థులతోపాటు ఉద్యోగుల పాత్ర కూడా చాలా ఉంది. సిద్దిపేటలో ఈటెల రాజేందర్, హరీష్ రావు, కేసీఆర్ గార్లు కలిసి ఈ ఉద్యమాన్ని కలిసికట్టుగా సాధించుదామన్నారు. కేసీఆర్ గారు నిమ్స్ హాస్పిటల్‌లో ఉన్నప్పుడు, దీక్ష విరమించండని మేమంటే ఈ కిటికీలో నుంచి దూకి చనిపోతాను తప్ప తెలంగాణను సాధించేంతవరకు ఈ ఉద్యమాన్ని విరమించనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్, మంచి స్కేల్స్, హెల్త్‌కార్డులు కేసీఆర్ గారు ఇచ్చిన హామి ఖచ్చితంగా నెరవేరుతుంది. గవర్నర్ గారు ప్రస్తావించిన అన్ని అంశాలను మా ప్రభుత్వం అకుంఠిత దీక్షతో అమలుచేస్తుంది. తెలంగాణ అభివృద్ధి గురించి పోరాడవలసిన అవసరం ఉందని నా తోటి సభ్యులను అభ్యర్థిస్తున్నాను. గత ప్రభుత్వంలో కొంతమంది తెలంగాణ కోసం పోరాడారు, అందరూ పోరాడి ఉంటే ఈ సమస్య, ఇంతమంది మరణించేవారు కాదు.

5. 35 సా. గత ప్రభుత్వంలో కొందరు మాత్రమే కొట్లాడారు. అందరూ కొట్లాడి ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావు, సమస్యలు వచ్చేవి కావు, ఇంత మంది చనిపోయేవారు కాదు. ఇపుడు మనమందరం ఐక్యంగా ఉండి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి మరిన్ని నిధులు పొందాల్సిన అవసరముంది. మనకింకా బానిస సంకెళ్లు ఉన్నందున వాటిని కూడా తెంపాల్సిన అవసరముంది. శాసనసభ్యులందరూ పార్టీలకు అతీతంగా, మంత్రులతో కలసి తెలంగాణ అభివృద్ధి కోసం ఉద్యమించాల్సిన అవసరముంది. శాసనసభ్యులందరూ తాము మంత్రులమని, శాసనసభ్యులమని భావించకుండా పోరాటం చేయాల్సిన అవసరముంది, అందుకు అందరూ సహకరిస్తారనే నమ్మకం నాకుంది. ఎందుకంటే తెలంగాణ నాయకులు అభివృద్ధికి మోకాలొడ్డరు, కచ్చితంగా ప్రభుత్వానికి సహకరిస్తారనే విశ్వాసం కలుగుతుంది. చివరగా చెప్పేదేమంటే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మొన్ననే ఏర్పడింది కనుక పసిగుడ్డు లాంటిది, పరిపాలనానుభవం లేకపోవచ్చు, కానీ ప్రతి తెలంగాణ బిడ్డ ఆశలను, ఆశయాలను, కోరికలను సుసాధ్యం చేసేందుకు పరుగులు పెడుతుంది. దయచేసి అందరూ సహకరించాలని నేను కోరుతున్నాను. కచ్చితంగా ఈ ప్రభుత్వం ఎవరినీ విస్మరించదు. ఉద్యోగులను, విద్యార్థులను, కులసంఘాలను, తెలంగాణ కోసం పోరాటం చేసినవారిని, ప్రజలను విస్మరించకుండా అందరికీ న్యాయం చేస్తుంది. మా మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. ప్రజలకు ఉపాధి లేక వలస వెళుతున్నందున ఆ జిల్లాను ప్రత్యేకంగా ఆదుకుంటామని గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్నందుకు, ముఖ్యమంత్రి గారు కూడా మరలా చెప్పినందుకు, ఆ విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరిచినందుకు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల పక్షాన వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరూ సహకరిస్తారని భావిస్తూ, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియజేస్తున్నాను. నేను కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడినైనందున ఏమైనా పొరపాట్లు ఉంటే క్షమించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత ఇవాళ మనం తొలి తెలంగాణ శాసనసభలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతున్నాం. తొలి ప్రసంగంపై దేని పైన అయినా విమర్శ చేయాలనో, తప్పుపట్టాలనే మేం భావించడం లేదు. చక్కగా ధన్యవాదాలు చెప్పాలనే ఆలోచనే మాకు ఉంది. ఎందుకంటే ఈ నెల రెండో తారీఖునే మీరు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఒక

విషయం ముందుగా చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం కోసం గత అరవై సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించిన ప్రత్యేక రాష్ట్రం ఇది. ఈ ప్రక్రియలో ఎంతో మంది అమరులైనారు, చాలా కష్టాలు పడ్డారు. 1969లో నేను హన్మకొండలోని హైస్కూలులో 9వ తరగతి చదువుతున్నప్పుడు ఉద్యమం సమయంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ రోడ్డు మీదుగా వచ్చేవారం. అటుగా వస్తున్నప్పుడు పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తూ తరుముతున్నప్పుడు వారి నుంచి దూరంగా పారిపోయేవారం. అప్పటినుంచి పోరాటం సాగుతున్నది. 1969 పోరాటంలో దాదాపు 369 మంది విద్యార్థులు పోలీసు తూటాలకు గురై చనిపోయారు. అప్పటినుంచి తెలంగాణ కోసం పోరాటం ప్రారంభమైంది. 2001లో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటైనపుడు తెలంగాణ ఉద్యమాన్ని మరలా ప్రారంభించింది. గతంలో ఎన్ని పోరాటాలు చేసినా కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని భారతీయ జనతా పార్టీ చెప్పినా తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. మీ అందరికీ ఒక విషయం మనవి చేస్తున్నాను. సోనియా గాంధీ గారి నాయకత్వంలోని యూపీయే ప్రభుత్వం మన పోరాటాన్ని అర్థం చేసుకుని, ఈ ఉద్యమం ఈనాటిది కాదు, గత అరవై ఏళ్లుగా ఉందని, 2001లోనే తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ్యులు ఒక ఫోరంగా ఏర్పడి తెలంగాణ ఏర్పాటు గురించి కోరారని గ్రహించారు. ఇంతకు ముందు లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా ఆ ఉద్దేశం ఆమె మనసులో ఉంది కాబట్టి సీమాంధ్రలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా, ఆ ప్రాంత మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పదవులకు రాజీనామా చేసి పెద్దఎత్తున ఉద్యమం చేసినా కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి కృతనిశ్చయంతో ఎన్ని కష్టాలు వచ్చినా, అడ్డంకులు ఎదురైనా, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి బలం లేకపోయినా యూపీయే భాగస్వామ్య పక్షాలతో, భాజపాతో చర్చించి కేంద్రంలోని యూపీయే ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన విషయం మీకు తెలియనది కాదు.

నేను నా మనసులో ఉన్న మాట చెబుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం సోనియా గాంధీ గారికి కూడా ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడి ఉంటే, ఆ అంశాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరిచి ఉంటే బాగుండేది. ఒక కాంగ్రెస్ పార్టీయే కాదు, సహకరించినవారి అందరి గురించి ప్రస్తావించి ఉంటే బాగుండేది. శ్రీమతి సోనియా గాంధీ గారే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. వారే కంకణం కట్టుకొని సి.డబ్ల్యు.సి.లో తీర్మానం చేయించి, సీమాంధ్ర నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఆ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసినా కూడా నిర్ణయం తీసుకొన్నారు. తెలంగాణ రాష్ట్రం

ఇచ్చినందున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అనుకున్నాం. కొన్ని కారణాలవలన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీల మధ్య పొత్తు కుదరలేదు. కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉంది, అంతకు ముందు సుమారు పదేళ్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి ఒక అవకాశం ఇద్దామని అనుకొని ఉండవచ్చు. శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని తెలిసి కూడా ప్రజలు మీకెందుకు అధికారం ఇచ్చారంటే మీరు పోరాటంలో గానీ, ఉద్యమం సమయంలో గానీ, ఎన్నికల మేనిఫెస్టోలో గానీ మీరు ఇచ్చిన హామీలను ప్రజానీకం, రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు నమ్మారు. గత ప్రభుత్వాల పనితీరు చూశాం, తెలంగాణ రాష్ట్రసమితి పార్టీకి ఒక అవకాశం ఇద్దామని, మమ్మల్ని కాదని, మమ్మల్ని 21 సీట్లకు పరిమితం చేసి మీకు ప్రజలు అధికారం అప్పగించారని భావిస్తున్నాను.

ఇంతకు ముందు గౌరవసభ్యులు లక్ష్మణ్‌గారు, ఇతర సభ్యులు మాట్లాడినపుడు చెప్పిన విషయాలలో నేనొకటే మనవి చేస్తున్నాను. మీరు యువకులను, నిరుద్యోగులను మరచిపోతే భవిష్యత్తులో మీకు నష్టం జరుగుతుందని చెబుతున్నాను. మేం ఎన్నికల ప్రచారంలోకి వెళ్లినపుడు తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా, పిల్లలు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి మద్దతు ఇస్తున్నందున వారికి బుద్ధి చెప్పి మార్చండని కోరితే తల్లిదండ్రులు, వారి పిల్లలు చెప్పిన మాట చెబుతున్నాను. అమ్మా, నాన్నలు కారు గుర్తుకే ఓటేయాలి, లేకపోతే ఆత్మహత్య చేసుకుంటామని పిల్లలు చెబుతున్నారు. ఎందుకు కారు గుర్తుకే ఓటేయాలనుకుంటున్నారు అడిగితే, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగాలొస్తాయని చెప్పారు. ఇది వాస్తవం. భారీ నీటిపారుదల శాఖ మంత్రి గారు మేమెక్కడా మేనిఫెస్టోలో పెట్టలేదని తప్పించుకోవడానికి చూస్తున్నారు.

శ్రీ టి.హరీశ్ రావుః అధ్యక్షా, రెడ్యా నాయక్ గారు చాలా సీనియర్ శాసనసభ్యులు, చాలా సంవత్సరాలు మంత్రిగా పనిచేశారు. తప్పించుకొనే సంస్కృతి మా ఇంటా వంటా లేదు. మేమెప్పుడైనా చెప్పిందే చేస్తాం, చెప్పింది చేసి చూపిస్తాం. అటువంటి సంస్కృతి మా పార్టీకి ఉంది. 2001లో మా పార్టీ ప్రారంభించిన నాడు ఇదే సభలో కూర్చొన్న చాలా మంది సభ్యులు కెసిఆర్‌తో తెలంగాణ అయితదా, ఇది వస్తదంటవా, ఇది పాలపొంగు, ఇది గాలిబుడగ, అమాసకు పుట్టింది పున్నానికి పోతుందని చాలా మంది చాలా రకాలుగా మాట్లాడినా కూడా కేసీఆర్ గారు ఒకటే చెప్పారు. నా జీవితాశయంగా తెలంగాణ సాధన కోసం జెండా తీసుకొని

బయలుదేరుతున్నాను, తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా జెండా దించే ప్రశ్న ఉత్పన్నం కాదు, కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లారు. తెలంగాణ సాధన కోసం ఏ త్యాగానికైనా సిద్ధపడ్డది మా పార్టీ మాత్రమే.

(శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ నుంచి అంతరాయం)

మీరు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తే మాకు అబద్ధాలు చెప్పే సంస్కృతి లేదు. చెప్పిన, నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడ్డ చరిత్ర మా నాయకునికి ఉందన్న విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మా మీద ప్రజలకు విశ్వాసం ఉంది, ప్రజలు కెసిఆర్‌పై విశ్వాసం ఉంచి వారి వెంట ఉద్యమంలో నడిచారు. మా వెంట నడిచిన ప్రజల ఆశయసాధన కోసం, ప్రజలు మాపై ఉంచిన విశ్వాసం కోసం తూ.చ తప్పకుండా ప్రభుత్వం అమలుచేస్తుందని మనవి చేస్తున్నాను. దయచేసి ఒకటి మనవి చేస్తున్నాను. మా ఎన్నికల మేనిఫెస్టో మాకు, మా ప్రభుత్వానికి భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటిది. ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నీ తప్పకుండా అమలుచేస్తాం. అన్ని పార్టీలు అలానే చేస్తాయి. మీ కాంగ్రెస్ పార్టీ గురించి కూడా ఆలోచించండి. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో మేం అధికారంలోకి వస్తే 9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ అందిస్తామని, తెల్ల రేషన్ కార్డులున్న కుటుంబంలో ఒక్కొక్క సభ్యునికి నాలుగు కేజీలకు బదులుగా ఆరు కేజీల బియ్యం ఇస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన 5 సంవత్సరాల కాలంలో ఒక్క హామీని కూడా అమలుచేయకపోగా కనీసం సమీక్షించిన పరిస్థితి కూడా లేదు. ప్రజలకిచ్చిన హామీని కనీసం గుర్తు చేసుకొనే పరిస్థితి కూడా లేకపోయింది. కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు, నాలుగు రోజులలోనే హామీలను అమలుచేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం. మేనిఫెస్టోలో ఉన్నవాటి గురించి చెప్పండి, ప్రభుత్వానికి మీ సూచనలివ్వండి, మేం పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, మీరు చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు మరచిపోవద్దని నేను చెబుతున్నాను. మీరు సమాధానం చెప్పారు, అయిపోయింది. నేనెందుకు చెబుతున్నానంటే మీరు యువకులను మరచిపోవద్దు, వారికి ఎన్నో హామీలు ఇచ్చారు, ఆశలు కల్పించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జీ. చదివినవారు మీరు ఉద్యోగాలు ఇస్తారని నమ్మారు. ఇది వాస్తవం. కావాలంటే మీరు నిఘావర్గాల నుంచి సమాచారం తెప్పించుకోండి. వారు మీకు సైనికులలాగా నిలబడి ఓటువేసి గెలిపించారు. అధికారంలోకి తెచ్చారు. వారిని విస్మరిస్తే మీకే నష్టం. ప్రతిపక్షంగా మా బాధ్యత వారిని దృష్టిలో పెట్టుకోమని చెప్పడమే. అందుకే గుర్తుచేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక విషయం చెప్పారు. మేం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. మీరు మా హామీలను గుర్తు చేయడం తప్పు కాదు. కానీ మీరు గుర్తుచేస్తున్న క్రమంలో మొదటి మాటలోనే స్పీకర్‌గారు చెబుతున్నా కూడా మీరు పదే పదే గుర్తు చేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. మీరు చెబుతున్న మాటలు చూస్తే వీరికి ఎట్లా అధికారం ఇచ్చారనే భావన కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే అని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తరవాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మీరు మీ అధిష్టానానికి చెప్పిన మాట వాస్తవం. మీరు అధికారంలోకి రాకపోయేసరికి మీకు బాధగా ఉంటుంది. దానికి మేమేమీ చేయలేం. ఎవరు ఏమి మాట్లాడారో మీకన్నీ తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తరువాత కేసీఆర్ ఇంట్లో పండుకోవాలె అన్నారు, వీరికి అధికారం ఎలా కట్టబెడతారని అన్నారు. పరిపాలించే నైపుణ్యం మాకు మాత్రమే ఉన్నదని మీరు చెప్పుకున్నారు. అవన్నీ మీరు చెప్పారు కానీ అవన్నీ చేయగలిగే సత్తా టిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని ప్రజలు గుర్తించారు కాబట్టే మాకు అధికారం ఇచ్చారు. ఒకటి మాత్రం సత్యం. పోరాటం చేసిన పార్టీకి దుఃఖం, కష్టం ఎలా ఉంటుందో, కన్నీళ్లు ఎలా ఉంటాయో తెలుసు. పోరాటం చేసిన పార్టీలు కచ్చితంగా అధికారంలోకి వస్తాయి, ప్రజల పక్షాన ఉంటాయి. ప్రజల మెప్పు పొందేందుకు మేం ప్రయత్నిస్తామనే విషయం మరచిపోవద్దు. పరిపాలనలో అవినీతి ఉండకూడదు, పరిపాలనలో పారదర్శకత ఉండాలని మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా పరిపాలన చూసిన తరవాత మీరు మాట్లాడే ప్రయత్నం చేయండి తప్ప ఇపుడే మాట్లాడవద్దని పదే పదే చెబుతున్నాను. మీకు ఎటువంటి అనుమానాలు అక్కరలేదు. తెలంగాణ ప్రజలు ఉద్యమాలు చేయడంలో ఎంత నైపుణ్యం ప్రదర్శించారో, పరిపాలనలో కూడా అంతే నైపుణ్యం ప్రదర్శిస్తారు. వీరు అధికారంలోకి వచ్చి ఇక్కడ కూర్చున్నారు, వీరికి ఇక్కడ కూర్చొనే అర్హత ఉందా అని మీరు అనుకుంటున్నారు. ఈ సభలో పోడియం వద్ద మేం ఉద్యమాలు చేసిన సంగతి మీరు చూశారు. మా పరిపాలనా పాటవాన్ని రేపు ఆచరణలో చూపబోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, మేము చేయడం, చేసి చూపించడం ఇప్పటికీ ఇంకా ఆఫీసులకే వెళ్లలేదు, ఇంకా పనులు మొదలు పెట్టలేదు

అనే విషయాల గురించి చెప్పారు. ఇక్కడ మాట్లాడొద్దని అంటే ఇక శాసనసభకు మమ్మల్ని ఎందుకు పిలిపించారు? నేను ఈ తొలి తెలంగాణ శాసనసభలో మొదటి రోజే మాట్లాడేటప్పుడు అధికార దర్పంతో ఎవరూ వ్యవహరించొద్దని చెప్పాను. టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినందుకు మిమ్మల్ని ప్రశంసిస్తూ, అభినందిస్తూ ఆ తర్వాత రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మి గెలిపించినందుకు వారి నమ్మకాలు వమ్ము కాకుండా మీరిచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు విశ్వాసం కల్పించాలి. మీరు ప్రభుత్వం తరపున మీ సమాధానం చెప్పేటప్పుడు మేమిచ్చిన హామీలన్నింటిని అమలుచేసి, ఇంకా పది కాలాల పాటు అధికారంలో ఉంటామని చెప్పండి. మీరు రైతు రుణాలు ఇంకా మాఫీ చేయలేదని మేమంటే, వచ్చే పదిహేను రోజులలో నిర్ణయం తీసుకుంటామని చెప్పండి. సభలో ఎవరూ పరుషపదాలు ఉపయోగించలేదు. మేం చెప్పిన అంశాలను సహృదయంతో స్వీకరిస్తూ మేం లేవనెత్తిన అంశాలకు జవాబు చెబితే ప్రజలకు మంచి సందేశం వెడుతుంది. ఇదొక సత్ సంప్రదాయం, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంవైపు ముందుకెళ్లాలి. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం. తప్పనిసరిగా ఒక ప్రభుత్వం తరువాత ఇంకొక ప్రభుత్వం వస్తుంది. ఇది నిరంతర చర్య.

5. 55 సా. శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. వారి అనుభవమంత వయస్సు నాకు లేకపోవచ్చు. కానీ, ఒక్కటి గమనించాల్సిందేమిటంటే మా సోదరీమణి డి.కె.అరుణ గారు మాట్లాడుతూ కనీసం మధ్యలో మేం ఒక్కరం కూడా లేచి మాట్లాడలేదు అన్నారు. పెద్దలు రెడ్యా నాయక్ గారు మాట్లాడుతూ మాట తప్పుతున్నారు, తప్పించుకుంటున్నారు అనేటటువంటి భాషవారు వాడారు. అసలు మా ప్రభుత్వం అనని దాన్ని అన్నట్టుగా చూపించి, మాట తప్పుతున్నారు అనే పదం వారు ఉపయోగించినప్పుడు, దానికి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశానే తప్ప వేరే ఏం లేదు. ఉదాహరణకు ఎంఐఎం, సీపీఎం, సీపీఐ సభ్యులు, మా లక్ష్మణ్ గారు మాట్లాడినప్పుడు మేం సావధానంగా విన్నాం. వినే ఓపిక మాకుంది. మేం మా రిప్లైలో సమాధానం చెప్పే సమర్థత మాకుంది. అయితే, గౌరవ సభ్యులు అనని దానిని అన్నట్టుగా, లేని దాన్ని ఉన్నట్టుగా భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తే, నేను క్లారిఫై చేసే ప్రయత్నం చేశానే తప్ప, ఇంకొకటి కాదని పెద్దలకు, ప్రతిపక్ష నాయకులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా జానారెడ్డి గారు కూడా మరి సభకెందుకు పిలిచారని మాట్లాడటం నాకు కొంచెం బాధ కలిగింది. ఇది మనకు కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. గౌరవ సభ్యులు గెలిచిన తరువాత, ప్రమాణ స్వీకారం చేయడం

కోసం జరిగే సభ ఇది. మేం బడ్జెట్ సమావేశాలకు పోయినప్పుడు మీరు ఆ మాట అంటే దానికొక గౌరవం ఉంది. ఇది రాజ్యాంగపరంగా గెలిచినటువంటి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం జరపడం, స్పీకర్ ఎన్నిక జరుపుకోవడం, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడం ముఖ్యోద్దేశం. మీరు సభకు ఎందుకు పిలిచారని మాట్లాడటం సబబు కాదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ః అధ్యక్షా, యువకులు ఆ విధంగా మీ మీద విశ్వాసం పెట్టుకున్నారు, నమ్మకం పెట్టుకున్నారు. ఎన్నో సభల్లో మీరేమన్నారు? మీ మ్యానిఫెస్టోలో లేదని వారంటున్నారు. ఆంధ్రా వాళ్లంతా ఇక్కడ తిష్టవేశారు. లక్ష ఉద్యోగాల్లో వాళ్లున్నారు. తెలంగాణా వస్తే, ఇవన్నీ ఖాళీ అయిపోతాయి. ఈ సీట్లలో మిమ్మల్ని కూర్చోబెడతాము. పదవ తరగతి పాసైనవాళ్లు, ఇంటర్, డిగ్రీ పాసైన్యావాళ్లంతా ఉద్యోగాలొస్తాయని ఆశపడుతు న్నారు. ఎక్కడబడితే అక్కడ మీ నాయకుడు మాట్లాడినప్పుడు, మరి ఆ పోస్టులన్నీ ఇప్పుడు నింపాలి కదా! ఆంధ్రా వాళ్లంతా పోయారు, ఇప్పుడు అవన్నీ నింపాలి కదా! మీరు చెప్పిన మాటల్నే నేను గుర్తు చేస్తున్నాను. నేను వేరే మాటలేం అనడం లేదు. మీరేదో తప్పించుకు పోయారనడం లేదు. నేను మీకు మరోసారి గుర్తు చేస్తున్నాను. యువకులు మీ మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. 80 శాతం యువత మీ గెలుపు కోసం పని చేశారు. టిఆర్ఎస్ గెలవడానికి పని చేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లిదండ్రుల పిల్లలు, యువకులు కూడా మాకు ఉద్యోగాలు వస్తాయి, మేం రోడ్ల మీద తిరుగుతున్నామనే ఉద్దేశంతో మీ గెలుపు కోసం పని చేశారు. కాబట్టి, వారి ఆశలను మీరు నెరవేర్చాల్సిన బాధ్యత మీపైన ఉందనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ మాట గవర్నర్ గారి ప్రసంగంలో లేదు కాబట్టి, మీకు గుర్తు చేస్తున్నాను. సరే మీరు చెప్పేది మీరు చెప్పండి. నేను మాత్రం ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని మీ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. మేం ఒక్కొక్క ఊళ్లో యువకులను మేనేజ్ చేయాలంటే చేయలేకపోయాం. ఎందుకంటే, మీరు ఉద్యోగాలిస్తారనే నమ్మకం. దయచేసి వినండి. మీరు ఆ విధంగా మాట్లాడితే నేనేమీ చేయలేను.

"మీరు రుణాలు మాఫీ చేస్తారు. ప్రతి రైతు రుణం లక్ష వరకు మాఫీ చేస్తారు. మా కష్టాలు నెరవేరతాయి. మా అప్పులు మాఫీ అయిపోతాయి. మేం మళ్లీ వ్యవసాయం బ్రహ్మాండంగా చేసుకోవచ్చు. ఈ అప్పులన్నీ బ్యాంకుల్లో కట్టేస్తే, మళ్లీ అప్పు దొరుకుతుంది. దాంతో మళ్లీ బ్రహ్మాండంగా మేము వ్యవసాయం చేసుకోవచ్చు. పంటలు పండించుకోవచ్చు. మా పిల్లలకు గుక్కెడు అన్నం పెట్టవచ్చు" అని రైతులు భావించారు. నేను మీ భజన

చేస్తున్నాను. దయచేసి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారు? నేను వారిని చాలా గౌరవిస్తాను. నేను మిమ్మల్ని కూడా గౌరవిస్తాను. మీరు ఇవాల్టి వరకు చేయలేదని కాదు. రైతుల్లో అపోహ వచ్చే విధంగా మీ స్టేట్‌మెంట్లు వచ్చాయి. 'అయ్యో! పంట రుణం ఒక్కటే మాఫీ చేస్తారా! మిగతా వాటి సంగతేమిటి? మేమెంతో నమ్మకం పెట్టుకుని గెలిపించాం కదా! అని చెప్పి అందరూ అపోహపడ్డారు. వెంటనే స్పందించి రోడ్ల మీదకు వచ్చారు. ఇవన్నీ మీరు చూస్తున్నారు. టీవీల్లో చూస్తూనే ఉన్నారు. రోజూ వస్తూనే ఉంది. నేను కొత్తగా చెప్పేది కాదు. క్లియర్‌గా మీరు ఎన్నికల మ్యానిఫెస్టో చూడండి. ఉద్యోగస్తుల గురించైతే మేం చెప్పలేదు. వాళ్ల గురించి మేం అడగము. మా దగ్గర కూడా మీ ఎన్నికల మ్యానిఫెస్టో ఉంది. మరి లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని దాంట్లో క్లియర్‌గా ఉంది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారు? దయచేసి వినండి. మీరు ఉలిక్కి పడకండి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారు? మేం పంట రుణాలే అన్నామని అన్నారు. మరి ఎక్కడా లేదు. దయచేసి వినాలి. రైతుకు కేవలం పంట రుణాలు మాత్రమే ఉండవు. బోర్‌వెల్ పెట్టి వ్యవసాయం చేసినా రుణం ఉంటుంది, పైపులైన్లు వేసుకోవడానికి, పంపుసెట్లు కొనుగోలు చేయడానికి, భూమిని అభివృద్ధి చేసుకోవడానికి, బావులు తవ్వుకోవడానికి, బోరు వేసుకోవడానికి రుణం ఉంటుంది. అదే విధంగా పౌల్ట్రీ కూడా వ్యవసాయంలో ఒక భాగమే. మరి అందుకోసం తెచ్చుకున్న రుణం ఉంటుంది. విత్తులు తెచ్చుకోవడానికి, డైరీలో బర్రెల కొనుగోలుకు, గొర్రెల కొనుగోలుకు తీసుకున్న రుణాలు కూడా ఉంటాయి. ఇన్ని రకాలుగా ఒక రైతుకు రెండు లక్షలో, మూడు లక్షలో అప్పుంటే లక్ష వరకే మాఫీ చేయండి. ఎక్కువ మాఫీ చేయమని కూడా మిమ్మల్ని అడగడం లేదు. మీరన్న మాటలే నిలబెట్టుకోమని మీ దృష్టికి తీసుకువస్తున్నానే తప్ప, మీరు చెయ్యరనో, చెయ్యలేరనో కాదు. మీరు చెయ్యాలనే నా ఉద్దేశం. ఆ విధంగా మీరు చేస్తే, తప్పకుండా గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెబుతాం. చెప్పము అని కాదు. వీటన్నింటిపై క్లారిటీ లేదు కాబట్టి, మీరు జవాబు చెప్పి క్లారిటీ ఇవ్వండి. ఈ సభ ద్వారా ఈ తెలంగాణా రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజానీకానికి, రైతు రుణాలపై మీరు క్లారిటీ ఇచ్చి, ఇంకా మీ గొప్పతనాన్ని చాటుకోమని చెప్పడమే మా ఉద్దేశం తప్ప, మిమ్మల్నేదో నిందించడం కాదు. వారం రోజులు ఇక్కడ మిమ్మల్ని నిందిస్తే, జనం మమ్మల్ని హర్షించరు. కానీ, మీకు గుర్తు చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంలో కూర్చున్న వారిగా మాపై ఉంది.

నేను మీకు మనవి చేసేదేమంటే – రైతుల్లో మీకు బ్రహ్మాండమైన పేరుండాలి. టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క గొప్పతనం బాగా పెరుగుతోంది. అందుకోసం రైతులకున్న

రుణాలన్నీ మాఫీ చేయాలి. ఒక రైతుకు నాలుగు రకాల రుణాలు ఉండొచ్చు. నాలుగు లక్షల వరకు ఉండొచ్చు. లక్ష వరకు రుణాలు మాఫీ చేయండి. అంతేగానీ, ఒక సంవత్సరమనో, రెండు సంవత్సరాలనో, క్రాప్ లోన్ అనో, ఇది కాదనో దయచేసి చెప్పకండి. అన్ని రకాల రుణాలు లక్షరూపాయల వరకు మీరు మాఫీ చేయాలనేది నా డిమాండ్ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీన్ని క్లారిఫై చేయండి. తప్పకుండా గవర్నర్ ప్రసంగానికి మా పార్టీ తరఫున ధన్యవాదాలు చెబుతాం. అదేవిధంగా అధ్యక్షా, కరెంటు విషయం. గతంలో జరిగిందా లేదా అన్నది కాదు. ఇవాళ రాష్ట్రంలో కొన్ని లక్షల బావులు బోర్లు లేకుండా సర్వీస్ పైపులతోనే నడుస్తున్నాయి. మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని మీరు అనొచ్చు. కానీ, నాణ్యమైనటువంటి కరెంటు, రైతులకు మీరు ఇస్తామన్నారు కాబట్టి నాణ్యమైన కరెంటు ఇవ్వాలంటే పోల్ లైన్లు వేసి...

అరే.. నేనేమంటున్నానయ్యా? నాణ్యమైన కరెంటు 8 గంటల పాటు మీరు రైతులకు ఇస్తామన్నారు. దయచేసి, నాణ్యమైన కరెంటు రావాలంటే, పోల్‌లు, వైర్లు ఇచ్చి వాటిని నిలబెట్టి ఇవ్వాలి. నాణ్యమైన కరెంటు ఇవ్వాలంటే ఓవర్‌లోడ్ అయిన ట్రాన్స్‌ఫార్మర్లకు రిలీఫిచ్చి, కొత్త ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలి. అదేవిధంగా 32/11 కెవి సబ్‌స్టేషన్లు కట్టించాలి. ఇంతకుముందే 132/33 కెవి, 50/11 కెవి సబ్‌స్టేషన్లు మన దగ్గరున్నాయి. వాటి మీద కూడా మిమ్మల్ని దృష్టి పెట్టమనేది నా డిమాండ్ అని మీకు తెలియ జేస్తున్నాను. కాబట్టి దయచేసి వేరేగా భావించవద్దని మీకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా నీటిపారుదల విషయంలో భారీ నీటిపారుదల శాఖామంత్రి గారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు, మండలానికి లక్ష ఎకరాలన్నారు. మేమైతే పేపర్లో చూశాము.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మ్యానిఫెస్టోలో పెట్టింది కాదు. పేపర్లలో వచ్చింది. పోనీ, మీరు చెప్పిందే ఖాయం. మీ ఎన్నికల మ్యానిఫెస్టోనే కన్సిడర్ చేయండి.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

దయచేసి వినండి. మీరు లక్ష ఎకరాలన్నారు సంతోషం. అట్లా డిస్టర్బ్ చేస్తే ఎట్లా?

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, రెడ్యానాయక్ గారు మీరు చాలా సీనియర్ సభ్యులు. మీరు చెప్పేది వింటుంటే ఆ పేపర్లో కూడా మీరే ఏదో రాసిచ్చినట్లు గుర్తుంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ఆ రోజు మైకు పని చేయకపోతే కూడా రెడ్యానాయక్ చేశాడని అన్నారండి.

శ్రీ టి. హరీష్‌రావు: తలలో బుర్ర ఉన్న వాళ్లెవరూ ఆ మాట మాట్లాడరు. ఇప్పుడు అన్ని రకాలుగా మాట్లాడితే మంచిది కాదు. పది సంవత్సరాలు పరిపాలించి మండలానికి లక్ష ఎకరాలంటే ఎలా?

(అధికార పక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: సరే, నియోజక వర్గానికి లక్ష ఎకరాలు. మీ గవర్నర్ గారి ప్రసంగంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి ఒక్క మాట కూడా లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ డివిజన్, అదే విధంగా ఖమ్మం తరఫున వెంకట్ రెడ్డి గారు కూడా మాట్లాడుతూ చెప్పారు. అటు పాలేరుకు సంబంధించి లక్ష ఎకరాలలో భాగంగా మా దగ్గర కాల్వలు త్రవ్వి ఉన్నాయి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: లక్ష ఎకరాల్లో భాగంగా మా దగ్గర అన్ని కాల్వలు సగం సగం త్రవ్వే ఉన్నాయి. కాంట్రాక్టర్లు మధ్య, మధ్యలో వదిలేశారు. ఎక్కడా కూడా కల్వర్టులు కట్టలేదు, బ్రిడ్జిలు కట్టలేదు. ఎక్కడైనా రాయుందేమోనని బ్లాస్టింగ్ చేయలేదు. ఎక్కడా నీరు రావడం లేదు. ఇటువంటి వాటిని స్థిరీకరించి, స్టెబిలైజ్ చేసి, లైనింగ్ చేసి నీళ్లు వచ్చేటటువంటి కార్యక్రమం చేపడితే, నీళ్లు రావడానికి అవకాశముంటుంది. అప్పుడే, మీ టార్గెట్ పూర్తి కావడానికి అవకాశముంటుంది. కాబట్టి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద స్టేజ్-1 గాని, స్టేజ్-2 గాని పేమెంట్ ఏరియా అంతా బీడుగా ఉంది. నీరు రావడం లేదు. దయచేసి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు టెయిల్ ఎండ్ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని, నేను మీ ద్వారా నీటి పారుదల శాఖామంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు మాట్లాడేటప్పుడు తప్పకుండా దీని గురించి చెప్పమని చెప్పి మనవి చేస్తున్నాను.

ఇకపోతే, విద్య విషయంలో కేజి నుండి పీజి వరకు ఉచిత విద్యన్నారు. బాగానే ఉంది సంతోషం. అది కూడా ఎవరన్నా బడికి రాకపోతే వాళ్లను పట్టుకుని తీసుకొచ్చి బళ్లో చేర్చుకోవాలని ఉంది. అది నిర్బంధ విద్య. చేయండి, మంచిదే మా సపోర్టు ఉంటుంది. ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లలు కాకుండా, నలభై లక్షల మంది పిల్లలు బయట చదువుతున్నారనే విషయాన్ని మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో మీరే చెప్పారు. మరి కేజి నుండి

పీజి చదివించడానికి మీరు ఎట్లా చేస్తారు? ఎన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు పెడతారు? ఎన్ని మోడల్ స్కూళ్లు పెడతారు? లేకపోతే ఏవిధంగా చేస్తారు? మరి ఈ ఐదేళ్లలో దఫాల వారీగా చేస్తారా? లేదా ఉన్న స్కూళ్లనే చేస్తారా? అనేది దయచేసి మీ మాటల్లో చెబితే బాగుంటుందనేది నేను మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మీరు కొత్త జిల్లాల గురించి చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి మేం మొన్న పేపర్లో చూశాము. మీ మ్యానిఫెస్టోలో కూడా ఉంది. 5 నియోజకవర్గాలకు ఒక జిల్లా అన్నారు. కానీ, ఆ జిల్లాలను 5 నియోజకవర్గాలను కలిపి ఏర్పాటు చేస్తే, ఉదాహరణకు మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, జనగామ ఇవన్నీ కలిపి జనగామ డిస్ట్రిక్ట్ అని పేపర్లో వచ్చింది. I am subject to correction. డోర్నకల్ వాళ్లు జనగామ పోవాలంటే, 165 కిలోమీటర్లు అవుతుంది. మరి ఏ విధంగా అది ఉపయోగకరంగా ఉంటుందో ఆలోచించండి. జిల్లాలను చేసేటప్పుడు తప్పకుండా చేయాల్సిందే. అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాల్సిందే. మేం సమర్థిస్తున్నాం. కానీ, మీరు కమిటీ వేసి సలహాలు తీసుకుని, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటే బాగుంటుంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, మహబూబాబాద్ వాళ్లకి వరంగల్ 70 కి.మీ. దూరంలో ఉంటుంది. ఒకవేళ మీరు పేపర్లో వచ్చిన మాదిరిగా జిల్లాను 160 కి.మీ. దూరంలో ఏర్పాటు చేస్తే, ప్రజలంతా కూడా ఈ జిల్లాల ఏర్పాటు కరెక్టు కాదని భావిస్తారు. కాస్త ఆ విషయంలో ఆలోచించమని చెప్పడం నా ఉద్దేశం. లోగడ మీరు మహబూబాబాద్‌ని జిల్లా కేంద్రంగా చేస్తామన్నారు. ఇప్పుడు వేరే పేర్లు కూడా వస్తున్నాయి. దయచేసి, నేను మనవి చేసేదేమంటే మహబూబాబాద్ చాలా ఓల్డ్ డివిజన్. ఎప్పుడో నవాబుల కాలంలో ఏర్పాటైన పురాతన డివిజన్. అక్కడ రైల్వే డివిజన్ కూడా ఉంది. అన్ని హంగులున్నాయి. కాబట్టి, తప్పకుండా మహబూబాబాద్‌ని జిల్లా కేంద్రంగా చేయడాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

అదే కాకుండా, వైద్యం విషయానికి వస్తే, ఆరోగ్యశ్రీ పథకం ఉంది. మరి దాన్ని కొనసాగిస్తారా, లేదా? లేకపోతే దీనికేమన్నా పేరు మార్చి వేరేది పెడతారా? తప్పకుండా దీనికి సంబంధించి క్లారిటీ ఇవ్వాలి. ఈ స్కీముకైతే బ్రహ్మాండమైన ప్రాచుర్యం వచ్చింది. దేశంలోనూ ప్రాచుర్యం వచ్చింది. కాబట్టి, తప్పనిసరిగా ఇది చేయమని మనవి చేస్తున్నాను. తప్పక మీరు ఏరియా హాస్పిటల్స్ 30 పడకల ఆసుపత్రి, మండల్ లెవల్ హాస్పిటల్స్‌లో 100 పడకల ఆసుపత్రి, జిల్లాకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. మంచిది. మేం

కూడా దానికి మద్దతిస్తాం. కాబట్టి, తప్పనిసరిగా వెంటనే దీని మీద కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని మీకు మనవి చేస్తున్నాను.

ఇకపోతే హౌసింగ్ విషయంలో మీరు రెండు బెడ్రూముల ఇళ్లు కట్టించాలనేది మంచి ఆలోచన. దానికో బాత్రూము, హాలు, టాయిలెట్ అన్నారు. బ్రహ్మాండంగా ఉంది. వినసొంపుగా ఉంది. దానికి మేం అభ్యంతరం చెప్పడం లేదు. తప్పకుండా అమలు చేయండి. కానీ, నేను అడుగుతున్నాను. గతంలో లక్షల ఇళ్లు ఇందిరమ్మ పథకంలో మంజూరయ్యి కడుతున్నారు. కొన్ని బేస్మెంట్ లెవల్లో మరికొన్ని లెంటెల్ లెవల్లో, కొన్ని రూఫ్ లెవల్లో ఉన్నాయి, కొన్ని పూర్తయ్యాయి. కానీ, నాలుగు నెలల నుండి బిల్స్ లేవు.

(కమీషన్లు తీసుకున్నారు అని కొందరు అధికార పక్ష సభ్యులు అన్నారు)

అలా తీసుకుంటే వాళ్లమీద ఎంక్వైరీ చేయండి. యాక్షన్ తీసుకోండి, జైల్లో పెట్టండి. మా సపోర్టు కూడా ఉంటుంది. దానికి మేం వద్దనడం లేదు. అందుచేత, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. మీ వైపు నుండి ఎవరి ఇళ్లైతే సగంలో ఆగిపోయాయో వెంటనే వాటికి సంబంధించిన బిల్లులు ఇచ్చేయండి. నాలుగు నెలల నుండి పేమెంట్స్ లేవు. ఆ బిల్లులు ఇచ్చే విధంగా ఆదేశాలిమ్మని మీకు మనవి చేస్తున్నాను. ఇదే కాదు. దయచేసి మీరు వినాలి. ఇవాళ నాకు తెలిసి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్ల కంటే ఎక్కువే ఉన్నాయి. Not started even after sanction. మరి వాటిని ఏం చేస్తారు? వాటిని ఎప్పుడు మొదలుపెడతారు?

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

అరే.. ఎవరైతే ఏంటయ్యా? ప్రభుత్వం ఇప్పుడొచ్చింది. ఇళ్లు శాంక్షనై ఉన్నాయి. వాటిని మీరు కట్టిస్తారా, లేదా? లేకపోతే వాటిని టు బెడ్రూమ్ ఇల్లుగా మార్చండి. మీకే ఆ పేరు వస్తుంది. దయచేసి, వాటి సంగతి కూడా క్లారిఫై చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

ఇక మూడో విషయం. అర్హులైనటువంటి పేదలు, తెల్లరేషన్ కార్డులు ఉన్న వాళ్లు అందరూ కూడా ఎండిఓ ఆఫీసులో మాకు ఇళ్లు కావాలని ఆన్లైన్లో దరఖాస్తు పెట్టుకున్న సమాచారం ప్రభుత్వం దగ్గర ఉంది. వాటికి రెండు బెడ్రూముల ఇళ్లను మంజూరు చేస్తారా, లేదా? దానికి కూడా దయచేసి క్లారిఫై చేయాలని మీకు మనవి చేస్తున్నాను. ఇదే కాదు. గత ప్రభుత్వంలో సుమారు ఈ హౌసింగ్లో సిసి రోడ్లకు రూ.150 కోట్లు మంజూరు చేసి, ఈ

రోడ్లను వేయడానికి నిర్మాణం చేయడానికి ఆదేశాలిమ్మని, మీరు వెంటనే రియాక్ట్ కావాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇళ్లస్థలాలు లేనటువంటి వాళ్లకి హౌసింగ్‌లో 125 గజాల భూమి ఇచ్చి ఇళ్లు కట్టిస్తారా, సొంత జాగా ఉంటే కూడా ఇళ్లు కట్టిస్తారా? మరి వాటిని ఎప్పటిలోపు మొదలుపెడతారనేది క్లారిఫై చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

పెన్షన్ల విషయానికి వస్తే ఇప్పుడు మీరు రూ.1000, రూ.1500లు ఇస్తున్నారు. చాలా సంతోషం. ఇది మంచి కార్యక్రమం. దానికి మా కాంగ్రెస్ పార్టీ సపోర్టు ఉంటుంది. తప్పకుండా మద్దతిస్తుంది. కానీ, ఇంకా ఇవాళ అర్హులైన వారు పెన్షన్ల కొరకు ఎంతోమంది ఎండిఓ ఆఫీసులో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టుకొన్నారు. మరి వాటిని మంజూరు చేస్తారా, లేదా? దయచేసి వాటిని కూడా కన్సిడర్ చేయాలనేది నా విన్నపం.

6.15 సా. వాళ్లు కూడా మీకోసం ఎదురుచూస్తున్నారు. మీరు రూ. 1000/- పెన్షన్ ఇస్తామన్నారు. వృద్ధులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులందరూ టిఆర్ఎస్ పార్టీకే ఓటు వేశామని చెబుతున్నారు. భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారు భారీ మెజారిటీతో గెలిచారు. అన్ని నియోజకవర్గాలలో అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని నా డిమాండ్. ఎస్.సి, ఎస్.టిలకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు, అది వాస్తవమా? మూడు ఎకరాల భూమి తప్పక ఇవ్వవలసిందే. వ్యవసాయ యోగ్యమైన భూమి ఇవ్వాల్సిందే. ఎస్.సి, ఎస్.టిల గురించి మొత్తం స్టడీ చేసి మాట్లాడుతున్నాను. ఎప్పటిలోగా ఇస్తారో దీని మీద క్లారిఫై చేయాలి. మొదటి సంవత్సరం ఎంత ఇస్తారు, ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నుండి ఇస్తారా? ఈ బడ్జెట్‌లో ఇస్తారా దయచేసి క్లారిఫై చెయ్యాలి.

అధ్యక్షా, గిరిజనులకు, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. తప్పనిసరిగా దానిని అమలుచేయాల్సిందే. అందరికీ కలిపి యాభై శాతం కంటే రిజర్వేషన్ దాటడానికి అవకాశం ఉందా? ఆ విధంగా ఉంటే మరీ మంచిది. ఆ మాటను నిలబెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఎస్.సి లకు కోటిరూపాయల ఆర్థిక సహకారం అన్నారు. ఎస్.సి, ఎస్.టిలు పరిశ్రమలు ఏర్పాటుచేసుకోవాలనుకుంటే వారికి సబ్సిడీ ఇవ్వాలి. కోటి రూపాయల వరకూ సబ్సిడీ ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో నలభై లక్షల రూపాయల వరకూ సబ్సిడీ ఉంది. దానిని మీరు కోటి రూపాయలకు పెంచాలి. ఎందుకంటే రేట్లు బాగా పెరిగాయి. గతంలో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ ఉంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఎస్.సి, ఎస్.టిల కోసం జనాభా ప్రాతిపదికన ప్లాన్డ్ బడ్జెట్‌లో వారికి కేటాయించిననిధులను వారికే ఖర్చు చేయాలని చట్టం చేసిందని అందరికీ తెలుసు. అది కాక యభై వేల రూపాయలు ఎస్.సిలకు ఇస్తారా లేక అది కలుపుకొని ఇస్తారా? ఆ విషయమై క్లారిఫై చెయ్యాలి. ఉద్యోగస్తులకు మీరు స్పెషల్ ఇంక్రిమెంట్ ఇస్తామన్నారు. ఓకె. చాలా సంతోషం. కేంద్రప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇస్తామన్నారు. అది మేనిఫెస్టోలో ఉందా? అది అమలు చేస్తారా లేదా? ఎప్పటి నుండి అమలుచేస్తారు? వాళ్లు ఉద్యమాలు చేశారు. వాళ్లకు ఇవ్వాల్సిందే. ఆ విషయమై క్లారిఫై చెయ్యాలి. పంచాయత్‌రాజ్ వ్యవస్థలు, స్థానిక సంస్థల గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ఒక మాట చెప్పారు. వారికి అధికారాలు ఎప్పుడు బదలాయిస్తారు? మీ మేనిఫెస్టోలో ఉందా? ఎప్పుడు మొదలుపెడతారో క్లారిఫై చెయ్యాలి. గ్రామం నుండి మండలానికి ప్రతి ఊరు నుండి తక్షణమే రోడ్లు వేస్తామని చెప్పారు. చాలా సంతోషం. దానికి నిధులు కేటాయిస్తారా? తరువాత కేటాయిస్తారా? పంచాయత్‌రాజ్ శాఖా మంత్రి గారు ఇటే చూస్తున్నారు, మీ శాఖకు సమర్థవంతంగా నిర్వహిస్తారనే ఆలోచన ఉంది. మీకు మంచి పేరు రావాలంటే ప్రతి కోయగూడెం, ఎరుకల గూడెం, హరిజన గూడెంలో రోడ్లు వేయాలని మనవిచేస్తున్నాను. ప్రతి ఊరిలో సిసి రోడ్లు వేస్తామని అంటున్నారు. హాస్పిటల్స్, ఆశ్రమ పాఠశాలలలో, రెసిడెన్షియల్ స్కూల్స్, పంచాయత్ రాజ్ శాఖలో, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేస్తున్నటువంటి వారున్నారు. వీళ్లను ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారు. అంగన్‌వాడీ వర్కర్లు బాగా పనిచేశారు. అంగన్‌వాడీ వర్కర్లచేత పోల్ చిట్స్ ఇప్పించారు. వాళ్లకు జీతాలు పెంచడంలో న్యాయముంది. మీకు మంచిపేరు వస్తుంది. వాళ్లను రెగ్యులరైజ్ చేయండి. అంగన్‌వాడీ వర్కర్లను, ఆయాలను రెగ్యులరైజ్ చేయండి. వారు మహిళలు. వారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఉంటుంది. దయచేసి మీరు అన్న మాటను నిలబెట్టుకోవాలి. ఇవన్నీ కూడా అమలుచేస్తామని క్లారిఫై చేస్తే తప్పక ధన్యవాదాలు తెలపడానికి ఎటువంటి అభ్యంతరం లేదని మనవి చేస్తూ ~~ఈ~~ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10.00 AM on Friday the 13th June, 2014.

(The House then adjourned at 6.25 PM to meet again at 10.00 AM on Friday the 13th June, 2014)

* * *

"Published under Rule 310 of the Rules of Procedure
and Conduct of Business in the Telangana Legislative Assembly
and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."